జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | సోమవారం 15 జూన్ 2026 | సంపుటి : 01 | సంచిక : 142 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం అధిక జ్యేష్ఠ మాసం గ్రీష్మ ఋతువు ఉత్తరాయణం ప్రదోష వ్రతం సూర్యోదయం : 5.26, సూర్యాస్తమయం 6.29, చంద్రోదయం చంద్రాస్తమయం 4.16-4.43 బహుళ ద్వాదశి సా. 2.00 వరకు తదుపరి త్రయోదశి నక్షత్రం యోగం అతిగండ రా. 12.22 వరకు తదుపరి సుకర్మ భరణి రా. 4.35 వరకు తదుపరి ధృతి కృతిక సా.4.11 వరకు తదుపరి వణజీ రా.2.00 వరకు తదుపరి శకుని

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

## కృష్ణా నదిలో పడవ బోల్తా పడి

# నలుగురు మృతి



- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందజేత
- కృష్ణా నదిల పడవ బోల్తా - నలుగురు మృతి
- అచ్చంపేట మండలం కోనూరు వద్ద ఘటన
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ప్రకటించిన సీఎం చంద్రబాబు

**అమరావతి**

అప్పటి వరకు ఆ ఇళ్లు తాత మనవళ్లు, అత్తమామలు, అన్నదమ్ములు, అక్కాచెల్లెలు, బావమరదలు, చిన్నారులతో కళకళలాడింది. అందరితో కలిసి ఆనంద క్షణాలను ఆస్వాదించారు. వీరి సంతోషాన్ని చూసి విధికి కన్నుకుట్టింది. ఊహించని పడవ ప్రమాదం ఆ ఇంట విషాదఛాయలను మిగిల్చింది. ఈ ఘటన పల్నాడు జిల్లాలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. - మిగతా3లో



## భారతదేశానికి ఎలాంటి

# సంక్షోభం లేదు

- కానీ రాహుల్ ప్రజల్లో భయాలు సృష్టిస్తున్నారు
- మోదీని విమర్శించే నెపంతో ప్రజల విజయాలను రాహుల్ తక్కువ చేసి మాట్లాడుతున్నారు
- కాంగ్రెస్ అగ్రనేతపై మండిపడిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
- కరోనా, పశ్చిమాసియా సంక్షోభం వంటి సవాళ్లు ఎదురైనా భారత్ అద్భుతమైన ప్రగతిని సాధించింది

# రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా




- సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన
- రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా సీఎం సింగపూర్ పర్యటన
- ఈనెల 16 వరకు సీఎం సింగపూర్ పర్యటన
- సీఎం బృందంలో మంత్రి నారాయణ, ఇతర ఉన్నతాధికారులు

**అమరావతి**

ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు సింగపూర్‌లో పర్యటించనున్నారు. నేడు బెంగళూరు నుంచి సింగపూర్? పర్యటనకు సీఎం బయల్దేరారు. రాజధాని అమరావతి నిర్మాణ ప్రాజెక్టులు సహా రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు సీఎం బృందం సింగపూర్‌లో పర్యటించనుంది. 16 తేదీ రాత్రి ముఖ్యమంత్రి స్వదేశానికి తిరిగి రానున్నారు. సింగపూర్ కాలమానం ప్రకారం ఉదయం ఆ దేశంలోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులేతో మొదటగా సీఎం చంద్రబాబు సమావేశం అవుతారు. పర్యటనలో తొలిరోజు స్టార్టప్ వెంచర్ - మిగతా3లో

# ఈ ఎక్స్‌ప్రెస్ ఆగేదేలేదు

- 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ
- ప్రపంచం కోసం సాంకేతికను అభివృద్ధి చేయండి
- భారత్ వేగంగా, విస్తృత స్థాయిలో ఆవిష్కరణలు చేస్తోంది
- స్థిరమైన భవిష్యత్తు కోసం ఆవిష్కరణలు చేస్తోంది
- భారత్-ఫ్రాన్స్ మధ్య ప్రత్యేక భాగస్వామ్యం ఉంది
- ఇందులో నమ్మకం, ఆవిష్కరణ, స్ఫూర్తి, ఉమ్మడి దార్శనికత ఉన్నాయి



## మెజారిటీ సాధన దిశగా

# ఎన్‌డీఏ అడుగులు



- రాజ్యసభలో 2/3 మెజారిటీ దిశగా ఎన్‌డీఏ
- మరి లోక్‌సభ మాటేమిటి?
- లోక్‌సభలో మాత్రం ఆ మ్యాజిక్ ఫిగర్‌కు ఎన్‌డీఏ కూటమి ఇంకా దూరంలోనే ఉంది.
- టీఎంసీలో తలెత్తిన అంతర్గత తిరుగుబాటు బలాన్ని చేకూర్చే అవకాశం ఉంది.

**హైదరాబాద్**

బంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌లో మొదలైన తిరుగుబాటు, కేంద్రంలోని అధికార ఎన్?డీఏ కూటమికి పార్లమెంట్‌లో కలిసిరానుంది. కీలకమైన రాజ్యాంగ సవరణ బిల్లులను ఆమోదించుకోవడానికి అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ సాధన దిశగా ఎన్‌డీఏ అడుగులు వేస్తోంది. తాజాగా జరిగిన రాజ్యసభ ఎన్నికలు, టీఎంసీ ఎంపీల రాజీనామాలతో ఎగువ సభలో ఎన్‌డీఏ బలం పెరిగి మూడింట రెండొంతుల మెజార్టీకి చేరువైంది. లోక్‌సభలో మాత్రం ఆ మ్యాజిక్ ఫిగర్‌కు ఎన్‌డీఏ కూటమి ఇంకా దూరంలోనే ఉంది. పార్లమెంటు ఉభయ సభల్లోనూ మూడింట రెండొంతుల మెజారిటీని సాధించేందుకు ప్రయత్నిస్తున్న ఎన్‌డీఏకు, టీఎంసీలో - మిగతా2లో

## శ్రీశైలంలో కట్ ఆఫ్ వాల్ నిర్మాణమే

# ఉత్తమమంటున్న నిపుణులు



- నివేదిక వచ్చిన తర్వాత చర్యలు
- శ్రీశైలం డ్యాంలో కట్ ఆఫ్ వాల్ నిర్మాణమే ఉత్తమం అంటున్న నిపుణులు
- కాంక్రీటుతో నింపితే ఫలితం శూన్యమని వెల్లడి
- స్వతంత్ర నిపుణుల నివేదిక వచ్చిన తర్వాత తీసుకోనున్న చర్యలు



## శివసేన (యూబీటీ)లో చీలిక

# 'ఆపరేషన్ టైగర్'పై పార్టీ ఏమందంటే

- "మా 9 మంది ఎంపీలు అందరూ కలిసికట్టుగానే ఉన్నారు
- 'ఆపరేషన్ టైగర్' పేరుతో జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దు"
- మేము 'ఆపరేషన్ వూల్ఫ్' ప్రారంభించనున్నాం
- స్పష్టం చేసిన శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్

## ఇది ప్రజాస్వామ్య విలువలు, భావప్రకటనా

# స్వేచ్ఛపై దాడి

- "ఇది కేవలం వైఎస్సార్‌సీపీపై దాడి మాత్రమే కాదు
- ప్రజాస్వామ్య విలువలపై, భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడి
- మేము వాస్తవాలను మాత్రమే బయటపెడతాం
- ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతి పద్ధతులను బహిర్గతం చేస్తాం



**తాడేపల్లి**

చంద్రబాబు నాయుడి తీరుపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రజల, ప్రతిపక్ష నేతల గళాన్ని నులిమేస్తోందని, ఈ ఏడాది ఆరంభంలో తమ అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను తొలగించారని, ఇప్పుడు అధికారిక వైఎస్సార్‌సీపీ ఫేస్‌బుక్ పేజీని భారత్‌లో అందుబాటులో లేకుండా చేశారన్నారు. ఇది ప్రజాస్వామ్య విలువలపై, భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడి అంటూ వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. "ఇది కేవలం వైఎస్సార్‌సీపీపై దాడి మాత్రమే కాదు. ప్రజాస్వామ్య విలువలపై, భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడి. - మిగతా3లో



## అమెరికా ఆదేశాలను

# మోదీ పాటిస్తున్నారు

- ప్రధానిపై రాహుల్ గాంధీ ఫైర్
- భారతీయుల మరణానికి కారణమైన అమెరికా కనీసం క్షమాపణలు కూడా చెప్పలేదు
- పైగా ఆదేశాలు జారీ చేస్తోంది
- సార్వభౌమాధికారం ఉన్న ఏ దేశమైనా ఇలాంటి భాషను సహిస్తుందా
- మోదీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు

# భారతదేశానికి ఎలాంటి సంక్షోభం లేదు

ప్రధాని నరేంద్ర మోదీని విమర్శించే క్రమంలో రాహుల్ గాంధీ, దేశ ప్రజలు సాధించిన విజయాలను తక్కువ చేసి మాట్లాడుతున్నారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దేశంలో ఎలాంటి సంక్షోభం లేకపోయినా, రాహుల్ గాంధీ ఊహాజనిత భయాలను సృష్టిస్తున్నారని ఆమె మండిపడ్డారు. లోక్‌సభలో మాట్లాడిన ప్రతిసారీ దేశంలో అన్ని వ్యవస్థలూ కుప్పకూలిపోయినట్లు చిత్రీకరించే ప్రయత్నం చేస్తుంటారని విమర్శించారు. కరోనా, పశ్చిమాసియా సంక్షోభం వంటి సవాళ్లు ఎదురైనా భారత్ అద్భుతమైన ప్రగతిని సాధించిందని నిర్మలా తెలిపారు. అయినా రాహుల్ గాంధీ ఉద్దేశపూర్వకంగా వాటిని విస్మరిస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలో ఎన్?డీఏ ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం బెంగళూరులో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప సమావేశంలో పాల్గొన్న ఆమె రాహుల్?పై తీవ్ర విమర్శలు చేశారు. "లోక్‌సభలో కాంగ్రెస్ ప్రతిపక్ష నేత మాట్లాడిన ప్రతిసారీ ప్రతీదానిని తప్పుపట్టడానికి ప్రయత్నిస్తున్నారు. ఆయన ప్రధాని మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని తక్కువ చేసి చూపిస్తున్నాని అనుకుంటున్నారు. కానీ వాస్తవానికి భారతదేశ ప్రజల విజయాలనే ఆయన తక్కువ చేసి చూపిస్తున్నారు. త్వరలో దేశంలో పెద్ద విపత్తు సంభవిస్తుందని రాహుల్ చెబుతున్నారు. కానీ అది అవాస్తవం. భారతదేశం అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని మా ప్రభుత్వం మాత్రమే చెప్పడం లేదు. జీడీపీ గణాంకాలతోపాటు, అంతర్జాతీయ ద్రవ్యవిధి సంస్థ (ఐఎంఎఫ్) కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తోంది. పశ్చిమాసియా సంక్షోభంతో చమురు సరఫరాలో అస్థిరత నెలకొన్నా, ప్రధాని మోదీ తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయాలతో దేశంలో ఇంధన సరఫరాకు ఆటంకాలు ఏర్పడలేదు. కానీ




రాహుల్ భారత్ ఇబ్బందుల్లో ఉందనే భావనను ప్రజల్లో కల్పించడానికి ప్రయత్నిస్తున్నారు."

**సవాళ్లు ఉన్నాయ్?!**

భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఇంధన సరఫరాకు ఆటంకాలు, అవి ప్రపంచ వాణిజ్యపై చూపే ప్రభావాన్ని నిర్మలా సీతారామన్ వివరిస్తూ, ఈ సవాళ్లు కేవలం ముడిచమురు, ఎల్?పీజీ ధరల హెచ్చుతగ్గులకే పరిమితం కాలేదని అన్నారు. "ఈ సవాళ్లు ముడి చమురు, ఎల్‌పీజీ ధరలపైనే కాకుండా అంతర్జాతీయ షిప్పింగ్ (రవాణా)పై కూడా ప్రభావం చూపుతాయి. యుద్ధ వాతావరణం ఉన్న ప్రాంతాల గుండా ఓడలను పంపడానికి షిప్పింగ్ కంపెనీలు వెనుకాడతాయి. ఓడలపై దాడులు జరిగే ప్రమాదం ఉన్నందున ఇన్సూరెన్స్ ప్రీమియంలు పెరుగుతాయి. సరకు రవాణా చేసే ఓడ ఖాళీగా ఉన్నా, ముడి చమురుతో ఉన్నా బీమా ఖర్చులు మాత్రం గణనీయంగా పెరగడం ఖాయం. అయినప్పటికీ దేశానికి ఇంధన సరఫరా నిరంతరం అందేలా చూడడం కోసం చివరికి ఆ ఖర్చులన్నింటినీ భరించాల్సి ఉంటుంది. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ మోదీ సర్కార్? మన ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఇంధన సరఫరా జరిగేలా చూసింది. కానీ దురదృష్టవశాత్తు వీటిలో ఏదీ ప్రతిపక్ష నేతకు పట్టడం లేదు" అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

**మోదీ హయాంలోనే అభివృద్ధి**

ఇక మోదీ 12 ఏళ్ల పాలన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో కొనసాగిందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఆయన పాలనలో దేశంలో పేదరికం తగ్గిందని, ఇంటింటికీ మంచి నీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, ఉచిత ఎల్?పీజీ కనెక్షన్లు, ఆహార భద్రత కార్యక్రమాలు చేరేలా చూశామని పేర్కొన్నారు. మోదీ 12 ఏళ్ల పాలనాకాలంలో 25 కోట్ల మంది భారతీయులు పేదరికం నుంచి బయటపడ్డారని చెప్పారు. 2013–14లో దేశంలో తీవ్రమైన పేదరికం 29.17 శాతం ఉండగా, అది ఇప్పుడు 11.28 శాతానికి తగ్గిందన్నారు. గ్రామీణ పారిశుద్ధ్య కార్యక్రమాల కింద 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించి, నూటికి నూరు శాతం కవరేజీ సాధించామని పేర్కొన్నారు. అలాగే జన్? ధన్ ఖాతాలు, ఆధార్?, మొబైల్ కనెక్టివిటీని, డిజిటల్ పబ్లిక్? ఇన్?ఫ్రాస్ట్రక్చర్?ను అభివృద్ధి చేశామని తెలిపారు. దీని వల్ల నేడు దేశంలో 58 కోట్ల జన్?ధన్ ఖాతాలు, 144 కోట్లు ఆధార్ గుర్తింపు కార్డులు, 125 కోట్ల మొబైల్ కనెక్షన్లు ఉన్నాయని గుర్తు చేశారు. యూపీఐ డిజిటల్ లావాదేవీలకు ప్రపంచస్థాయి నమూనాగా మారిందని అన్నారు. విజన్? 2047ను ప్రస్తావిస్తూ, "దీనిని సాధించడానికి ఇంకా 21 ఏళు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఇది చాలా సుదూరంగా కనిపించవచ్చు. కానీ దీనిని సాధించడానికి మనమంతా కృషి చేయాలి. తద్వారా సబ్?కా సాత్?, సబ్?కా వికాస్? స్ఫూర్తితో 2047 నాటికి మన దేశం వికసిత్ భారత్?ను సాధించగలం" అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

# అమెరికా ఆదేశాలను మోదీ పాటిస్తున్నారు

ఒమన్ తీర ప్రాంతంలో అమెరికా జరిపిన దాడుల్లో ముగ్గురు భారతీయ నావికులు మృతిచెందిన ఘటన దేశంలో రాజకీయంగా తీవ్ర దుమారం రేగుతోంది. ఈ దాడులపై విచారం వ్యక్తం చేయకపోగా, భారత్‌ను ఉద్దేశించి అమెరికా హెచ్చరికలు జారీ చేయడాన్ని కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ తీవ్రంగా తప్పుపట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ ఒక విధేయుడైన సేవకుడిలా అమెరికా ఆదేశాలను పాటిస్తున్నారంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

"ముగ్గురు భారతీయులు మరణానికి కారణమైన అమెరికా కనీసం క్షమాపణలు కూడా చెప్పలేదు. పైగా ఆదేశాలు జారీ చేస్తోంది. అమెరికా సైనిక ఆదేశాలను తక్షణమే పాటించాలని, ఎలాంటి ఉల్లంఘనను తాము సహించబోమని అమెరికా అంటోంది. సార్వభౌమాధికారం ఉన్న ఏ దేశమైనా ఇలాంటి భాషను సహిస్తుందా? కానీ ప్రధాని మోదీ మాత్రం విధేయుడైన సేవకుడిలా అమెరికా ఆదేశాలను పాటిస్తున్నారు. రాజీ పడ్డ వ్యక్తి భారత గౌరవాన్ని కాపాడలేరు. లోపభూయిష్టమైన ప్రధాని పాలనలో, భారతీయుడిగా ఉండటం అంటే దయనీయమైన దుస్థితిని ఎదుర్కోవడమే. విదేశీ శక్తులు మన పౌరులను చంపుతున్నాయి. మన ప్రభుత్వం ఒక విధేయ సేవకుడిలా తలవంచి ఆదేశాలను పాటిస్తుంది."

మరోవైపు, ఒమన్ తీర ప్రాంతానికి సమీపంలో ఉన్న ఓ చమురు ట్యాంకర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన భారతీయ నావికుడు నిశాంత్ ఉర్తనాథన్? మృతదేహాన్ని, వెంటనే స్వదేశానికి తీసుకురావాలని రాహుల్? డిమాండ్? చేశారు. అతడి మృతదేహం కుళ్లిపోయేస్థితికి వచ్చిందని, మీ సెలెస్టియల్ భారత కెప్టెన్ చెప్పినట్లు పేర్కొన్న ఒక పోస్ట్‌ను




రాహుల్? ట్యాగ్ చేశారు. ఒమన్‌లోని దుక్మ్ పోర్టులో నిలిచి ఉన్న ఒక నౌకలో వైద్యపరమైన సమస్యల కారణంగా అతడు మరణించినట్లు మస్కట్‌లోని భారత రాయబార కార్యాలయం పేర్కొంది. అతని పార్థివ దేహం ప్రస్తుతం దుక్మ్ పోర్టులోని నౌకలోనే ఉందని, త్వరగా భారతదేశానికి తీసుకురావడానికి అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపింది. నౌకా యాజమాన్య సంస్థతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, సంబంధిత భాగస్వాములందరితో సమన్వయం చేస్తున్నామని చెప్పింది.

**మోదీపై తీవ్ర విమర్శలు చేసిన ఖర్గే**

మరోవైపు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. భారతీయ నావికులు చనిపోయి మూడు రోజులు గడిచినా, ప్రధాని మోదీ ఎందుకు స్పందించడం లేదన్నారు. "నావికుల మృతిపై కనీసం ఒక సంతాప సందేశం గానీ, బహిరంగ ప్రకటన గానీ రాలేదు. దేశాన్ని తలవంచనివ్వనని మీరు(మోదీ) అన్నారు, కానీ దేశ ప్రతిష్టను, సార్వభౌమాధికారాన్ని మీరు ఎంతగా దిగజార్చారో చెప్పడానికి ఇప్పుడు ప్రత్యేక సాక్ష్యాలు అవసరం లేదు. జాతీయ ప్రయోజనాలు కేంద్రం రోజువారీగా తాకట్టు పెడుతోంది. 'విశ్వగురు' అనే ప్రచారంతో నిజాలను కప్పిపుచ్చుతోంది. ప్రశ్నలకు సమాధానాలు లేని ఈ సమయంలో, మౌనం అనేది బాధ్యతాయుతమైన సమాధానం కాబోదు. దేశానికి స్పష్టత అవసరం. అలాగే మృతుల కుటుంబాలకు న్యాయం జరగాలి" అని ఖర్గే పేర్కొన్నారు. అలాగే, అగ్రరాజ్యం జరిపిన దాడిలో ముగ్గురు భారతీయులు మరణించడంపై విచారం వ్యక్తం చేశారు.

ఇక, పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నడుమ ఏప్రిల్? 13న హర్మూజ్? జలసంధిపై అమెరికా నౌకా దిగ్బంధనాన్ని విధించింది. ఫలితంగా, ఇస్లామిక్ రిపబ్లికన్? ఓడరేవులకు నౌకల రాకపోకలు నిలిచిపోయాయి. అయితే ఇటీవల, ఒమన్ తీరంలో భారత సిబ్బందితో ఉన్న మూడు నౌకలపై దాడి జరిగింది. వాటిలో ఒక దాడిలో బుధవారం ముగ్గురు భారతీయ నావికులు మరణించారు. ఈ నేపథ్యంలో భారత నావికుల మరణంపై విదేశాంగ మంత్రి జైశంకర్?, మార్కో రూబియోకు ఫోన్ చేసి నిరసన వ్యక్తం చేశారు. అయితే, అమెరికా దిగ్బంధనాన్ని ఉల్లంఘించడాన్ని, ఇరాన్ చమురును అక్రమంగా రవాణా చేయడాన్ని సహించబోమని రూబియో నొక్కిచెప్పారని వాషింగ్టన్‌లో పిగాట్ చెప్పారు. వాణిజ్య నౌకలపై ఇటువంటి ప్రాణాంతక చర్యలు సమర్థనీయం కాదని, రూబియోతో మాట్లాడిన అనంతరం జైశంకర్ ఎక్స్?లో పోస్ట్ చేశారు. అంతకుముందు, ఒమన్ తీరంలో భారతీయ నావికులపై జరిగిన దాడులు ఆమోదయోగ్యం కాదని, దిల్లీలో అమెరికా తాత్కాలిక రాయబారి జాసన్ మీక్స్‌ను పిలిపించి నిరసన వ్యక్తం చేసింది.

# శివసేన (యూబీటీ)లో చీలిక 'ఆపరేషన్ టైగర్'పై పార్టీ ఏమందంటే

టీఎంసీలో సంక్షోభం చెలరేగిన వేళ శివసేన ఉద్ధవ్ వర్గం చీలిక వచ్చిందంటూ ప్రచారం సాగుతోంది. ఆపరేషన్ టైగర్ దెబ్బకు శివసేన (యూబీటీ)లో చీలిక వచ్చిందని, ఆ పార్టీకి చెందిన 9 మంది ఎంపీలు ఏకనాథ్? శిందే నేతృత్వంలోని శివసేనలో చేరనున్నారనే వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే దీనిపై ఆ పార్టీ నేత, ఎంపీ సంజయ్? రౌత్ స్పందించారు. శివసేన (యూబీటీ) పార్లమెంట్ సభ్యులంతా కలిసి కట్టుకట్టుగానే ఉన్నారని అన్నారు. తమ పార్టీ అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశంలో ఈ ఎంపీలంతా పాల్గొన్నారని పేర్కొన్నారు. కనుక మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఏకనాథ్? శిందే నేతృత్వంలోని శివసేన చేరనున్నారనే వార్తలను నమ్మవద్దని కోరారు.

"మీరు ఏ ఆపరేషన్ టైగర్ గురించి అడుగుతున్నారు? మేము అందరం పులలమే. మేము "ఆపరేషన్ వూల్ఫ్?' ప్రారంభించనున్నాం. మేము భయపడే ప్రసక్తే లేదు. మా పార్లమెంటరీ పార్టీ చెక్కుచెదరకుండా, ఐక్యంగా, బలంగా ఉంది. ఇకపై కూడా ఇలానే ఉంటుంది. ఆదివారం మా పార్టీ అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలో జరిగిన సమావేశానికి నలుగురు ఎంపీలు స్వయంగా హాజరయ్యారు. మరో ఐదుగురు వీడియో కాన్ఫరెన్స్? ద్వారా ఇందులో పాల్గొన్నారు. ఆదిత్య సాహెబ్?, వినాయక్ రౌత్ కూడా అక్కడే ఉన్నారు. అందరి మధ్య మంచి చర్చ జరిగింది. నిజానికి ఇది ఒక సాధారణ సమావేశం. నెలకు ఒకసారి మేమంతా 'మాతోశ్రీ' (ఉద్ధవ్ నివాసం) వద్ద కలుస్తాం. ఆయన మాకు మార్గదర్శనం చేస్తారు. దీని కోసం అందరూ ఎంపీలు నేరుగా లేదా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. కనుక ఆపరేషన్ టైగర్?




పేరుతో చేస్తున్న వదంతులను నమ్మవద్దు."

ప్రస్తుతం మహారాష్ట్రలో 'ఆపరేషన్ టైగర్?' పేరుతో రాజకీయ రచ్చ జరుగుతోంది. 9 మంది శివసేన (యూబీటీ) ఎంపీలలో ఏడుగురు శిందే సేనతో టచ్?లో ఉన్నారని, వారు త్వరలో ఎన్?డీఏలో చేరే అవకాశం ఉందంటూ వార్తలు వచ్చాయి. బంగాల్?లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)లో కూడా ఇలాంటి అంతర్గత సంక్షోభం నెలకొని ఉంది. ఇప్పటికే టీఎంసీకి చెందిన 20 మంది ఎంపీలు పార్టీ అధినేత్రి మమతా బెనర్జీపై తిరుగుబాటు చేశారని, లోక్?సభలో తమను తాము ప్రత్యేక గ్రూపుగా ఏర్పడడానికి సిద్ధంగా ఉన్నారనే వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే మహారాష్ట్రలో 'ఆపరేషన్ టైగర్?'పై సర్వత్రా ఉత్కంఠ చెలరేగింది. అయితే శివసేన (యూబీటీ) నేతలు మాత్రం తమ పార్టీలో అంతర్గత విభేదాలు ఉన్నాయన్న వార్తలను ఖండిస్తున్నారు. ఆ పార్టీకి చెందిన ఎంపీ అనిల్ దేశాయ్ మాట్లాడుతూ, "మా ఎంపీలు, ఎమ్మెల్యేలు రెగ్యులర్‌గా సమావేశం అవుతుంటారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక సందర్భం అక్కరలేదు. ఇందులో వింతేమీ లేదు. మా 9 మంది ఎంపీలు అంతా కలిసికట్టుగా ఉన్నారు. మీడియాలో వస్తున్నవన్నీ అనవసర ఊహాగానాలే" అని అన్నారు. శివసేన (యూబీటీ)కి చెందిన మరో నేత అరవింద్ సావంత్ మాట్లాడుతూ, కొందరు ఎంపీలు ఆన్?లైన్?లో హాజరవ్వడానికి గల కారణాలు చెప్పారు. "ఒక సభ్యుని బిడ్డ ఆనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నారు. మరొక ఎంపీ భార్యకు ఒంట్లో బాగాలేదు. ఇంకొకరి కుమార్తె వివాహం జరుగుతోంది. కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ పరిస్థితులను అర్థం చేసుకోవాలి" అని పేర్కొన్నారు.

మరోవైపు ఆపరేషన్ టైగర్ గురించి మాట్లాడడానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ నిరాకరించారు. శివసేన (యూబీటీ) సమావేశానికి ఎవరెవరు హాజరయ్యారనే విషయంపై తనకు ఏమీ తెలియదని అన్నారు.

**మరోసారి పార్టీలో చీలిక**

శివసేన (యూబీటీ) అధినేత, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే ఆదివారం ముంబయిలోని తన నివాసంలో ఒక సమావేశం నిర్వహించారు. అక్కడకు నేరుగా పార్టీ ఎంపీలు అనిల్ దేశాయ్, సంజయర్ రౌత్, రాజాభౌ పరాగ్ ప్రకాశ్ వాజే చేరుకున్నారు. సంజయ్ దేశ్‌ముఖ్, నగేశ్ పాటిల్ ఆష్టర్? ఆన్?లైన్?లో పాల్గొన్నారు. కానీ ఆ పార్టీ ఎంపీలు పార్టీ మారనున్నారనే వార్తలు మాత్రం హల్‌చల్ చేస్తున్నాయి. కాగా, 2022లో శివసేన (యూబీటీ)లో పెద్ద చీలిక వచ్చింది. అప్పట్లో మెజారిటీ ఎమ్మెల్యేలు బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏతో చేతులు కలిపారు. అదే సమయంలో పలువురు ఎంపీలు కూడా విడిపోయి ఏకనాథ్ శిందే వైపు వెళ్లారు. ఆ తర్వాత 2024 మహారాష్ట్ర ఎన్నికల్లో ఎన్?డీఏ మళ్లీ అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే.

## ఈ ఎక్స్‌ప్రెస్ ఆగేదేలేదు

**పారిస్:** ఫ్రాన్స్‌లో జరిగిన 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ భారత్–ఫ్రాన్స్ భాగస్వామ్యాన్ని ప్రశంసించారు. రెండు దేశాలు ఉమ్మడి విలువలు, ఉమ్మడి ప్రయోజనాలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. భారత్–ఫ్రాన్స్ భాగస్వామ్యం భద్రత నుంచి స్థిరమైన అభివృద్ధి వరకు విస్తరించిందని ప్రధాని మోదీ అన్నారు. "ప్రస్తుతం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థ భారత్‌దే. ఈ 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' ఆగదు. ఇది కొనసాగుతూనే ఉంటుంది. స్టార్టప్‌ల సంఖ్య కూడా పెరుగుతూనే ఉంటుంది. భారత్‌తో కలిసి పనిచేయండి. ప్రపంచం కోసం సాంకేతికను అభివృద్ధి చేయండి. భారత్ వేగంగా, విస్తృత స్థాయిలో ఆవిష్కరణలు చేస్తోంది. స్థిరమైన భవిష్యత్తు కోసం ఆవిష్కరణలు చేస్తోంది. ప్రపంచం మొత్తానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేస్తోంది. సాంకేతికత, ఆవిష్కరణలు, విధానాలు అన్నీ మనుషుల అవసరాలు, సంక్షేమం, జీవన నాణ్యతను మెరుగుపరచడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని చేస్తున్నాం. ఆవిష్కరణ భారత్ డీఎన్ఏలో ఉంది. గత 12 ఏళ్లలో భారత్ బలమైన ఆవిష్కరణ వ్యవస్థను నిర్మించింది. భారత్–ఫ్రాన్స్ మధ్య ప్రత్యేక భాగస్వామ్యం ఉంది. ఇందులో నమ్మకం, ఆవిష్కరణ, స్ఫూర్తి, ఉమ్మడి దార్శనికత ఉన్నాయి. భారత్ యువ ఆవిష్కర్తలు మానవాళి మొత్తానికి ఉపయోగపడే వాటిని కనుగొంటున్నారు" అని ప్రధాని మోదీ చెప్పారు.

**భారత్‌పై మెక్రాన్ ప్రశంసల జల్లు**

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ భారత్ ఆవిష్కరణ వ్యవస్థను ప్రశంసించారు. భారత్ తమ దేశంలో నిర్వహించిన తొలి 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమానికి ఆతిథ్యం ఇవ్వడాన్ని గౌరవంగా భావిస్తున్నామని చెప్పారు. స్వాతంత్ర్యం తర్వాత అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన నాయకుడిగా నిలిచిన ప్రధాని మోదీకి అభినందనలు తెలిపారు. "భారత్ ఆవిష్కరణలు చేస్తోందా లేదా అన్నది ప్రశ్న కాదు. భారత్‌తో కలిసి ఎవరు ఆవిష్కరణలు చేస్తారు అన్నదే అసలు ప్రశ్న" అని మాక్రాన్ అన్నారు. భారత్‌కు చెందిన ప్రముఖ స్టార్టప్‌లు, ఆవిష్కర్తలకు ఆతిథ్యం ఇవ్వడం ఫ్రాన్స్‌కు గర్వకారణమని చెప్పారు. భారత్ సాంకేతిక విజయాలను ప్రస్తావిస్తూ చంద్రయాన్ – 3 ల్యాండింగ్ విజయాన్ని ఉదాహరణగా చూపించారు. ఆ మిషన్ భారత్ ఆవిష్కరణ శక్తి, అమలు సామర్థ్యం, పారిశ్రామిక నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటిందని అన్నారు. "పరిశోధన, ఆవిష్కరణ, అత్యాధునిక సాంకేతిక రంగాల్లో భారత్ వేగంగా ముందుకెళ్తోంది. ప్రపంచ ఆవిష్కరణ నాయక దేశంగా అవతరిస్తోంది" అని మాక్రాన్ చెప్పారు. కృత్రిమ మేధస్సు, వాతావరణ మార్పు వంటి కీలక రంగాల్లో భారత్–ఫ్రాన్స్ మధ్య నిజమైన భాగస్వామ్యం ఉందని ఆయన పేర్కొన్నారు. పౌర అణుశక్తి రంగంలో, ముఖ్యంగా చిన్న మాడ్యులర్ అణు రియాక్టర్ల విషయంలో సహకారాన్ని మరింత విస్తరించే అవకాశం ఉందని చెప్పారు.

## మెజారిటీ సాధన దిశగా ఎన్‌డీఏ అడుగులు

-మొదటిపేజీ తరువాయి

తలెత్తిన అంతర్గత తిరుగుబాటు బలాన్ని చేకూర్చే అవకాశం ఉంది. రాజ్యసభలో ప్రస్తుతం ఎన్?డీఏ బలం 148 కాగా, ఝార్ఖండ్, మిజోరాంలో స్వతంత్ర స్థానాల ఎన్నికల ద్వారా మరో మూడు సీట్లు కూటమి ఖాతాలో పడనున్నాయి. దీనికి తోడు, తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన ముగ్గురు రాజ్యసభ ఎంపీలు రాజీనామా చేయడంతో, బంగాల్ ఉపఎన్నికల తర్వాత ఆ మూడు స్థానాలను కూడా ఎన్‌డీఏ గెలుచుకోనుంది. దీంతో ఎగువ సభలో ఎన్?డీఏ బలం 154కి చేరనుంది. రాజ్యసభలో మూడింట రెండొంతుల మెజారిటీ సాధించాలంటే 163 స్థానాలు ఉండాలి. దీనికి ఎన్‌డీఏ కూటమి కేవలం 9 స్థానాల దూరంలో ఉంటుంది. రానున్న రోజుల్లో మరికొందరు టీఎంసీ ఎంపీలు (సుమారు 20 మంది) రాజీనామా చేసే అవకాశం ఉంది. ఈ కారణంగా ఎన్?డీఏ సులభంగానే 163 మార్కును దాటి, కీలక బిల్లుల ఆమోదానికి అవసరమైన సంఖ్యాబలాన్ని సాధించే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

ఈ ఏడాది నవంబర్‌లో ఉత్తరప్రదేశ్ నుంచి 10 మంది రాజ్యసభ ఎంపీలు పదవీ విరమణ చేయనున్నారు. గత యూపీ అసెంబ్లీలో సమాజ్‌వాదీ పార్టీకి బలం పెరగడం వల్ల అక్కడ కొన్ని స్థానాలను ఎన్?డీఏ కోల్పోయే ప్రమాదం ఉంది. మరోవైపు ప్రతిపక్ష 'ఇండియా' కూటమి బలం క్రమంగా క్షీణిస్తోంది. డీఎంకేకు చెందిన 8 మంది, ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ముగ్గురు రాజ్యసభ ఎంపీలు కూటమికి దూరం కావడంతో ప్రస్తుతం 'ఇండియా' కూటమి బలం రాజ్యసభలో 64కి పడిపోయింది. వైఎస్సార్ కాంగ్రెస్‌కు 7 సీట్లు ఉండగా, బిజూ జనతా దళ్‌కు 6 సీట్లు ఉన్నాయి. ఎండీఎంకే వంటి స్వతంత్ర పార్టీలు బిల్లుల ఆధారంగా ఎటువైపు అయినా మొగ్గు చూపే అవకాశం ఉంది.

**లోక్‌సభలో మెజారిటీ కష్టమే!**

లోక్‌సభలో మూడింట రెండొంతుల మెజారిటీ సాధించాలంటే 363 మంది ఎంపీల మద్దతు అవసరం ఉంటుంది. తృణమూల్ కాంగ్రెస్ నుంచి విడిపోయిన దాదాపు 20 మంది ఎంపీలు ప్రత్యేక వర్గంగా ఏర్పడి ఎన్‌డీఏకు మద్దతు ఇవ్వడానికి సిద్ధమయ్యారు. వీరంతా సోమవారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి, తాము టీఎంసీ నుంచి విడిపోతున్నట్లు అధికారిక లేఖను అందజేయనున్నారు. ఈ తిరుగుబాటు ఎంపీల మద్దతుతో లోక్‌సభలో ఎన్‌డీఏ బలం 313కి చేరనుంది. అయినప్పటికీ, లోక్‌సభలో రాజ్యాంగ సవరణ బిల్లుల ఆమోదానికి అవసరమైన 363 మార్కును చేరుకోవడానికి ఎన్?డీఏ దూరంలో ఉంటుంది.

**ఆ బిల్లులు పాసవ్వాలంటే?**

వచ్చే వర్షాకాల సమావేశాల్లో అత్యంత కీలకమైన బిల్లులను తీసుకురావడానికి ఎన్?డీఏ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కానీ రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించడానికి ప్రత్యేక మెజారిటీ అవసరం. దీని ప్రకారం, సభలో మొత్తం సభ్యుల్లో కనీసం సగం మంది హాజరు కావాలి. హాజరై ఓటు వేసిన వారిలో మూడింట రెండు వంతుల మెజారిటీ లభిస్తేనే సదరు బిల్లు ఆమోదం పొందుతుంది. ఏప్రిల్?లో జరిగిన ఓటింగ్ సమయంలో 528 మంది ఎంపీలు హాజరయ్యారు. దీనివల్ల 2/3 మెజారిటీకి అవసరమైన సంఖ్య 352గా నిర్ణయించడమైంది. అయితే ఈ బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు రావడంతో, 54 ఓట్ల తేడాతో బిల్లు వీగిపోయింది. ఒకవేళ బీజేపీ కనుక 2/3 మెజారిటీ సాధించగలిగితే చాలా సులువుగా తను అనుకున్న బిల్లును ఆమోదించగలుగుతుంది. మరి ఏం కానుందో చూడాలి.

## దైవ దర్శనానికి వెళ్లొస్తుండగా విషాదం.. బావిలోకి వ్యాన్ దూసుకెళ్లి 8 మంది భక్తులు మృతి



మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దైవ దర్శనానికి వెళ్లి తిరిగొస్తుండగా సోలాపూర్ జిల్లా తాండుల్వాడి సమీపంలో పికప్ ట్రక్కు బావిలో పడిపోయింది. ఈ ఘటనలో 8 మంది భక్తులు అక్కడికక్కడే మరణించారు. మరో ఆరుగురిని బావిలో నుంచి సురక్షితంగా బయటకు తీసినట్లు అధికారులు వెల్లడించారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సోలాపూర్ జిల్లాలోని రంజణిగావ్ గ్రామానికి చెందిన 14 మంది భక్తులు పికప్ వాహనంలో మస్వాడ్ ప్రాంతంలోని సిద్ధనాథ్ దేవాలయం దర్శించుకునేందుకు వెళ్లారు. అక్కడి నుంచి తిరుగు ప్రయాణంలో పండర్‌పూర్ వెళ్తుండగా.. తాండుల్వాడీ సమీపంలో ఒక్కసారిగా అదుపుతప్పిన పికప్ వాహనం రోడ్డు పక్కనే ఉన్న వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లింది. బావి పూర్తిగా నీటితో నిండి ఉండటంతో పికప్ ట్రక్కు క్షణాల్లోనే మునిగిపోయింది. ఇది గమనించిన స్థానికులు వెంటనే సహాయక చర్యలు ప్రారంభించారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూ బృందాల ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. బావిలో నుంచి ఎనిమిది మంది మృతదేహాలను వెలికితీశారు. మృతుల్లో నలుగురు మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నారు. ఇక రో ఆరుగురిని సురక్షితంగా బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం ఎలా జరిగిందనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. పికప్ ట్రక్కులో సాంకేతిక లోపం తలెత్తిందా? లేదా డ్రైవర్ నిర్లక్ష్యం కారణమా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు ప్రమాదం జరిగిన బావికి రక్షణ గోడలు లేవని.. దీనివల్ల ఇంతమంది ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని స్థానికులు చెబుతున్నారు.

# శ్రీశైలంలో కట్ ఆఫ్ వాల్ నిర్మాణమే ఉత్తమమంటున్న నిపుణులు

రెండు తెలుగు రాష్ట్రాలకు జీవధారగా పిలుచుకునే శ్రీశైలం ప్రాజెక్టు భద్రతపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ప్లంజ్‌పూల్ స్పిల్‌వే వైపు విస్తరించకుండా కట్ ఆఫ్ వాల్ నిర్మాణమే ఉత్తమమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ డ్యాంలో ప్రధానంగా అన్ని రకాల భద్రతా అంశాలపై కేంద్ర డ్యాం భద్రతా అథారిటీ, కేంద్ర జలసంఘం సూచనల మేరకు ఏర్పాటైన స్వతంత్ర నిపుణుల బృందం ప్రస్తుతం అధ్యయనం చేస్తోంది. ఇంటర్నేషనల్ కమిషన్ ఆఫ్ లార్జ్ డ్యామ్స్ డైరెక్టర్, ఛైర్మన్ డి.కె.శర్మ ఈ బృందంలో విధులను నిర్వర్తిస్తున్నారు. ఈ ప్యానెల్ ఏప్రిల్‌లో 2 రోజులు ప్రాజెక్టును పూర్తిస్థాయిలో పరిశీలించింది. నివేదిక వస్తే దాని ఆధారంగా చర్యలు తీసుకుంటామని జలవనరులశాఖ అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టులో ఎప్పటి నుంచో ప్లంజ్‌పూల్ (పెద్ద గొయ్యి) అంశం చర్చనీయాంశమవుతోంది. ప్రాజెక్టుకు ప్లంజ్‌పూల్ సమస్య కాదని, అది స్పిల్‌వే వైపు విస్తరించడమే అసలు సమస్య అని నిపుణులు తేగ్గేసి చెప్పారు.

**నివేదిక ఆధారంగా చర్యలు**

శ్రీశైలం డ్యాం నుంచి విడుదలయ్యే నీటి ప్రవాహ ఒత్తిడికి స్పిల్‌వే ముందు ప్లంజ్‌పూల్ అనేది ఏర్పడింది. 2018వ సంవత్సరంలో, 2025వ సంవత్సరంలో బేథమెట్రిక్ సర్వేలను చేశారు. అప్పట్లో 270 మీటర్ల వెడల్పు, 400 మీటర్ల పొడవు, 38 మీటర్ల లోతున్న ప్లంజ్‌పూల్ 2025 సర్వేలో 290మీ ఐ 450మీఐ38 మీటర్లుగా నిర్ణయించారు. ప్లంజ్‌పూల్ స్పిల్‌వే వైపు విస్తరిస్తున్నప్పటికీ లోతు మాత్రం గత 7 సంవత్సరాల కాలంలో ఏమీ మారకపోవడం గమనార్హం. స్పిల్‌వే ఫౌండేషన్ కన్నా అదనంగా 12 మీటర్ల లోతు ఉంది.

అంతేకాకుండా గతంలోనే ప్లంజ్‌పూల్ సమస్య పరిష్కారానికి స్టీల్ సిలిండర్లను ఏర్పాటు చేశారు. వాటికి ఇంకా 16.5 మీటర్ల దూరంలో ప్లంజ్‌పూల్ ఉందని ఇటీవల చేపట్టిన తాజా అధ్యయనాల్లో రుజువైంది. దీని వల్ల తక్షణమే స్పిల్‌వేకు వచ్చే ప్రమాదం లేదని అధికారులు ఈ సందర్భంగా పేర్కొంటున్నారు. ఇక ఏప్రాన్ రక్షణకు గతంలో 62 స్టీల్ సిలిండర్లు కాంక్రీట్‌తో నింపి ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించి తాజా అధ్యయనంలో వాటిలో 42 పూర్తిగా, 14



పాక్షికంగా ధ్వంసం కావడం గమనార్హం.

కాంక్రీటు నింపినా ఫలితం శూన్యమని వెల్లడి: అందుకుగాను శ్రీశైలం డ్యాంలోని ప్లంజ్‌పూల్‌ను పూడ్చివేయడంతో సమస్య పరిష్కారం కాదని నిపుణులు తేల్చారు. 2005వ సంవత్సరంలో ఓసారి పూడ్చితే అందులో పోసిన కాంక్రీటు ఏమైందో కూడా తెలియలేదని వివరిస్తున్నారు. అందుకే ప్రస్తుతం స్టీల్ సిలిండర్ల స్థానంలోనే కట్ ఆఫ్ వాల్ నిర్మాణంపై చర్చలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గతంలో కేంద్ర డ్యాం భద్రతా నిపుణుల కమిటీ, జలసంఘం విశ్రాంత ఛైర్మన్ పాండ్యా గోడ నిర్మాణాన్నే ప్రతిపాదించడం విశేషం.

దీనికి సంబంధించి తాజాగా ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ లార్జ్ డామ్స్ (ఐసీవోఎల్‌డీ) ఛైర్మన్, డ్యామ్ నిపుణుడు డి.కె.శర్మ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇక స్పిల్‌వేకు, ప్లంజ్‌పూల్‌కు మధ్య సుమారు దాదాపు 110 అడుగుల ఎత్తు వరకు గోడను నిర్మించాలని అధికారులు యోచిస్తున్నారు. అదే విధంగా 3 మీటర్ల వెడల్పుతో తవ్వి అందులో బెంటనైట్ అనే ద్రావణాన్ని నింపుతూ నిర్మించాలని నిపుణులు భావిస్తున్నారు. స్పిల్‌వేకు సమాంతరంగా నది గర్భంలో దిగువ రాతిలో 3 మీటర్ల మేర తవ్వడం ఎంతవరకు సాధ్యమని దానిపై సమాలోచనలు చేస్తున్నారు. ముఖ్యంగా ఈ అంశంపై అధికారులు పోలవరంలో డయాఫ్రం వాల్ నిర్మించిన బావర్ కంపెనీ ప్రతినిధులతోనూ సమగ్రంగా చర్చించారు. స్వతంత్ర నిపుణుల బృంద నివేదిక వచ్చిన తర్వాత ఆ మేరకు తగిన చర్యలను చేపడతామని అధికారులు తెలియజేశారు.

# దేవినేని, వంగవీటికు కలిసి రాని కాలం

**విజయవాడ :** విజయవాడలో ఒకప్పుడు దేవినేని కుటుంబం రాజకీయాలకు పెట్టింది పేరు. దేవినేని రాజశేఖర్ జీవించి ఉన్న సమయంలో ఆయన నగర రాజకీయాలను తన గుప్పిట్లో పెట్టుకునేవారు. ఆయన ఏ పార్టీలో ఉన్నప్పటికీ బెజవాడలో ఆయనదే పై చేయి అయ్యేది. కొన్ని దశాబ్దాల కాలం పాటు దేవినేని కుటుంబం బెజవాడ రాజకీయాలను శాసించిందనే చెప్పాలి. కానీ దేవినేని నెహ్రూ మరణించిన తర్వాత మాత్రం ఆ కుటుంబానికి రాజకీయంగా కలసి రావడం లేదు. ఆయన కుమారుడు దేవినేని అవినాష్ ఎన్నిసార్లు పోటీ చేసినా ఇప్పటి వరకూ ఎన్నికల్లో విజయం సాధించలేదు. నెహ్రూ కు గెలుపులు పలకరిస్తే అవినాష్ ను ఓటములు కౌగలించుకుంటున్నాయి.నిజానికి దేవినేని అవినాష్ తెలుగుదేశం పార్టీ, వైసీపీ అంటూ పార్టీలు మార్చారు. ఏ పార్టీలో ఉన్నప్పటికీ దేవినేని అవినాష్ కష్టపడతారన్న పేరుంది. నిత్యం ప్రజల్లో ఉండేందుకే ప్రయత్నిస్తారంటారు. కానీ ఆయనకు పొలిటికల్ గా లక్కు కలసి రావడం లేదు. తన తండ్రి నెహ్రూ జీవించి ఉన్న సమయంలో కాంగ్రెస్ అభ్యర్థిగా విజయవాడ ఎంపీగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత దేవినేని అవినాష్ టీడీపీలో చేరారు. 2019 ఎన్నికల్లో గుడివాడలో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం తిరిగి వైసీపీలోకి మారారు. 2024 ఎన్నికల్లో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి పోటీ చేసి మరోసారి అపజయాన్ని మూటగట్టుకున్నారు.దేవినేని అవినాష్ ఈసారి కూడా నియోజకవర్గం మార్చబోతున్నారు. దేవినేని నెహ్రూ కుమారుడిగా రాజకీయాల్లోకి వచ్చిన దేవినేని అవినాష్ ఇప్పటి వరకూ చట్టసభల్లో అడుగు పెట్టలేదు. దీంతో తన తండ్రి గతంలో ప్రాతినిధ్యం వహించిన కంకిపాడు (అప్పట్లో) నియోజకవర్గం, ఇప్పుడు పెనమలూరు నియోజకవర్గంపై ఆయన దృష్టి పెట్టినట్లు తెలిసింది. తూర్పు నియోజకవర్గం కంటే తనకు పెనమలూరు నియోజకవర్గం బెటర్ అని దేవినేని అవినాష్ భావిస్తున్నారు. పెనమలూరు అయితే తన గెలుపు గ్యారంటీ అన్న నమ్మకంతో ఉన్నా? పెనమలూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసేలా ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు. తన తండ్రి దేవినేని నెహ్రూ గతంలో కంకిపాడు నియోజకవర్గం నుంచి పోటీ చేయడంతో అక్కడ తనకు బలమైన ఓటు బ్యాంకు ఉందనినమ్ముతున్నారు. మరి ఈసారైనా గెలుపు దేవినేని అవినాష్ ను పలకరిస్తుందా? లేదా? అన్నది చూడాలి.

పాపం వంగవీటి

బెజవాడ రాజకీయాలను వంగవీటి కుటుంబాన్ని వేరు చేసి



చూడలేం. వంగవీటి రంగాకు ఇప్పటికీ విజయవాడ నగరంలో అభిమానులు, ప్రత్యేక అభిమానులు ఉన్నారు. కానీ ఆయన మరణానంతరం మాత్రం వంగవీటి కుటుంబానికి రాజకీయాలు అచ్చిరావడం లేదు. రంగా లెగసీని వారసులు అందిపుచ్చుకోలేకపోతున్నారు. ఒకరకంగా రంగా అభిమానులకు ఆవేదన కలిగించే విషయం. వంగవీటి రంగా హత్య తర్వాత ఆ కుటుంబంలో ఎవరికీ రాజకీయాలు పెద్దగా కలసి వచ్చినట్లు కన్పించడం లేదు. ఒకసారి రంగా సతీమణి రత్నకుమారి, మరొకసారి కుమారుడు వంగవీటి రాధా ఎమ్మెల్యేగా గెలవడం తప్పించి తర్వాత గెలుపు దక్కలేదు. ఎన్ని పార్టీలు మారి ప్రయత్నించినా ఫలితం కనిపించలేదు. దశాబ్దాల కాలం నుంచి రాజకీయ పదవులకు వంగవీటి కుటుంబం దూరంగానే ఉంటుంది. 2019 ఎన్నికలకు ముందు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన వంగవీటి రాధాకు నాడు టిక్కెట్ కూడా దొరకలేదు. 2024 ఎన్నికల్లోనూ ఆయనకు ఎక్కడా టిక్కెట్ కేటాయించలేదు. తాజాగా రాజ్యసభ ఎన్నికల్లోనూ ఛాన్స్ దొరుకుతుందని భావిస్తే ఆ పేరు కనిపించలేదు. వంగవీటి రాధాను సామాజిక కోణంలోనూ ఖచ్చితంగా పదవి లభిస్తుందని భావించినప్పటికీ ఆయనకు మాత్రం తిరిగి నిరాశ ఎదురయింది. ఇప్పటికే రెండు ఎన్నికలకు దూరంగా ఉన్న వంగవీటి రాధా ఈసారి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నదిమాత్రం ఆసక్తికరంగా మారింది. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో బొండా ఉమామహేశ్వరరావుఉండటంతో ఆయనను కాదని రాధాకు టిక్కెట్ ఇచ్చే అవకాశాలు లేవు.ఇక ఒకే ఒక ఆశ ఉంది. 2029 ఎన్నికల్లో నియోజకవర్గాల పునర్విభజన జరిగితే బెజవాడలో ఒక సీటును ఏదైనా సీటును ఇస్తారేమోనన్న ఆశ మిణుకుమిణుకులా కనిపిస్తుంది. అదేసమయంలో రానున్నకాలంలో ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అయితే వంగవీటి రాధాకు ఇస్తారన్న ప్రచారం కూడా ఉంది. కానీ పోస్టులు భర్తీ చేసే సమయానికి రాధా పేరు ఉంటుందో? లేదో? అన్న టెన్షన్ వంగవీటి అభిమానుల్లో ఉంది. వంగవీటి రాధా 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరి ఓటమిపాలయ్యారు. 2014లో వైసీపీలో చేరారు. అప్పుడూ ఓటమి పాలయ్యారు.2019 ఎన్నికలకు ముందు ఆయన టీడీపీలో చేరినా ఫలితం కనిపించలేదు. మొత్తం మీద బెజవాడ రాజకీయాల నుంచి వంగవీటి కుటుంబం ఇలా ఎగ్జిట్ కావడం రంగా అభిమానులను ఆవేదనకు గురిచేస్తుంది.

## వైసీపీ కాపు రాజకీయం...

**కాకినాడ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 2029 ఎన్నికల లక్ష్యంగా చాలా రకాల వ్యూహాలు పన్నుతోంది. అందులో భాగంగా పార్టీ జనసేన పై ఫుల్ ఫోకస్ పెట్టింది. జనసేన ను దారుణంగా దెబ్బతీయాలని చూస్తోంది. కాపులను జనసేనకు దూరం చేస్తే ఆ ప్రభావం కూటమిపై పడుతుందని.. అదే జరిగితే ఇతర పక్షాల మద్దతుతో చాలా సులువుగా అధికారంలోకి రావచ్చని అంచనా వేస్తోంది. అయితే అది అంత తేలికైన విషయం మాత్రం కాదు. ముఖ్యంగా జనసేన నుంచి కాపులను ఇప్పట్లో వేరు చేయడం కుదిరే పని కాదు. ఎందుకంటే కాపులు పవన్ కళ్యాణ్ విషయంలో కొంత సంతృప్తితో అయితే మాత్రం ఉన్నారు. తమ వాడు డిప్యూటీ సీఎం పదవి వరకు వచ్చాడు అని.. ఏపీలో పాలనలో భాగస్వామ్యం అవుతున్నాడని.. ఆయన నిర్ణయాలకు గౌరవం లభిస్తుందని వారిలో సంతృప్తి ఉంది. అయినా సరే కాపులను విభజిస్తే తప్ప రాజకీయాలు చేయలేమని జగన్మోహన్ రెడ్డికి తెలుసు. కాపుల మద్దతు కోసం ఒకవైపు.. జనసేనకు దూరం చేసేందుకు మరోవైపు జగన్ చేయని ప్రయత్నం అంటూ లేదు.ప్రస్తుతం కాపులు పవన్ కళ్యాణ్ వెంట ఉన్నారు. కాపు నేతలు మాత్రం జగన్మోహన్ రెడ్డి వెంట ఉన్నారు. అంబటి రాంబాబు, బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, పేర్ని నాని, కురసాల కన్నబాబు.. ఇలా పేరు మోసిన నేతలంతా జగన్మోహన్ రెడ్డి వెంట ఉన్నారు. అయితే వీరి ద్వారా కాపులను ఆకర్షించే ప్రయత్నం చేయడం లేదు జగన్మోహన్ రెడ్డి. ఎందుకంటే వీరు ఆకర్షించే స్థితిలో లేరు. ఎంతవరకు పవన్ పై విమర్శలు చేయగలరే తప్పించి.. వీరికి మరో పని చేతకాదు. పోనీ ముద్రగడ పద్మనాభం, హరి రామ జోగయ్య లాంటి వారిని తిరిగి ప్రయోగిస్తామంటే కాపులు మరింతగా తిరస్కరిస్తారు. ఈ విషయం జగన్మోహన్ రెడ్డికి తెలుసు కూడా. అందుకే కొత్త కాపుల కోసం ఆయన అన్వేషిస్తున్నారు. అందుకే దాసరి రాము, వంగవీటి కుటుంబం వంటి వారిపై ఆశలు పెట్టుకున్నారు.పవన్ కళ్యాణ్ టిడిపి తో పొత్తు పెట్టుకోకుండా హరిరామ జోగయ్య పేరు చెప్పుకొని చాలా ప్రయత్నాలు చేశారు అప్పట్లో. ఒకవేళ పొత్తు పెట్టుకున్న సగానికి పైగా సీట్లు కావాలని కోరారు. పవన్ కళ్యాణ్ ను కోరమని చెప్పారు. లేకుంటే పొత్తు వద్దు అని తేల్చేయమని సలహా ఇచ్చారు. ఎప్పటికప్పుడు హరి రామ జోగయ్య పేరుతో లేఖలు రాసి పవన్ కళ్యాణ్ పై ఒత్తిడి చేసే ప్రయత్నం చేశారు. ముద్రగడ పద్మనాభం అయితే జనసేనలోకి వచ్చి.. తనదైన వైసీపీ ప్రయోజనాల కోసం కృషి చేయాలని చూశారు. దానిని ముందుగానే గ్రహించారు పవన్ కళ్యాణ్. అందుకే జనసేనలోకి ముద్రగడ ఎంట్రీని లేకుండా చేశారు. ఆ కోపంతోనే ముద్రగడ వైసీపీలోకి వెళ్లారు.

## ఇది ప్రజాస్వామ్య విలువలు, భావప్రకటనా స్వేచ్ఛపై దాడి

-మొదటిపేజీ తరువాయి

మేము వాస్తవాలను మాత్రమే బయటపెడతాం, ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతి పద్ధతులను బహిర్గతం చేస్తాం. ప్రజలను ప్రభావితం చేసే అంశాలను వెలుగులోకి తీసుకొస్తాం. నిజం మాట్లాడినందుకు ప్రతిపక్ష పార్టీ అధికారిక ఖాతాలను, తద్వారా ప్రతిపక్ష స్వరాలను అణచివేయడం ప్రమాదకర ధోరణికి నాంది. ఇది అత్యంత ప్రజాస్వామ్య విరుద్ధ చర్య. అమరావతి రాజధాని అభివృద్ధికి సంబంధించిన అధిక వ్యయాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేయడం, డీఎస్సీ ప్రక్రియలో అక్రమాలు, టీటీడీ నెయ్యి టెండర్లు, ప్రజా ప్రాధాన్య అంశాల్లో భారీ అవినీతికి సంబంధించిన తగిన ఆధారాలను వెలుగులోకి తీసుకువస్తున్నాం. ఇటువంటి వంటి విషయాల నుంచి.. విమర్శనాత్మక సమాచారాన్ని ప్రజలు చూడకుండా నిరోధించడం వరకు ఆందోళనకర ధోరణి కనిపిస్తోంది. ఈ అన్యాయపూరిత చర్యలను ప్రతి చట్టబద్ధ, రాజ్యాంగబద్ధ మార్గంలో సవాలు చేస్తాం. బెదిరింపులు, సెన్సార్ చర్యలు, సంస్థల దుర్వినియోగం వంటివి ప్రజల గళాన్ని అణచివేయలేవు. అధికారంలో ఉన్నవారిని జవాబుదారీగా నిలబెట్టడంలో, వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వేచ్ఛ అనే మౌలిక హక్కును పరిరక్షించడంలో మా నిబద్ధత కొనసాగుతుంది. ప్రజాస్వామ్య ప్రయోజనాల దృష్ట్యా, రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే క్రమంలో మా అధికారిక పేజీని వెంటనే పునరుద్ధరించాలని మేము డిమాండ్ చేస్తున్నాం. లేకుంటే న్యాయపోరాటం చేస్తాం" అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

## కృష్ణా నదిలో పడవ బోల్తా పడి నలుగురు మృతి

-మొదటిపేజీ తరువాయి

అచ్చంపేట మండలం కోనూరులో తీవ్ర విషాదం నెలకొంది. కృష్ణా నదిలో పడవ బోల్తా పడి నలుగురు మృత్యువాత పడ్డారు. కోనూరులోని గంధం గంగయ్యకు ఒక కుమారుడు, కుమార్తె. వీరికి వివాహాలు అయ్యాయి. గంగయ్య కుమారుడికి ఇద్దరు, కుమార్తెకు ఇద్దరు పిల్లలు. వేసవి సెలవులు పూర్తై సోమవారం నుంచి పూర్తిస్థాయిలో పాఠశాలలు తెరుచుకుంటున్న నేపథ్యంలో అందరూ సరదాగా గడిపేందుకు గంగయ్య ఇంటికి వచ్చారు. వారంతా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ కబుర్లు చెప్పుకుంటూ కాలపేక్షం చేశారు. ఇంతలో పిల్లలు పడవలో నది ఆవతల ఒడ్డుకు వెళ్దామని అడగడంతో నాటు పడవలో మొత్తం 9 మంది బయల్దేరారు. ఆవతల ఒడ్డుకు చేరుకున్నాక పడవ నుంచి దిగే సమయంలో అందరూ ఒకవైపుకు రావడంతో బోల్తా పడింది. ఊహించని ఘటనతో 9 మంది నీటిలో మునిగిపోయారు. వీరిలో ఐదుగురు క్షేమంగా నది నుంచి బయటపడగా నలుగురు నీటిలో గల్లంతయ్యారు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనాస్థలికి చేరుకుని గాలింపు చేపట్టారు. ముందుగా మూడు మృతదేహాలను వెలికితీశారు. ఆ తర్వాత మరో యువకుడి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతులు గంధం సంధ్య (9), గంధం సైనీ (10), బత్తుల కార్తీక్ (12), చైతన్య (28)గా గుర్తించారు. అప్పటివరకు బంధువులు, చిన్నారులతో కళకళలాడిన ఇంట ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి. గంధం గంగయ్య ఇటీవలే కోనూరుకి వచ్చి ఇల్లు కట్టుకున్నాడు. ఆయన ఇంటికి మనువళ్లు, మనవరాళ్లు వచ్చారు. పడవలో 9 మంది వెళ్లారు. పడవ బోల్తా పడటంతో నలుగురు మృతిచెందారు.పరిమితికి మించి పడవలో ప్రయాణించడం వల్లే ఈ ఘటన జరిగింది. – అధికారులు

కళ్ల ముందే కుటుంబానికి చెందిన వారు విగత జీవులుగా మారడంతో గంగయ్య ఇంట్లో ఆర్తనాదాలు మిన్నంటాయి. వారి రోదనలతో పరిసర ప్రాంతాలు దద్దరిల్లాయి. కుటుంబ సభ్యులు, బంధువులతో ఆడుతూ పాడుతూ కాలక్షేపం చేసిన పిల్లలు కొన్ని క్షణాల్లోనే నీట మునిగి ప్రాణాలు కోల్పోవడంతో వారంతా కన్నీరుమున్నీరవుతున్నారు. ఊహించని ఘటనతో అసువులు బాసిన చిన్నారుల్ని చూసి తీవ్ర శోకంలో మునిగిపోయారు. పరిమితికి మించి పడవలో ప్రయాణించడం వల్లే ఈ ఘటన జరిగిందని అధికారులు చెబుతున్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పడవ బోల్తాపడిన ఘటనపై చంద్రబాబు సంతాపం

కృష్ణా నదిలో పడవ బోల్తాపడిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. సింగపూర్ నుంచి కలెక్టర్, ఉన్నతాధికారులతో సీఎం ఫోన్?లో మాట్లాడారు. మృతుల కుటుంబాలకు చంద్రబాబు రూ.5 లక్షల పరిహారం ప్రకటించారు. మరోవైపు పడప బోల్తా ఘటనపై మంత్రి గొట్టిపాటి రవికుమార్? కలెక్టర్, ఎస్పీతో మాట్లాడారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. పడవ బోల్తాపడి నలుగురు మృతిచెందినట్లు మంత్రికి అధికారులు వివరించారు. కుటుంబసభ్యులకు మృతదేహాలు త్వరితగతిన అందించాలని గొట్టిపాటి అధికారులను ఆదేశించారు.

మరోవైపు మృతుల కుటుంబాలకు కలెక్టర్ శుక్లా రూ.5 లక్షల పరిహారం అందించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలకు కలెక్టర్ చెక్కులు అందించారు. బాధితులను ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, పెదకూరపాడు ఎమ్మెల్యే ప్రవీణ్ పరామర్శించారు. ఈ ఘటనపై రెవెన్యూ, పోలీసు, నీటిపారుదల అధికారులతో విచారణ కమిటీని ఏర్పాటు చేశారు.

## రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా

-మొదటిపేజీ తరువాయి

కాపిటలిస్టులతో జరిగే రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కు హాజరవుతారు. అనంతరం ఖచీ హాబిటాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనాక్లాడియా రాస్ బాచ్ తో విందు సమావేశంలో సీఎం పాల్గొంటారు. సింగపూర్ సీనియర్ మంత్రి లో యెన్ లింగ్‌తో సమావేశమవుతారు. గూగుల్ క్లౌడ్ ~ా~ా~ా. అధ్యక్షుడు కరణ్ భజ్వా, జీఐసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ అడ్వైజర్ లిమ్ సియాంగ్ గౌన్‌తో చర్చిస్తారు. వైసీహెచ్ లాజిస్టిక్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ రాబర్ట్ యాప్‌తోనూ, నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ టాన్ యెంగ్ చెయ్‌తో భేటీ అవుతారు. సింగపూర్ ప్రధానమంత్రి లారెన్స్ వాంగ్‌తోనూ పలు అంశాలపై చర్చిస్తారు. సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో, సీఐఐ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి బృందంతోనూ సమావేశం అవుతారు. హోం మంత్రి కె షణ్ముగమ్, మానవ వనరుల శాఖ మంత్రి టాన్ సీ లెంగ్‌తో చివరిగా భేటీ అవుతారు. సీఐఐ నిర్వహించే రోడ్ షోకు హాజరుకానున్న సీఎం: రెండవ రోజు పర్యటనలో భాగంగా 16వ తేదీ ఉదయం కాకతీయ కల్చరల్ అసోసియేషన్ సీబీఎన్ఏ361ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. ఏపీఎస్‌సీ సెమికండక్టర్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. సుర్బానా జురాంగ్–అమరావతి ప్లానింగ్ సమావేశానికి హాజరవుతారు. అనంతరం సింగపూర్ ఉప ప్రధానమంత్రి, వాణిజ్య మంత్రి గాన్ కిమ్ యాంగ్ బృందంతో సమావేశం అవుతారు.

వరల్డ్ సిటీస్ సమ్మిట్ లీడర్షిప్ ప్లీనరీలో పాల్గొని ప్రసంగిస్తారు. వరల్డ్ సిటీస్ సమ్మిట్ ఎగ్జిబిషన్ సందర్శిస్తారు. సింగపూర్ పెవిలియన్, ఇన్నోవేటర్ల అలయ్, గూగుల్ టెక్నాలజీస్ స్టాల్స్ ప్రధానంగా పరిశీలిస్తారు. సీట్రియమ్ సమావేశంలోనూ పాల్గొంటారు. పర్యటనలో చివరిగా సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ –2026 బిజినెస్ రోడ్ షోలో పాల్గొంటారు. ముఖ్యమంత్రి వెంట పురపాలక శాఖ మంత్రి నారాయణ, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఈడీబీ సీఈఓ షన్మోహన్, సీఆర్డీఏ అధికారుల బృందం కూడా వెళ్లనున్నారు.

## రూట్ మార్చిన కొల్లగట్ల...

**విజయనగరం :** విజయనగరం జిల్లా రాజకీయాల్లో ఇప్పుడు మాజీ డిప్యూటీ స్పీకర్ వ్యవహారంపై హాట్ హాట్ డిస్కషన్స్ నడుస్తున్నాయి. మరీ ముఖ్యంగా కోలగట్ల వీరభద్రస్వామి సొంత పార్టీ వైసీపీ నాయకులకైతే ఆయన అంతరంగం అంతుచిక్కక గందరగోళ పడుతున్నారట. ఒకప్పుడు అందరికీ అందుబాటులో ఉంటూ, పార్టీ కార్యక్రమాల్లో యాక్టివ్‌గా కనిపించే స్వామి. ఇప్పుడు ఎందుకు గడప దాటటం లేదు? యాక్టివ్‌గా కనిపించడం లేదంటూ రకరకాలుగా మాట్లాడుకుంటున్నారు. ఆ క్రమంలోనే? కొన్ని కొత్త సంగతులు తెలుస్తున్నాయట. మాజీ డిప్యూటీ స్పీకర్ తన వారసురాలి రాజకీయ భవిష్యత్ విషయమై ఆందోళనగా ఉన్నట్టు చెప్పుకుంటున్నారు. ఆ క్రమంలోనే ఒకడుగు వెనక్కేస్తున్నారన్నది ఇంటర్నల్ టాక్. ఒకప్పుడు ఉదయం నుంచి రాత్రి వరకు పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం, సమావేశాలు, నిరసనలు అంటూ నిత్యం ప్రజల మధ్యనే కనిపించేవారాయన. కానీ కొంతకాలంగా రాజకీయంగా నెమ్మదించారన్నది జిల్లాలో ఉన్న విస్తృతాభిప్రాయం. దాంతో గతంలో కనిపించినంత చురుగ్గా ఎందుకు లేరంటూ పార్టీ వర్గాలు సైతం సమాధానాలు వెదికే ప్రయత్నంలో ఉన్నాయి. తన సహజ శైలికి భిన్నంగా ప్రస్తుతం పార్టీ కార్యక్రమం ఉంటే హాజరవుతున్నారు. నాయకత్వం పిలిస్తే ముందుకొస్తున్నారు తప్ప యాక్టివ్ రోల్ తీసుకోవడం లేదు.అయితే ఈ మౌనం వెనుక ఉన్నది రాజకీయ వ్యూహమా? లేక కుటుంబ రాజకీయ భవిష్యత్తుపై ఆలోచనలా అన్న ప్రశ్నలు వస్తున్నాయి. వాటికి సమాధానంగానే వినిపిస్తోంది వారసత్వ వ్యవహారం. తన

# ఐదేళ్ల పాటు అభివృద్ధిని గాలికి వదిలేసిన గొడ్డలి పార్టీ





మేడపాడులో మంత్రి నిమ్మల రామానాయుడు.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూన్ 14.** రాష్ట్రంలో ఐదేళ్ల పాటు గొడ్డలి పార్టీ నాయకులు పదవులు అనుభవించారని అభివృద్ధిని మాత్రం గాలికి వదిలేసారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి మండలం మేడపాడు గ్రామంలో ఆదివారం రూ.2.39 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు. రూ 149 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం కు ప్రారంభోత్సవం, రూ 50 లక్షల వ్యయంతో చేపట్టిన స్మశాన వాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన,రూ. 40 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రి నిమ్మల రామానాయుడుకు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్లలో ఒక్క మేడపాడు గ్రామానికి సంబంధించి 20 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చెయ్యటం జరిగిందన్నారు. మేము చేసిన అభివృద్ధి పనులను గత ఐదేళ్లు గొడ్డలి పార్టీ నాయకులు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో అధికారంలో ఉన్న జగన్ అభివృద్ధిని పట్టించుకోకుండా తాడేపల్లి ప్యాలెస్‌కే పరిమితమై పాలన చేశారన్నారు. ఒకవేళ అడపాదడపా బయటకు వచ్చినా పరదాలు, భారీకేడ్లు, 30 యాక్ట్, 144 సెక్షన్, ముందస్తు అరెస్టులు, హౌస్ అరెస్టులను అడ్డుపెట్టుకొని వచ్చేవారని ఏద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గత ప్రభుత్వం దెబ్బతీసిందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం దానిని మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకుంటోందని అంటే వెంటిలేటర్ నుంచి ఐసీయూలోకి తీసుకొచ్చామన్నారు. కూటమి ప్రభుత్వానికి 20 నెలలు పూర్తవుతున్న ఈ సమయంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమాంతరంగా అమలవుతున్నాయని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోడీల కలయికతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం వేగంగా జరుగుతోందని మంత్రి వివరించారు.గత ప్రభుత్వంలో టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు తాళాలు అందించే కార్యక్రమంలో ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యేగా తనను జిల్లా కలెక్టర్ ఆహ్వానిస్తే వేదిక పైకి ఎక్కకుండా గెంటేసారని తనపై గొడ్డలి పార్టీ రౌడీ మూకలు చాకులతో దాడి చేసిన విషయాన్ని మంత్రి నిమ్మల గుర్తు చేశారు. ప్రజాస్వామ్యంలో హింసను ప్రోత్సహించే నాయకత్వాన్ని ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు. 2019లో అధికారంలోకి వస్తే రప్పా, రప్ఫా అంటూ గంగమ్మ జాతరలో పొట్టేలు తలలు నరికినట్లు నరుకుతామని గొడ్డలి పార్టీ నాయకులు బెదిరిస్తూ ప్రజలలో భయాందోళనలు సృష్టిస్తున్నారన్నారు. పాలకొల్లు నియోజకవర్గం లో స్మశాన వాటికలను ఆరోగ్యకర సుందరవనంగా అభివృద్ధి చేస్తుంటే గొడ్డలి పార్టీ నాయకులు తప్పు పడుతున్నారంటే వారి నైజం అర్థమవుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఉండే అర్హత లేని గొడ్డలి పార్టీని భూస్థాపితం చేసి మంచి పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి నిమ్మల కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు అశ్విని, కూటమి నాయకులు మామిడి శెట్టి పెద్దిరాజు, చల్లా నరేంద్ర కుమార్, అద్దాల రాజశేఖర్,కడలి గోపి, పీతల శ్రీనివాస్, బోనం నాని, చేగొండి రవిశంకర్, వీరా వీరాజీ, పెచ్చెట్టి పణి,పెచ్చెట్టి వెంకటేశ్వరరావు, కుక్కల కృష్ణ, దుర్గాప్రసాద్, చిట్టూరి ఆంజనేయులు, వినుకొండ దుర్గాజీ, గాది వరదయ్య, ఆకుమర్తి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలులో మున్సిపల్ అభివృద్ధి పనుల విస్తృత పరిశీలన చేసిన (ఈఎన్‌సీ) ప్రభాకర్







**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలుపట్టణ పరిధిలో తాగునీటి ట్యాంకుల నిర్మాణ స్థలాల క్షేత్రస్థాయి పరిశీలననాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆదేశం.

**పర్యటనలో పాల్గొన్న ఉన్నతాధికారుల బృందం**

గొల్లప్రోలు మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వివిధ మున్సిపల్ అభివృద్ధి పనులను ఆదివారం అధికారులు విస్తృతంగా పరిశీలించారు. పట్టణంలో తాగునీటి ఎద్దడిని శాశ్వతంగా నివారించేందుకు నూతనంగా నిర్మించ తలపెట్టిన ఈఎస్ఎల్ఆర్ (ఇసలర్ ) వాటర్ ట్యాంకుల నిర్మాణ ప్రాంతాలను మున్సిపల్ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ ప్రభాకర్ స్వయంగా సందర్శించారు. పర్యటనలో భాగంగా ఆయన న్యూ హౌసింగ్ కాలనీ, మలిరెడ్డి ఉమాంబ మున్సిపల్ స్కూల్ ఆవరణ, మరియు సూర్యుడి చెరువు వద్ద వాటర్ ట్యాంకుల నిర్మాణాల కోసం ప్రతిపాదించిన స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో పనుల పురోగతి, సాంకేతిక అంశాలపై అధికారులతో సమీక్షించారు.

**సకాలంలో పూర్తి చేయాలి:**

తాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన పనులలో ఎక్కడా నాణ్యత లోపించకుండా, నిర్దేశిత కాలపరిమితిలోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఈఎన్‌సీ ప్రభాకర్ ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టులను డిజైన్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

**తరలివచ్చిన అధికారులు:**

ఈ ఉన్నత స్థాయి పర్యవేక్షణ కార్యక్రమంలో ఈఎన్‌సీతో పాటు మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన కీలక అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో చీఫ్ ఇంజనీర్ సుధాకర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ రత్నాకర్ రెడ్డి, డిప్యూటీ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషగిరిరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బ్రహ్మ తేజ, అసిస్టెంట్ ఇంజనీర్ కృష్ణ రామ్మోహన్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఆలీషా ఉన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం స్థానిక మున్సిపల్ సిబ్బందితో కలిసి అధికారులు పనుల ప్రణాళికను సమీక్షించి, నిర్మాణాలను వేగవంతం చేయడానికి పలు సూచనలు చేశారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు కి ఉన్న ప్రాముఖ్యత తెలుసుకోవాలి

రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ.




**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూన్ 14.** ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని, ఓటు ప్రాముఖ్యత అందరూ తెలుసుకోవాలని రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ పేర్కొన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై అవగాహన కల్పించడానికి పాలకొల్లు నియోజకవర్గ స్థాయి లో ఆదివారం స్థానిక లయన్స్ కమ్యూనిటీ హాల్ నందు బీజేపీ కార్యశాల నిర్వహించింది. ఈ కార్యశాలకి ముఖ్య వక్తగా హాజరయిన రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ నాయకులకు,కార్యకర్తలకు అవగా హన కల్పించారు. కార్యక్రమం ఎప్పుడూ జరిగేది అని గతం లో 2002 లో ఓట్ల సవరణ జరిగింది.ఓటర్ల జాబిత ను సరి చేసే ప్రక్రియ లో భాగంగా ఈ సర్ కార్యక్రమం ఎన్నికల కమిషన్ నిర్వహిస్తుందని అన్నారు. మళ్ళీ ఇన్ని సంవత్స రాలకు జరుగుతున్నందున బి ఎల్ ఏ లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఓటర్ల మార్పులు చేర్పులు తొలగింపు లపై అవగాహన కల్పించుకోవాలని అన్నారు.ఇది రాజకీయాలకు అతీతంగా జరిగే ప్రక్రియ అని,అధికార పక్షం,ప్రతిపక్షం అని లేకుండా స్వార్ధ రహితం గా పని చేయాలన్నారు. పశ్చిమ బెంగాల్ లో 91 లక్షల మంది వలసదారులు ఉండటం వలన గత ఎన్నికలలో అక్కడి ప్రభుత్వం ఏర్పాటు చేశారు.మొన్న ఎన్నికల్లో ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా నిజమైన ఓటు లిస్టు తయారు చేయడం వలన అక్కడ ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడింది. కావున బిజెపి నాయకులు కార్యకర్తలు బి ఎల్ ఏ లు సర్ కార్యక్రమం పనిచేయవలసిందిగా పాకా కోరారు ఈ కార్యక్రమంలోబీజేపీ నాయకులు అయినంపూడి శ్రీదేవి,తోట గంగరాజు, ఉన్నమట్ల కబర్ధి ,రావూరి సుధ,కొల్లి కొండ ప్రసాద్, యర్రంశెట్టి పద్మారావు, జక్కంపూడి కుమార్,కుక్కల కేశవరావు,చింతలపాటి రమేష్,వాసా మహేష్,తొలేటి చంటి,అందే మల్లేశ్వరరావు,కారీచర్ల పతంజలి, చెరుకూరి శ్రీనివాసరావు, మల్లవోలు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ తల్లుల కన్నీటి దీక్ష.. కరగని ఏజెన్సీ రాతి గుండె ?శానిటేషన్ కార్మికుల పోరాటానికి కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు



**నంద్యాల:జూన్=14 ప్రజాజ్యోతి** నంద్యాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గత 20 ఏళ్లుగా ప్రాణాలకు తెగించి, కరోనా కష్టకాలంలోనూ సేవలందించిన 13 మంది వృద్ధ మహిళా శానిటేషన్ కార్మికులను 'పద్మావతి మెడికల్ ఏజెన్సీ' అన్యాయంగా విధుల్లోంచి తొలగించింది. కేవలం 50 ఏళ్లు నిండాయనే నెపంతో తమ పొట్ట కొట్టొద్దంటూ ఆ తల్లులు చేస్తున్న న్యాయపోరాటం ఉధృతంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఏపీ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ ఽ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుశీలమ్మ, శ్రీనివాసులు మాట్లాడుతూ, రాయలసీమ జోన్-3లో ఈ ఏజెన్సీ అత్యంత అనాగరికంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. బాధితులకు రావలసిన 7 నెలల బకాయి జీతాలు చెల్లించి, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలతో వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను ఈ నెల 15వ తేదీ నాటికీ పరిష్కరించాలని, లేని పక్షంలో 'చలో విజయవాడ' బయలుదేరి డీఎంఏ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. గత 20 ఏళ్లుగా సేవ చేసిన వీరిని తొలగించడం దుర్మార్గమని కాంగ్రెస్ డీసీసీ నాయకులు సలాం బాష, పబ్బతి అబ్రహం, నంద్యాల టౌన్ ప్రెసిడెంట్ దాసరి చింతలయ్య పేర్కొంటూ, ఏజెన్సీ తక్షణమే 7 నెలల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో బాధితులు సరస్వతి, వెంకటేశ్వరమ్మ, సునీతా, లక్ష్మీదేవి, లక్ష్మీనరసమ్మ, వెంకట లక్ష్మమ్మ, రవణమ్మ, తులశమ్మ, సులోచన, హరిప్రియ, నాగేంద్రమ్మ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల లో పీజులు నిర్దేశించాలి.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూన్ 14.** తమిళనాడు తరహాలో మన రాష్ట్రం లోను ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నిర్దేశించాలని ఎక్కువ ఉన్న ఫీజులను నియంత్రించాలని వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్య క్షులు జోగాడ ఉమామ హేశ్వ రరావు డిమాండ్ చేశారు. ప్రభు త్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు కనీస వేతనాలను నిర్దిష్టంగా నిర్ణయించాలని అయన అన్నారు. విద్యార్థులు, తల్లిదం డ్రులు, ఉపాధ్యాయుల ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, నారా లోకేష్ ఈ అంశాలపై తక్షణమే స్పందించి తగిన విధ ముగా చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అయన తెలిపారు.

## కురువ సంఘం మండల అధ్యక్షుడిగా బ్యాళ్ళ శ్రీనివాసులు ఎన్నిక..



**కంబదూరు జూన్ 14:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కురుబ సంఘం అధ్యక్షుడిగా గుళ్ళం గ్రామానికి చెందిన బ్యాళ్ళ శ్రీనివాసులును కళ్యాణదుర్గం పట్టణంలో ని కనకదాసు కళ్యాణ మండపంలో ఆదివారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ (కురుబ) సామాజిక వర్గానికి సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. తమపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన కుల బాంధవుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. మండలంలోని కురువల సంక్షేమం, విద్య, ఉపాధి, సామాజిక హక్కులు మరియు ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించి ఎదురయ్యే సమస్యలపై నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు. కురువ సంఘాన్ని మరింత బలోపేతం చేసి ప్రతి కుటుంబానికి అండగా నిలిచేలా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకుడు దురదకుంట దొనస్వామి మాట్లాడుతూ బ్యాళ్ళ శ్రీనివాసులు నాయకత్వంలో కంబదూరు మండలంలో కురువ సంఘం మరింత అభివృద్ధి చెందుతుందని, కుల బాంధవులందరూ ఐక్యంగా ఉండి సంఘ బలోపేతానికి సహకరించాలని కోరారు.

## మీరక్షణ మాబాధ్యత!..

**సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి!..**

**ఎస్సై ఎస్.డి.సాధిక్!..**





**వి.ఆర్.పురం,జూన్14(ప్రజాజ్యోతి ప్రతినిధి)** మీరక్షణ మాబాధ్యత సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఎస్.డి.సాధిక్, స్పష్టంచేశారు. ఆదివారం, వరరామ చంద్రాపురం,మండలం రాజుపేటకాలనీలో మహిళలకు సంబంధించి,ముఖ్యమైన విషయాలపై అవవాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా,ఎస్సై ఎస్.డి.సాధిక్, మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచిం చారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, అతివేగంప్రమాదంగా మారుతుందని, ప్రతీఒక్కరూ గమనిం చాలని సూచించారు. పోలీస్ హెచ్చ రికను దాటిప్రవర్తిస్తే చట్టంతనపని తనుచేస్తుందని చెప్పారు. మహిళలపట్ల అనుచి తంగా ప్రవర్తించినా చూస్తూఊరుకోంమని పేర్కొన్నారు.సమాజంలో మహిళలు ఎదుర్కొం టున్న సమస్యలువాటిని ఏవిధంగా ఎదుర్కోవాలి,వాళ్లకున్నచట్టాల మహిళలు తప్పనిసరిగా తెలుసుకోవాలని,శాంతిభద్రతల పర్యవేక్షణకు మీసహాకారం అందించాలని కోరారు. అపరి చిత వ్యక్తుల ఫోన్ కాల్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని వివరించారు.బ్యాంకు ఖాతా వివరాలు,ఓటిపిలు,పాస్ వర్డ్ ఎవ్వారికీ ఇవ్వొద్దని స్పష్టం చేశారు.మీకు ఏమైనా సహాయ సహకారాలు కావాలంటే వరరామచంద్రాపురం, పోలీసులను వెంటనే సంప్రదించాలని తెలిపారు.

## ద్రోణాచలం సేవా సమితి సభ్యులను సత్కరించిన జిల్లా ప్రభుత్వ వైద్య అధికారులు,



డోన్ (ప్రజా జ్యోతి) జూన్ 14 ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి ధన్వంతరి భవన్లో ఏర్పాటుచేసిన రక్తదాతల సన్మాన కార్యక్రమంలో ఇరు జిల్లాలకు సంబంధించిన రక్తదాతలను సేవా సంస్థలను శాలువా మెమొంటోతో సత్కరించారు అందులో భాగంగా ద్రోణాచలం సేవా సమితి చేస్తున్న రక్తదానాలను నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలను దృష్టిలో ఉంచుకొని ద్రోణాచలం సేవా సైనికులైన షాదిఖాన రాజా గురుస్వామి తాహెర్ భాషలను జిల్లా వైద్యాధికారి అయినా డాక్టర్ వై కామేశ్వర్ ప్రసాద్,అడిషనల్ వైద్యాధికారి భాస్కర్, మెడికల్ కాలేజ్ హెచ్ ఓ డి బాలేశ్వరి మేడం,పలువురు వీరిని సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి కామేశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూకేవలం రక్తదానాలే కాకుండా అన్ని రకాల సేవలను చేస్తున్న ద్రోణాచలం సేవా సమితి భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు ఇలాగే కొనసాగించాలని గొప్పగా కొని ఆడారు ఈ సన్మాన కార్యక్రమంలో నర్సింగ్ సూపరెంటెండెంట్ సావిత్రిబాయి మేడంమెడికల్ ఆఫీసర్లు డాక్టర్ షెహనాజ్ ,డాక్టర్ రవికాంత్ లు పాల్గొన్నారు.

## సీపీఐ నేత నారాయణ దంపతుల అరుదైన నిర్ణయం

**జీవితాంతం సంపాదించిన మొత్తం ఆస్తిని వృద్ధాశ్రమానికి దానం చేయనున్న నారాయణ దంపతులు సమాజ సేవే లక్ష్యంగా ఆస్తి విరాళం ప్రకటించిన సిపిఐ నాయకుడు**

**నిరాడంబర జీవనశైలికి మరోసారి నిదర్శనంగా నిలిచిన నారాయణ దంపతులు**



**నంద్యాల:జూన్=14**
**ప్రజాజ్యోతి** వృద్ధుల సంక్షేమం కోసం ఆస్తి విని యోగించాలని నిర్ణయం వృద్ధాశ్రమాల నిర్వహణకు ఆర్థిక సహాయం అందించాలన్న సంకల్పం రాజకీయాలకు అతీతంగా ప్రశంసలు అందుకుంటున్న నారాయణ దంపతులు సోషల్ మీడియాలో వైరల్గా మారిన ఆస్తి విరాళం వార్త సం పాదించినదంతా సమాజానికే అంకితం చేస్తున్నామని స్పష్టం సేవాభావం, సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలిచిన నిర్ణయం నేటి రాజకీయాల్లో అరుదైన ఉదాహరణగా అభివర్ణిస్తున్న నెటిజన్లు వందలాది మంది వృద్ధుల జీవితాల్లో వెలుగు నింపనున్న విరాళం. ప్రజా సేవకే ప్రాధాన్యం ఇచ్చిన నారాయణ దంపతుల నిర్ణయంపై హర్షం. సమాజానికి తిరిగి ఇవ్వాలనే గొప్ప ఆలోచనకు ప్రశంసల వెల్లువ. దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సిపిఐ నేత దంపతుల నిర్ణయం.

## నాపరాతి గనిలో వ్యక్తి మృతి



**బనగానపల్లె( కొలిమిగుండ్ల) ప్రజాజ్యోతి:జూన్=14** కొలిమిగుండ్ల మండలం అంకిరెడ్డిపల్లె నాపరాతి గనుల్లో విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన ఆది వారం ఉదయం వెలుగు చూసింది. గ్రా మానికి చెందిన సుద ర్శన్ రెడ్డి గని గుంత లో ఉన్న నీటిని మో టారు ద్వారా బయటికి తోడాలన్న ఉద్దే శంతో శనివారం రాత్రి పొద్దు పోయాక గనికి వెళ్లాడు. ఆదివారం ఉదయం వరకు రాకపోవడంతో వెళ్లి చూడగా మృతి చెంది ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విప్లవవేగుచుక్క

# చేగువేరా 98వ జయంతి సందర్భంగా నివాళి

**ప్రపంచ పోరాటాలకు చిహ్నం చేగువేరా**



**బేతంచెర్ల : జూన్14,(ప్రజా జ్యోతి)** బేతంచర్ల పట్టణంలోని సీపీఐ కార్యాలయం నందు ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ప్రదీప్ ఆధ్వర్యంలో చేగువేరా 98వ జయంతి వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యాన్న ఉదయ్ కుమార్ హాజరై మాట్లాడుతూ....... 1928 జూన్ 14న అర్జెంటీనా దేశంలోని రొసారియా పట్టణంలో జన్మించి బ్యూనాస్ ఎయిర్స్ యూనివర్శిటీలో మెడిసిన్ పూర్తిచేసిన అనతికాలంలోనే లాటిన్ అమెరికా తిరిగి అక్కడున్న ప్రజలందరి బతుకులు మార్చడం కోసం ఏ వైద్యం చేయగలం, ఏ మెడిసిన్ ఇవ్వగలం అంటూ మదనపడుతున్న సమయంలోనే 1955 మెక్సికోలో క్యూబా ప్రవాస విప్లవకారుడు ఫైడల్కాస్ట్రోతో పరిచయం ఏర్పడింది. క్యూబా విప్లవంలో డాక్టర్గా చేరాడు. దోపిడీకి గురవుతున్న ప్రజలకు విప్లవాత్మక మెడిసిన్ అవసరమని భావించి విప్లవకారుడిగా పరిణితి చెంది విప్లవ గెరిల్లా దళానికి నాయకుడయ్యాడు. క్యూబా స్వాతంత్ర్యం కోసం అస్తమా వ్యాధిని సైతం లెక్కచేయకుండా చే నిజమైన గెరిల్లా నాయకుడయ్యాడు. 1959లో ఆవిష్కృతమైన స్వాతంత్ర్య క్యూబాలో చేగువేరా పరిశ్రమల మంత్రిగా, జాతీయ బ్యాంకు అధ్యక్షుడిగా, ప్రణాళిక సంఘం అధ్యక్షుడిగా, రక్షణ కేంద్రాల అధిపతిగా, ఆర్థిక, మైత్రీ బృందాల సభ్యులుగా ఎన్నో బాధ్యతలు తన 39 ఏండ్ల ప్రాయంలోనే నిర్వహించాడు. అయితే తన కాలం కంటే ముందున్నవారు దార్శనికులు, అందరి అభిమానాన్నీ చూరగొన్నవారు అగ్రనాయకులు, సవాళ్లు సమరాల్లో ముందున్నవాళ్ళు సాహసికులు అంటారు. ఈ మూడింటికీ చేగువేరా అచ్చుగుద్దినట్టు సరిపోతాడు. అయినప్పటికీ నిరంతర సాహసికుడిగానే వెలుగొందుతుం టాడని అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎందుకంటే ఎన్ని పదవులున్నప్పటికీ అన్నింటినీ వదిలేసి తను అత్యంత ఇష్టపడే స్నేహితుడు కాస్ట్రో, క్యూబా ప్రజలకూ 1965లో వీడ్కోలు పలికి ఎన్నో దేశాలు తిరిగాడు. సైనిక ప్రభుత్వం చేత ఎంతో ఘోరంగా పీడింపబడుతున్న బొలీవియా దేశ ప్రజలను విముక్తం చేసే బాధ్యతను భుజానికేసుకుని కమ్యూనిస్టు గెరిల్లా దళాన్ని స్వయంగా తయారు చేసుకుని విప్లవోద్యమాన్ని నిర్మించి నాయకత్వం వహించాడు. తన విప్లవ గెరిల్లా మేధస్సుతో పరిమితమైన యాభైమంది గెరిల్లాలతో 1800మంది కల్గిన బొలీవియా నియంత సైన్యాలను గడగడలాడించాడు. ఆ క్రమంలోనే దుర్మార్గమైన అమెరికా సి.ఐ.ఎ ఆయుధ సంపత్తంతా రంగంలోకి దిగి 1967 అక్టోబర్ 9న బొలీవియా పర్వతశ్రేణుల్లో నుంచి చేగువేరా పయనమై.. చే ప్రపంచమంతా విప్లవోద్యమాన్ని నిర్మించాలన్న ఆయన ఆలోచనను తట్టుకోలేక అమెరికా సామ్రాజ్యవాదులు కుట్రపన్ని చే ను అంతమొందించారు. అయినా అమెరికాకు ఆశాభంగం తప్ప లేదు. తత్ఫలితంగానే చేగువేరా నేల నలుదిక్కులా పయనిం చాడు. ప్రజల నరాల్లో చైతన్యమై ప్రవహించాడు. రగిలే అగ్నికణమయ్యాడు. చేగువేరా జీవిత చరిత్ర వందభాషల్లోకి అనువాదమైంది. లాటిన్ అమెరికా నుంచి యూరప్ ఖండం వరకు, ఆసియా ఖండం నుంచి ఆఫ్రికా ఖండం వరకు జరిగే ప్రతీ ఉద్యమ చిహ్నం చే రూపమే. యుద్ధం... యుద్ధం... అని ఊగిపోతున్న అనేకమందికి 1964లో ఐక్యరాజ్యసమితి సదస్సులో చే మాట్లాడిన మాటలు కనువిప్పు కల్గిస్తాయి. ఈ నేల మీద జరిగే ప్రతి యుద్ధం మాటున అమెరికా సామ్రాజ్యవాదుల ప్రోత్సాహం, ప్రాద్బలం వుంటుంది. అది మామూలు సందర్భాల్లో చేసుకునే వ్యాపారం కంటే వెయ్యి రెట్లు ఎక్కువ వ్యాపారం యుద్ధ సమయంలో చేసుకుంటుంది. సహజ వనరులు, దేశ సంపద దోపిడీ ఎక్కువగా జరుగుతుంది. ఫక్తు వ్యాపార దృష్టితోనే శ్వేతసౌధం యుద్ధాలను ప్రేరేపించి ఆయుధాలు అమ్ముకుంటోంది. ప్రపంచ దేశాలన్నింటా శాంతి సహజీవనం సాగించాలనే మార్క్సిస్టులుగా మేము ప్రపంచ శాంతిని ప్రేమిస్తాం. అందుకే అమెరికా కుట్రల కవ్వింపు చర్యల్లో పడి మూడో ప్రపంచ దేశాలు తమని మృత్యు కుహరంలోకి నెట్టుకోవద్దు..! అని చెప్పిన విషయాన్ని మన దేశ పౌరులతోపాటు పాలకులు కూడా గమనించాల్సిన అవసరం నేడున్నది. చావుకు ఎన్నడూ భయపడని మహోన్నత వ్యక్తిత్వం చేగువేరాది. చావునోట్లోకెళ్ళి చావునే చీల్చి చెండాడిన ధీరోదాత్తుడు. అందుకే ప్రపంచంలో ఎక్కడ పోరాటం జరుగుతుందో అక్కడ సమాజాన్ని మరింత ఎరుపెక్కించడం కోసం పోరాడి చనిపోవడమే అరుదైన గౌరవం అంటాడు. ఆ నేపథ్యంలోనే మార్క్స్ కోరిన అంతర్జాతీయ విప్లవకారుడు, ధిక్కార స్వరం జాషువా అన్న విశ్వనరుడు చేగువేరా..! అయ్యాడు. కాబట్టే చే ఇవాళ ప్రపంచ యువతకు ఐకాన్ అయ్యాడు. ఆడా మగా అన్న తేడాలేకుండా అందరి గుండెల్లో స్ఫూర్తి నింపుతున్నాడు. చే అంటే ఎవరో తెలియకుండానే ఫ్యాషన్గా స్వీకరించినోడు రేపైనా, ఆ పైనెప్పుడైనా చేగువేరా గురించి తెలుసుకో కుండా వుండలేడు. అలా తెలుసుకున్న నాడు, తెలుసుకున్నవారు ఇక మీదట వారిలా వుండలేరు. అన్యాయాన్ని అణుమాత్రం కూడా సహించలేని గుణం వారిని ఆవహిస్తుంది. వారు అనుక్షణం ప్రశ్నిస్తూ పయనిస్తుంటారు. మోకాళ్ళ మీద కూర్చొని వున్నవారు కూడా అబద్ధంపై, అన్యాయంపై నిటారుగా నిలబడి కలబడతారు. అలా చేసినప్పుడే వారు చేగువేరా మిత్రులవుతారని అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు భాస్కర్,ఎల్లకృష్ణ, మధుకుమార్, రమేష్, గౌరీ ఉదయ్ ,సుభాష్, రాజారమేష్ ,గణేష్, మణి చంద్ర, తేజ.తదితరులు పాల్గొన్నారు

## కౌతాళంలో కూటమి నాయకులు

# ఆధ్వర్యంలో శరవేగంగా సాగుతున్న అభివృద్ధి పనులు





**కౌతాళం,జూన్ 14 ప్రజా జ్యోతి** ఆదివారం రోజున కౌతాళంలో వైయస్సార్ నగర్ మరియు హనుమాన్ నగర్ కేంద్రంగా ప్రజల విన్నపాల మేరకు కూటమిపార్టీ నాయకులు వెంకటపతి రాజు తక్షణమే స్పందించి జెసిబి సాయంతో ముళ్ళకంపలను మరియు చెత్త కుప్పలను తొలగించడం జరిగింది అదేవిధంగా అవసరమైన చోట ఎల్ఈడి విద్యుత్ బల్బులను అమర్చడం జరిగింది. కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని ప్రజలకు కూటమి నాయకులు అల్లూరి వెంకటపతి రాజు తెలిపారు.కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య లక్ష్యం ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమాన్ని అందించడం అని ఎక్కడ కక్షపూరిత రాజకీయా లకు తావు లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్,కౌతాళం టౌన్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజానందు,టిడిపి నాయకులు ముకన్న,గిరి,రమేష్ మరియు తెలుగు యువత నాయకులు గొట్టయ్య,గురు రేవన్న తదితరులు పాల్గొన్నారు.

# అధికమాసంలో కులదేవతకు సామూహిక హారతి





**చాగలమర్రి , జూన్14( ప్రజాజ్యోతి న్యూస్) ;** కడప పట్టణంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో అధికమాసం ఆదివారం సందర్భంగా ఆర్యవైశ్య మహిళలందరూ కులదేవతకు సామూహిక సహస్రనామాలు పఠించి , సామూహికంగా హారతులు ఇచ్చారు.ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యములో అమ్మవారికి విశేష పూజలు జరిపించారు.ఈ కార్యక్రమంలో దేవకి సుధారాణి , శ్రీవల్లి, ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

# గిరిజనులను మోసం చేస్తే ఐటీడీఏ ముట్టడి తప్పదు

## శబరి బెల్ట్ 20 గ్రామాలకు భూమి ప్యాకేజీ, కొత్త విద్యుత్ లైన్ ఇవ్వాలని సీపీఎం డిమాండ్





**కూనవరం, జూన్ 14 (ప్రజాజ్యోతి):** పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రభావిత శబరి బెల్ట్ ప్రాంతంలోని గిరిజనులకు భూమి ప్యాకేజీ, పునరావాస సాయం అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సీపీఎం మండల కమిటీ ఆరోపించింది. కూనవరం మండలం రేపాక గ్రామంలో పోడియం రామారావు అధ్యక్షతన నిర్వహించిన పెద్దార్కూర్ పంచాయతీ సీపీఎం కార్యకర్తల జనరల్ బాడీ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి బాబు బొర్రయ్య మాట్లాడారు. రేపాక, భగవాన్‌పురం సహా శబరి బెల్ట్ పరిధిలోని 20 గ్రామాలకు భూమి ప్యాకేజీ, ఆర్అండ్ఆర్ సాయం ఇప్పటికీ అందలేదని ఆయన తెలిపారు. 2017, 2019 సంవత్సరాల్లో నోటీసులు ఇచ్చిన అధికారులు ఇప్పుడు 45.5 కాంటూర్ లెక్కలు చెబుతూ గిరిజనులను గందరగోళానికి గురిచేస్తున్నారని విమర్శించారు. భూమి ప్యాకేజీ ఇవ్వకపోవడమే కాకుండా రైతు భరోసా, సబ్సిడీ విత్తనాలు నిలిపివేసి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. పోలవరం బ్యాక్ వాటర్ కారణంగా పంట పొలాలు నెలల తరబడి మునిగిపోతుండటంతో గిరిజన రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బాధిత రైతులకు సొసైటీల ద్వారా రుణాలు, సబ్సిడీపై ట్రాక్టర్లు, ఇంజన్లు, డ్రిప్ పరికరాలు అందించాలని డిమాండ్ చేశారు. పునరావాసం చూపకుండానే ఖాళీ చేయించడం సరికాదు పెద్దార్కూర్ గ్రామాన్ని 2027 మార్చి నాటికి ఖాళీ చేయిస్తామని అధికారులు చెబుతున్నారని, అయితే ఇళ్లకు పరిహారం నిర్ణయించకుండా, భూములు ఎక్కడ ఇస్తారో చూపించకుండా తరలింపు ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. గ్రామానికి చెందిన 50 మంది యువతీ యువకులు, 60 గిరిజన కుటుంబాలను ఆర్అండ్ఆర్ జాబితా నుంచి తొలగించారని ఆరోపించారు. గ్రామాన్ని ఒకే యూనిట్‌గా పరిగణించి అందరికీ న్యాయం చేయాలని కోరారు. 20 గ్రామాలకు కొత్త విద్యుత్ లైన్ వేయాలి వరదల సమయంలో రెండు నుంచి మూడు నెలల పాటు విద్యుత్ లేక గిరిజన గ్రామాలు చీకట్లోనే జీవిస్తున్నాయని బాబు బొర్రయ్య అన్నారు. చిన్నారుకూరు నుంచి బొజ్జరాయిగూడెం వరకు ప్రధాన రహదారి వెంట కొత్త విద్యుత్ లైన్ ఏర్పాటు చేసి 20 గ్రామాలకు శాశ్వత పరిష్కారం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను పట్టించుకోకపోతే 20 గ్రామాల ప్రజలతో కలిసి ఐటీడీఏ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో సీపీఎం జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు, మడకం నాగమణి, ఎంపీటీసీ ధర్మల అమ్మాజీ, మండల కమిటీ సభ్యులు తెల్లం తమ్మయ్య, సత్యనారాయణ, శాఖ కార్యదర్శులు మడకం సత్యనారాయణ, తొండ లక్ష్మయ్య, మడకం బుజ్జి, ఎం. జోగయ్య, ధర్మముల లక్ష్మయ్య, మడకం రమేష్, సొందల భూమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సీఎం బ్రేక్‌ఫాస్ట్

కోలాహలంగా మారనున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ మేనేజ్‌మెంట్లు ఇప్పటికే తరగతి గదులను శుభ్రం చేయించి, కొత్త విద్యా సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికేందుకు సర్వం సిద్ధం చేశాయి. ఈ ఏడాది రాష్ట్రంలో దాదాపు 26,000 కు పైగా ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు, అలాగే వేలాది ప్రైవేట్ విద్యాసంస్థలు సోమవారం నుంచి ఒకేసారి తెరుచుకోనున్నాయి. ఈ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు సుమారు 1.10 లక్షల మందికి పైగా ఉపాధ్యాయులు, విద్యా సిబ్బంది తమ విధులకు హాజరు కానున్నారు. జూన్ 12న తెరుచుకోవాల్సిన స్కూళ్లను జూన్ 15కి వాయిదా వేసిన అధికారులు.. ఆ మూడు రోజుల పనిదినాల నష్టాన్ని భర్తీ చేసేందుకు జూలై 11 రెండో శనివారం పాఠశాలలు యథావిధిగా నడపాలని నిర్ణయించారు.

పాఠశాల విద్యాశాఖ రూపొందించిన నూతన అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఈ ఏడాది మొత్తం 227 పనిదినాలు ఉంటాయి. జూలై 31 లోపు ఫార్మేటివ్ అసెస్‌మెంట్ , సెప్టెంబర్ 21 నాటికి , అక్టోబర్ 1 నుంచి 9 వరకు సమ్మేటివ్ అసెస్‌మెంట్ (సా-1) పరీక్షలు జరుగుతాయి.

అక్టోబర్ 10 నుండి 22 వరకు దసరా సెలవులు, డిసెంబర్ 23 నుండి 27 వరకు క్రిస్మస్ (మిషనరీ స్కూళ్లకు) సెలవులు, 2027 జనవరి 13 నుండి 17 వరకు సంక్రాంతి సెలవులు ఉంటాయి. ఈ విద్యా సంవత్సరం 2027 ఏప్రిల్ 23తో ముగుస్తుంది. మరుసటి రోజు నుంచే మళ్లీ వేసవి సెలవులు ఇస్తారు.

**రేపటి నుంచి కొత్త పథకం**

ప్రభుత్వ స్కూళ్లలో చదివే పేద విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా మొదటి రోజే ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌ల పంపిణీ పూర్తి చేయాలని విద్యాశాఖ ఆదేశించింది. దీంతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, హాజరు శాతాన్ని పెంచే లక్ష్యంతో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం, రాగిజావ పంపిణీని కూడా పకడ్బందీగా అమలు చేయనున్నారు. కొత్త క్లాసులు, సరికొత్త పాఠాలతో రేపటి నుంచి ప్రారంభం కానున్న ఈ విద్యా ప్రయాణం కోసం అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని ధర్శించుకున్న బిగ్ బాస్ సీజన్ 7 విన్నర్ పల్లవి ప్రశాంత్




**బ్రహ్మంగారిమఠం - ప్రజా జ్యోతి జూన్ 14** మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని దర్శించుకొనుటకు బిగ్ బాస్ సీజన్ 7 విన్నర్ పల్లవి ప్రశాంత్ ఆదివారం కుటుంబ సమేతంగా రావడంతో మాఠాదిపతి తమ్ముడు అయినటువంటి ధత్తాత్రేయ స్వామి వారికి ప్రత్యేక ఏర్పాట్లు చేసి స్వామి వారిని దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందించడం జరిగింది అనంతరం మాఠాదిపతి అయినటువంటి శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వామి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. వీరి వెంట సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జీ శివకుమార్ వారి తమ్ముడు సురేష్ , సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్, రాహుల్ తదితరులు ఉన్నారు.

# విద్యుత్ కోతలతో అల్లాడుతున్న కంబదూరు ప్రజలు.. పట్టించుకోని అధికారులు!

**లైన్మెన్ లేరు.. హెల్పర్ లేరు.. విద్యుత్ సమస్యలకు నిలయంగా కంబదూరు**

**కంబదూరు జూన్ 14 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** వర్షం వస్తే చాలు మండల కేంద్రం కంబదూరులో విద్యుత్ కోతలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. గాలి, వర్షాల సమయంలో రోజుకు ఎన్నిసార్లు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందో, ఎప్పుడు పునరుద్ధరించబడుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ లేకపోవడంతో పాములు, తేళ్లు వంటి విషజంతువుల భయం ప్రజలను వెంటాడుతోంది. వెలుతురు లేకపోవడంతో వాటిని గుర్తించడం కూడా కష్టమవుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో ఫ్యాన్లు, ఫ్రిజ్‌లు, మిక్సీలు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు దెబ్బతింటున్నాయని వాపోతున్నారు. కంబదూరు మండల కేంద్రానికి శాశ్వత లైన్మెన్, హెల్పర్ లేకపోవడంతో విద్యుత్ సమస్యలు తలెత్తిన ప్రతిసారి అధికారులు ఇబ్బందులు పడాల్సి వస్తోందని ప్రజలు పేర్కొంటున్నారు. మండలంలో ఎక్కడైనా విద్యుత్ లైన్లు దెబ్బతిన్నా, ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలు వచ్చినా వెంటనే స్పందించే సిబ్బంది లేకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మారు స్తోందని చెబుతున్నారు. ఈ విషయమై కంబదూరు మండలానికి ఇన్‌చార్జి ఏఈ గంగాధర్‌ను ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించగా స్పందించలేదు. అనంతరం లైన్ ఇన్‌స్పెక్టర్ జోసెఫ్‌ను వివరణ కోరగా, మండల కేంద్రంలో అధిక లోడ్ కారణంగా ఫ్యూజులు తరచూ తెగిపోతున్నాయని తెలిపారు. వాటి మరమ్మతుల కోసం విద్యుత్ సరఫరాను నిలిపివేసి ఎల్‌సీ (లైన్ క్లియరెన్స్) తీసుకోవాల్సి వస్తోందన్నారు. కంబదూరులో విద్యుత్ లోడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం మరో మూడు నుంచి నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులను భర్తీ చేసి, కంబదూరు ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# 22 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు

**మర్రిగూడెం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనం**



**కూనవరం, జూన్ 14 (ప్రజాజ్యోతి):** కూనవరం మండలం మర్రిగూడెం ఉన్నత పాఠశాలలో చదువుకున్న 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 22 సంవత్సరాల అనంతరం ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ సందర్భంగా విద్యార్థి దశలో జరిగిన మధుర సంఘటనలు, ఉపాధ్యాయుల సేవలు, పాఠశాల అభివృద్ధికి సంబంధించిన అంశాలను పరస్పరం పంచుకున్నారు. ప్రస్తుతం వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను వివరించడంతో పాటు జీవితంలో క్రమశిక్షణ, కృషి, విద్య ప్రాముఖ్యతను గుర్తు చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 2003-04 విద్యా సంవత్సరంలో చదివిన ఈ విద్యార్థులు పదో తరగతిలో శతశాతం ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారని కొనియాడారు. విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని పూర్వ విద్యార్థులు నిర్ణయించారు. కార్యక్రమంలో సాంస్కృతిక ప్రదర్శనలు, జ్ఞాపికల అందజేత, సమూహ ఫొటోలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ముగిసింది.

# వాల్మికులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

**వాల్మీకి యువసేన డిమాండ్**



**హోళగుంద, జూన్ 14,ప్రజా జ్యోతి న్యూస్ -** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దశాబ్దాలుగా వెనుకబడి ఉన్న వాల్మీకి, బోయ తదితర బడుగు, బలహీన వర్గాల పేద బీసీలను తక్షణమే ఎస్టీ ఈజాబితాలో చేర్చాలని కర్నూలు జిల్లా వాల్మీకి యువసేన ప్రధాన కార్యదర్శి దొడ్డి రంగస్వామి డిమాండ్ చేశారు. వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణమే చొరవ చూపాలని ఆయన కోరారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా దృష్టి సారించి, సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆకాంక్షించారు. ఆదివారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఈ క్రింది ముఖ్యమైన అంశాలను పంచుకున్నారు: దశాబ్దాలుగా ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉన్న వాల్మీకి, బోయ తదితర బీసీ వర్గాలకు ఎస్టీ గుర్తింపు లభిస్తేనే వారి జీవితాల్లో నిజమైన వెలుగు వస్తుందని దొడ్డి రంగస్వామి స్పష్టం చేశారు. ఇది కేవలం సాధారణ డిమాండ్ కాదని, లక్షలాది మంది బడుగు బలహీన వర్గాల జీవన్మరణ సమస్య అని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకం: ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంపై పేద వర్గాలకు ఎన్నో ఆశలు, నమ్మకాలు ఉన్నాయని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలోనూ ఈ వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని, ఇప్పుడు కూడా పెద్దమనసుతో ఆలోచించి ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ న్యాయమైన సమస్యను పరిష్కరించడానికి ఏపీ ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి, ఈ ప్రక్రియకు ఉన్న చట్టపరమైన అడ్డంకులను తొలగించేలా రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా ప్రయత్నించాలన్నారు. నిరుపేద వాల్మీకి, బీసీ కుటుంబాల విద్యా, ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ డిమాండ్‌పై సానుకూలంగా స్పందించి, త్వరలోనే అసెంబ్లీలో తీర్మానం చేయడం లేదా తగిన ఇతర చర్యలు చేపట్టడం ద్వారా వాల్మీకి యువతకు న్యాయం చేయాలని వాల్మీకి యువసేన ప్రధాన కార్యదర్శి దొడ్డి రంగస్వామి డిమాండ్ చేశారు.

# డోన్‌లో జర్నలిస్టుల ఐక్యతకు పిలుపు(ఐకమత్యమే మహాబలం)

**డోన్ (ప్రజాజ్యోతి న్యూస్) జూన్14** విలేకరులపై దాడులను తీవ్రంగా ఖండించిన జేఎచ్‌పీఎస్,(జర్నలిస్టుల హక్కుల పోరాట సమితి) డోన్ ప్రాంత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆదివారం ఉదయం పెన్షనర్ల అసోసియేషన్ భవనంలో జర్నలిస్టుల సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగామాట్లాడుతూ మంత్రాలయంలో ఇటీవల విలేకరిపై జరిగిన దాడి ఘటనను జర్నలిస్టు హక్కుల పోరాట సమితి (జేఎచ్‌పీఎస్) తీవ్రంగా ఖండించింది.

సమావేశంలో పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో జర్నలిస్టులపై అక్రమ కేసులు నమోదు చేయడం, విధి నిర్వహణలో అడ్డంకులు సృష్టించడం, భౌతిక దాడులకు పాల్పడడం వంటి సంఘటనలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ముఖ్య పాత్ర పోషిస్తున్న మీడియాపై ఇలాంటి దాడులు సమాజానికి మంచిది కాదని పేర్కొన్నారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు జేఎచ్‌పీఎస్ సిద్ధంగా ఉందని,జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం సంస్థ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ పోరాటానికి ప్రతి జర్నలిస్టు ఐక్యంగా నిలిచి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జర్నలిస్టులకు రావలసిన ప్రభుత్వ పథకాలు, జర్నలిస్టుల పిల్లలకు స్కూల్లో పరంగా, ఆరోగ్యపరంగా, జర్నలిస్టులకు బీమా ఇన్సూరెన్స్, ఇవ్వాలని తగు సూచనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నాగరాజు, సాక్షి విజ్జి,అక్షర డోన్ డివిజన్ ఇన్‌చార్జి శివరామయ్య ఆచారి, విశాలాంధ్ర విలేఖరిసుధాకర్, జయకర్, విజయ్, ప్రజా జ్యోతి డోన్ ఇన్చార్జి కే శ్రీనివాసులు, యాగంటి, వెంకటాపురం ప్రసాద్ మోహన్ రంగన్న గౌడ్, విక్రమ్, రజాక్, రంగారెడ్డి, తారక్, భారత్ టుడే మధు,గిరి, రాజు మధు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## పునర్జాగృత కాంగ్రెస్సే ప్రతిపక్ష బలం

భారతీయ సినిమా చరిత్రలో సీక్వెల్స్ అరుదుగా విజయం సాధించాయి. ప్రేక్షకులు సాధారణంగా ఒరిజినల్ హిట్ సినిమాను చూస్తారు, ఆదరిస్తారు. సీక్వెల్ చూడవచ్చేటప్పటికి కొత్తదనం తగ్గిపోతుంది. కథ నిస్సారమైనదిగా అనిపిస్తుంది. ప్రారంభ సినిమాలో పులకింపజేసిన అనుభూతి అంతగా పునరావృతమవదు. ఇటీవల బాక్సాఫీసు రికార్డులు బద్దలు కొట్టిన 'ధురంధర్' అందుకొక మినహాయింపే అయినా చాలా సీక్వెల్స్ మొదటి హిట్ సినిమా మ్యాజిక్‌ను పునః సృష్టించడంలో విఫలమవుతున్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికలలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీని ఆశ్చర్యకరంగా సవాల్ చేసిన ఇండియా కూటమి.. 2029 సార్వత్రిక ఎన్నికలలోనూ అటువంటి పోటీని సమర్థంగా ఇవ్వగలదా? ఇవ్వగలదనే నమ్మకాన్ని ఇండియా కూటమి 2.0 ఏమాత్రం ఇవ్వలేకపోతోంది. దానికి బదులుగా అంతర్గత నిర్మాణాత్మక ప్రక్షాళనతో దేశ పురాతన రాజకీయ పక్షమైన కాంగ్రెస్‌ను పునశ్శక్తిమంతం చేయవలసిన అవసరమున్నదని చాలామంది భావిస్తున్నారు. మరి గత రెండు సంవత్సరాలలో యమునా నదిలో చాలా నీరు ప్రవహించింది. ప్రధాన రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పలు పరాజయాలను మూటగట్టుకున్నది. ఇండియా కూటమికి వెన్నెముకగా నిలిచిన వివిధ ప్రాంతీయ పార్టీలు గణనీయంగా బలహీనపడ్డాయి. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయిన తృణమూల్ కాంగ్రెస్ అంతర్గత తిరుగుబాట్లతో కుదేలయిపోతోంది. మహారాష్ట్రలో శివసేన (యూబీటీ), ఎన్సీపీ (శరద్ పవార్) చీలిపోయాయి. ఢిల్లీలో అధికారాన్ని కోల్పోయిన ఆమ్ ఆద్మీ పార్టీ తన ప్రాసంగికతను నిలుపుకునేందుకు నానా ప్రయాసలు పడుతోంది. ఇంకా ఇతర రాష్ట్రాలలోని ప్రతిపక్షాలు అధికారం కోసం ఎంతగా పోరాడుతున్నాయో మనుగడను కాపాడుకునేందుకు అంతగా ప్రాకులాడుతున్నాయి. ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు ఇటీవల న్యూఢిల్లీలో సమావేశమై తమ భావి కార్యాచరణ గురించి సమాలోచనలు జరిపాయి. ఉమ్మడి లక్ష్యం, దార్శనికతతో కంటే 2029 లోక్‌సభ ఎన్నికల అనంతరం నరేంద్రమోదీ తిరిగి అధికారానికి రాకుండా నిలువరించాలనే ప్రగాఢ ఆకాంక్షతో మళ్లీ కలగలసిన రాజకీయ శక్తుల సంకీర్ణంగా ఇండియా కూటమి కనిపిస్తోంది. సమస్యేమిటంటే రాజకీయాలు ఎంతగా అంకగణిత వ్యవహారాలో (ఓట్ల వాటా, సీట్ల సంఖ్య తదితరాలు) అంతగా ప్రజలను సమ్మోహనపరిచే సామర్థ్యం, భావోద్వేగ సంబంధాలతో ముడివడి ఉన్న విషయాలు. సమావేశాలు, సంప్రతింపులతో ఎన్నికల పొత్తులు కుదుర్చుకోవచ్చు. అయితే ఆ పొత్తులలో అవకాశవాదం ఎంతగా ఉన్నదో ఓటర్లు ఇట్టే గ్రహించగలరు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తృణమూల్ కాంగ్రెస్ పాలన అవినీతిమయమని, బీజేపీతో చాటుమాటు ఒప్పందాలు కుదుర్చుకున్నదని రాహుల్‌గాంధీ ఆరోపించారు. మరి ఇప్పుడు తృణమూల్, కాంగ్రెస్ నాయకులు ఒకే వేదిక మీద కనిపిస్తున్నారు! కాంగ్రెస్‌కు విరుద్ధంగా ప్రజలకు బీజేపీ ఒక స్పష్టతనిస్తోంది. ఆ పార్టీ భావజాలంతో మీరు ఏకీభవించకపోవచ్చు, దాని పద్ధతులను మీరు వ్యతిరేకించవచ్చు. అయితే ఆ పార్టీకి నేతృత్వం వహిస్తున్నది ఎవరో ఓటర్లకు తెలుసు, ఆ పార్టీ ఏ లక్ష్యాల కోసం పనిస్తుందో బాగా తెలుసు, అధికారం ఎవరి చేతుల్లో ఉందో కూడా మరీ తెలుసు. వర్తమాన భారత రాజకీయాలలో బీజేపీ ప్రాబల్యం కేవలం నరేంద్ర మోదీకి లభిస్తున్న విశేష ప్రజాదరణ ఫలితం కాదు. ప్రతిపక్షం తరచూ చీలికలు పీలికలై పోతుండడం కూడా అందుకొక కారణం. సదా అంతర్గత జగడాలతో, అనిశ్చిత నాయకత్వాన్ని అందిస్తున్న ప్రతిపక్షం వైపు ఓటర్లు ఎందుకు మొగ్గుచూపుతారు? ఈ వాస్తవం దృష్ట్యా ప్రతిపక్షం తన విధానాలు, తీరుతెన్నులను మౌలికంగా మార్చుకోవల్సిన అవసరం ఉన్నది. ప్రతిపక్షాలు ఎదుర్కొంటున్న సవాలు బహుశా ఇండియా కూటమిని పునరుద్ధరించడం కాకుండా మరింత పాత రాజకీయ శక్తి అయిన కాంగ్రెస్ వ్యవస్థను పునరుజ్జీవింప జేయడమేనని చెప్పవచ్చు. ఇది వర్తమాన రాజకీయ కర్తవ్యం. అదలా ఉంచితే భారత రాజకీయాలకు సంబంధించిన బాగా ఆసక్తికరమైన విశేషం ఈనాటి ప్రాంతీయ పార్టీలలో అనేకం కాంగ్రెస్ విశ్వం నుంచి ప్రభవించినవి కావడమే. మమతా బెనర్జీ పార్టీ తృణమూల్ కాంగ్రెస్, శరద్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ మూలాలు కాంగ్రెస్‌లోనే ఉన్నాయి. ఆ ప్రాంతీయ పార్టీలన్నీ కాంగ్రెస్ చీలిక వర్గాలు. నాయకత్వ వివాదాలు, రాజకీయ ఆకాంక్షలు, ప్రాంతీయ రాజకీయాల ఒత్తిళ్ల కారణంగా ఆయా ప్రాంతీయ పార్టీల నాయకులు కాంగ్రెస్‌తో తెగతెంపులు చేసుకుని స్వంత పార్టీలను నెలకొలుపుకున్నవారే. అయితే విశాల దృష్టితో చూస్తే వారందరూ ఒకే భావజాల ఆవరణంలో ఉన్నవారే, సందేహం లేదు. ఈ పార్టీలన్నీ తమ నామధేయాలు, రాజకీయ అస్తిత్వాల్లో కాంగ్రెస్ ముద్రను ఎందుకు కొనసాగిస్తున్నాయి? ఇందుకు ఒక కారణమున్నది: అవన్నీ కాంగ్రెస్ గర్భాశయం నుంచి పుట్టినవే. గత నాలుగు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ కుటుంబం వివిధ ప్రాంతీయ పార్టీలుగా చీలిపోయింది. ఆ క్రమంలో బీజేపీ వ్యతిరేక ఓటు చెల్లాచెదురైపోయింది, విభజితమైపోయింది. మరో బలహీన బీజేపీ వ్యతిరేక కూటమిని నిర్మించడానికి బదులు కాంగ్రెస్ చీలిక వర్గాలను పునరేకీకరించే అవకాశాలను ఎందుకు అన్వేషించకూడదు? ఒక విలీనం లేదా కనీసం పరస్పర అవగాహనతో ఒక వ్యవస్థీకృత రాజకీయశక్తిగా ఏర్పడడం కాంగ్రెస్‌ను పునశ్శక్తిమంతం చేస్తుంది. ఎన్నికలకు కొన్ని నెలల ముందు నానా పార్టీలతో కట్టే కూటమి కంటే పునరుజ్జీవిత కాంగ్రెస్ చాలా మేలు కాదా? ఇదే జరిగితే ప్రతిపక్షాలకు కాంగ్రెస్ ఒక ప్రధాన కేంద్రంగా ప్రభవిస్తుంది. చిన్న చిన్న పార్టీలతో ప్రభావశీలంగా సంప్రతింపులు జరిపేందుకు కాంగ్రెస్‌కు వెసులుబాటు లభిస్తుంది. అటువంటి ఆలోచన నేడు అవాస్తవికమైనదిగా కన్పించవచ్చు. అయితే రాజకీయాలలో అనూహ్య సంభవాలు ఒక సాధారణ సత్యం. గతంలో ఏం జరిగినా, ఇప్పుడు కాంగ్రెస్ కుటుంబం ఇంకా చీలిపోవడాన్ని ఎందుకు అనుమతించాలి? ఏకీకృత కాంగ్రెస్ ఆలోచన సఫలమవ్వాలంటే, తొలుత కాంగ్రెస్ ఆలోచనలు, ఆచరణల్లో మార్పులు రావల్సిన అవసరమున్నది. ప్రాంతీయ పార్టీలు తిరిగి కాంగ్రెస్ ఛత్రం కిందకు రావాలంటే వాటితో అధికారాన్ని, నాయకత్వాన్ని పంచుకోవడానికి కాంగ్రెస్ అంగీకరించాలి. అయితే ఈ విషయంలో బాధ్యత పూర్తిగా కాంగ్రెస్‌కు మాత్రమే ఉన్నదని భావించడం సరికాదు. ప్రాంతీయ పార్టీల అధినేతలు తమ వ్యక్తిగత అహాలను పక్కన పెట్టి కుటుంబ ఆసక్తులు, స్వల్పకాలిక ప్రయోజనాలకు అతీతంగా ఆలోచించాల్సిన అవసరమున్నది. అన్ని ప్రాంతీయ పక్షాలూ తమ వైయక్తిక ఆకాంక్షలను విశాల జాతీయ రాజకీయ లక్ష్యాలకు లోబరిచినప్పుడు మాత్రమే శక్తిమంతమైన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవిస్తుంది. అప్పుడు మాత్రమే ప్రతిపక్షం.. బీజేపీ వ్యతిరేక శక్తుల సమాహారం స్థాయి నుంచి ఒక సువ్యవస్థిత రాజకీయ ప్రత్యామ్నాయంగా రూపొందగలదు. ఇది మనలను రాహుల్‌గాంధీ వద్దకు తీసుకువస్తుంది. బీజేపీకి ప్రధాన భావజాల సవాల్‌దారుగా రాహుల్ ప్రజల దృష్టిలో ఉన్నారు. గత పది సంవత్సరాలకు పైగా నిరంతర రాజకీయ దాడులను దీటుగా ఎదుర్కొని నిలబడిన రాహుల్ ప్రతిపక్షానికి ఒక పదునైన సైద్ధాంతిక బలాన్ని సమకూర్చడంలో సఫలమయ్యారు. అయితే బీజేపీ వ్యతిరేక భావజాల శక్తిగా ఉండడమే సరిపోదు. ఎందుకని? ఒక వ్యక్తి కేంద్రంగా కాంగ్రెస్‌ను పునర్నిర్మించలేము. కాంగ్రెస్‌కు ఇప్పుడు అనుభవజ్ఞులైన ప్రాంతీయ నాయకులు, యువ నేతలు, సంస్థాగత సామర్థ్యం, విభిన్న రాజకీయ పక్షాలతో సర్దుకుపోయేందుకు మరింత సుముఖత చూపే విశాల వైఖరి చాలా అవసరం. మరీ ముఖ్యంగా అందరినీ కలుపుకుపోగల రాజకీయపక్షంగా వ్యవహరించడంలో తన స్వతస్సిద్ధ సామర్థ్యాన్ని మళ్లీ చూపాలి. 2024 సార్వత్రిక ఎన్నికలలో ప్రతిపక్షాలు ఒక పెద్ద తప్పు చేశాయి. తమ తరఫున ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరో స్పష్టంగా ప్రకటించకపోవడమే ఆ ఘోర తప్పిదం. ఒక విశ్వసనీయ ఉమ్మడి నాయకత్వ నిర్మాణాన్ని సృష్టించడంలో వైఫల్యానికి అదొక తార్కాణం. ఇటీవలి భారత రాజకీయాలలో ఒక గొప్ప సంభావ్యతగా మిగిలిపోయిన నేత నితీశ్ కుమార్. ఆయన రాజకీయ ప్రస్థానం 'ఒకవేళ అలా జరిగి ఉంటే' అన్న ఆసక్తికరమైన ప్రశ్నగా మిగిలిపోయింది. ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు తమ ఆకాంక్షలను పక్కన పెట్టి నితీశ్‌ను కూటమి కన్వీనర్‌గా ప్రకటించి, ఆయన నాయకత్వానికి సాధికారత కల్పించి ఉంటే అద్భుతం జరిగి ఉండేది కాదూ? చరిత్ర చాలా అరుదుగా మాత్రమే రెండో అవకాశాన్ని కల్పిస్తుంది. 2029 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా

# అధికమాసంలో కులదేవతకు సామూహిక హారతి





**చాగలమర్రి , జూన్14(ప్రజాజ్యోతి న్యూస్) ;** మండల కేంద్రమైన చాగలమర్రిలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో అధికమాసం ఆదివారం సందర్భంగా ఆర్యవైశ్యమ మహిళలందరూ కులదేవతకు సామూహిక సహస్రనామాలు పఠించి , సామూహికంగా హారతులు ఇచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు పుల్లేటికుర్తి రాధాకృష్ణ ఆధ్వర్యములో అమ్మవారికి విశేష పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో తొమ్మండ్రు సుభాషిణి బచ్చు సువర్ణ కూరపాటి సునితాలక్ష్మి , మిట్టా అనిత మాలేపాటి ప్రసన్నలక్ష్మి యల్లంపల్లె భాగ్యలక్ష్మి యల్లంపల్లె వెంకటలక్ష్మీ , తొమ్మండ్రు భవాని పలు మహిళలు పాల్గొన్నారు.

# ఉరుకుంద శ్రీ లక్ష్మి నరసింహ (ఈరన్న) స్వామి సన్నిధిలో తెదేపా నేత పాలకుర్తి తిక్కారెడ్డి




**పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అధికారులు, పూజారులు**

**కౌతాళం జూన్ 14 ప్రజా జ్యోతి** మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం ఉరుకుంద గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ (ఈరన్న) స్వామి సన్నిధిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పాలకుర్తి తిక్కారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు వారికి దేవాలయం అధికారులు పూజారులు ఘనంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా పూలమాలతో సన్మానించి ప్రసాదం అందజేసి ఆశీర్వదించారు అనంతరం పాలకుర్తి తిక్కారెడ్డి రైతులు, ప్రజలు సంతోషంగా ఉండాలని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు,యువనేత రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు గారుకి మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయం మాజీ చైర్మన్లు చెన్నబసప్ప ధని, బాపురం శివమోహను రెడ్డి, కోట్రేష్ గౌడ్, మాధవరం అమర్నాథ్ రెడ్డి, క్రిష్ణా మోహన్ రెడ్డి, భరత్వాజ్ శెట్టి, రమేష్ గౌడ్,కురుగోడు,విరేష్, మంజునాథ్, సోము శేఖర్ చౌదరి, సిద్ధు, అబ్దుల్ రెహ్మాన్,ఉమేష్ గౌడ్,రవి,శివప్ప గౌడ్, కావాలి ఈరప్ప, చిన్న భూంపల్లి నరసింహులు,సాతునూరు ఉలిగయ్య,బెళగల్ రామయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వానికి నిదర్శనంగా సీఆర్‌పీఎఫ్ రక్తదాన మహోత్సవం

### ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా 65 మంది జవాన్ల స్వచ్ఛంద రక్తదానం

### రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని డీఐజీ రాజేష్ పాండే పిలుపు

### రక్తదాతలకు ప్రశంసాపత్రాల ప్రదానం

**ఎటపాక, జూన్ 14 (ప్రజాజ్యోతి):** "మానవత్వపు ఒక చుక్క.. రక్తదానం చేయండి, ప్రాణాలను రక్షించండి" అనే నినాదంతో పోలవరం జిల్లా ఎటపాక మరియు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని కొంటాలో గల 212 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ ప్రధాన కార్యాలయంలో ఆదివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఫోర్స్ హెడ్ క్వార్టర్స్ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది రక్తదాన ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేశారు. రేంజ్ కొంటా ఆపరేషన్స్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజేష్ పాండే మార్గదర్శకత్వంలో, 217 బెటాలియన్ కమాండెంట్ విజయ్ శంకర్ నాయకత్వంలో 212, 217, 218 బెటాలియన్లు మరియు రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించాయి. ఈ శిబిరంలో సుమారు 65 మంది అధికారులు, జవాన్లు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. వీరిలో 212 బెటాలియన్‌కు చెందిన 17 మంది జవాన్లు ఉండటం విశేషం. ఈ సందర్భంగా డీఐజీ రాజేష్ పాండే మాట్లాడుతూ, "మనం ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు మరొకరి జీవితాన్ని నిలబెడుతుంది. స్వచ్ఛంద రక్తదానం పట్ల సమాజంలో మరింత అవగాహన పెరగాలి. అవసరమైన వారికి ఎటువంటి స్వార్థం లేకుండా సహాయం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు. డీఐజీ రాజేష్ పాండే రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం రక్తదానం చేసిన జవాన్లను అభినందించి, రెడ్ క్రాస్ సొసైటీ తరఫున ధృవీకరణ పత్రాలను అందజేశారు. శిబిరానికి హాజరైన వారికి అల్పాహార వసతి కూడా కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బినోద్ కుమార్ టోపో, అరవింద్ కుమార్, వీరేంద్ర కుమార్, దినేష్ కుమార్, నీం సింగ్ మీణా, గౌరవ్ శర్మ తదితర సీఆం పీఎఫ్ అధికారులు, జవాన్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ం క్తదానం ద్వారా మానవత్వాన్ని చాటిన సీఆర్‌పీఎఫ్ సిబ్బందిని పలువురు అభినందించారు.







# నదుల అనుసంధానం... తెలంగాణ హక్కులకు విఘాతం

నదుల అనుసంధానమనే ముసుగులో కేంద్రం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఏకపక్ష విధానాలు గోదావరి, కృష్ణా జలాలలో తెలంగాణకు ఉన్న న్యాయబద్ధమైన వాటాను దెబ్బతీసే ప్రమాదాన్ని సృష్టిస్తున్నాయి. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుతూ గట్టిగా కొట్లాడాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతారహిత వైఖరి అవలంబించడం విచారకరం. తెలంగాణ నీటి హక్కుల పరిరక్షణలో అలసత్వం ప్రదర్శిస్తే, అది చారిత్రక తప్పిదంగా మిగిలిపోతుంది. తెలంగాణ ప్రాంతానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న జల ద్రోహాన్ని భవిష్యత్ తరాలు క్షమించవు.

గోదావరి నుంచి ఏకంగా 200 టీఎంసీల నీటిని తరలించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుగా గోదావరి--బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదిస్తే దీన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకించింది. 80 టీఎంసీల గోదావరి జలాలను కృష్ణా పరీవాహక ప్రాంతానికి మళ్లిస్తే జల వివాదాల ట్రైబ్యునల్ (+ఔఖ) అవార్డు ప్రకారం తెలంగాణకు 45 టీఎంసీల మేర అదనపు నీటి హక్కులు సంక్రమిస్తాయని స్పష్టం చేస్తూ పోరాటం సాగించింది. బీఆర్ఎస్ నిరంతర ఒత్తిడితో బనకచర్ల ప్రాజెక్టు పేరును మార్చి 'నల్లమల సాగర్'గా ప్రకటించినా, అసలు ఉద్దేశంలో మార్పు రాలేదు. ఈసారి కృష్ణానదిలో కలపకుండా గోదావరి జలాలను నేరుగా నల్లమల సాగర్‌కు తరలించే ప్రయత్నం చేశారు. గోదావరిలో 'మిగులు జలాలు' ఉన్నాయనే వాదననే ప్రశ్నిస్తూ, ప్రాజెక్టు నిర్మాణంపై బీఆర్ఎస్ నిలదీసింది. నికర జలాల కేటాయింపులు లేకుండా బనకచర్ల--నల్లమల సాగర్ ప్రతిపాదనలు ముందుకు సాగకపోవడంతో, ఇప్పుడు అదే లక్ష్యాన్ని 'గోదావరి--కావేరి నదుల అనుసంధానం' అనే కొత్త ముసుగులో అమలు చేయాలనే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి.

నదుల అనుసంధానం అంశంపై జరిగిన అనేక చీఔణూ సమావేశాల్లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తరఫున ఇరిగేషన్ మంత్రిగా నేను పాల్గొన్నాను. కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ తరఫున అభిప్రాయాలు, అభ్యంతరాలను తెలియజేశాం. గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ తెలంగాణకు కేటాయించిన 968 టీఎంసీల వినియోగానికి సంబంధించిన ప్రాజెక్టులకు పూర్తి స్థాయి అనుమతులు, అమలు జరిగాకే నదుల అనుసంధానం గురించి చర్చించాలని స్పష్టంగా చెప్పాం. అంతేకాదు, నదుల అనుసంధానం ద్వారా తరలించే జలాల్లో కనీసం 50శాతం వాటా తెలంగాణకు ఇవ్వాల్సిందేనని పట్టుబట్టాం. అలాగే ఈ అనుసంధాన ప్రక్రియను తెలంగాణలోని ఇచ్చంపల్లి లేదా సమ్మక్క సాగర్ నుంచి నాగార్జునసాగర్ వరకు చేపట్టాలని గట్టిగా వాదించాం. నదుల అనుసంధానం ఫలాలు తెలంగాణ ప్రాంతానికి దక్కాలని పోరాడినం. గత ప్రతిపాదనల్లో సమ్మక్క సాగర్ లేదా ఇచ్చంపల్లి నుంచి నదుల అనుసంధానం చేపట్టాల్సి ఉండగా, ఇప్పుడు తెలంగాణను పూర్తిగా పక్కనపెట్టి పోలవరం--నల్లమల సాగర్--గ్రాండ్ ఆనికట్ మార్గాన్ని ప్రతిపాదించారు.

# కాంట్రాక్టు కార్మికులను విద్యుత్ సంస్థల్లో విలీనం చేసుకోవాలి

**విద్యుత్ ఉద్యోగులకు పి ఆర్ సి వెంటనే ప్రకటించాలి.**

**పెండింగ్ లో ఉన్న 3 డి .ఏ లను విడుదల చేయాలి .**

**ఏపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ డిమాండ్**




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 14 (ప్రజాజ్యోతి)** విద్యుత్ ఉద్యోగుల వేతన సవరణ కొరకు కార్మిక సంఘాలతో చర్చించడానికి విద్యుత్ యాజమాన్యాలు వెంటనే వేతన సవరణ సంప్రదింపుల కమిటీని నియమించాలని , విద్యుత్ రంగములో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని ఏపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ వి .సుబ్బి రెడ్డి, ఎస్పీడీసీఎల్ స్ట్రగుల్ కమిటీ నాయకులు బి ఎన్ నాగ సుబ్బయ్య , నాయబ్ రసూల్ డిమాండ్ చేసారు. కడప లోని విద్యుత్ భవన్ ఆవరణములో ఏర్పాటు చేసిన పత్రికల విలేఖరుల సమావేశములో వారు మాట్లాడుతూవిద్యుత్ ఉద్యోగుల వేతన సవరణ ఒప్పంద గడువు గత మార్చి తో ముగిసిన నూతన వేతన కొరకు ఇప్పటివరకు కనీసం సంప్రదింపుల కమిటీ ని విద్యుత్ యాజమాన్యాలు నియమించకుండా ఉండడం శోచనీయమని అన్నారు .ఇప్పటికే విద్యుత్ ఉద్యోగులకు 3 డి .ఏ లు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే వాటిని ప్రకటించాలని కోరారు .అలాగే కాంట్రాక్ట్ కార్మికులను తెలంగాణా తరహాలో సంస్థలో విలీనం చేసి 43 వేలు కనీస వేతనంఇవ్వాలని, వారిని రెగ్యులర్ చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల జీవితాల్లో మార్పు లేదన్నారు .కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నరని వారిని సంస్థలో విలీనము చేశుకుని యాజమాన్యమే నేరుగా వేతనాలు ఇవ్వాలని అనేక సంవత్సరాలు పోరాటం చేస్తున్నామని అయినా ప్రభుత్వము , యాజమాన్యం స్పందించడం లేదన్నారు .థర్డ్ పార్టీ విధానము తొలగించి డైరెక్ట్ గా వేతనం కార్మికులకు ఇవ్వడము వలన యజమాన్యముకు కోట్లాది రూపాయలు ఆదా అవుతుందని కార్మికులకు మేలు జరుగుతుందని విశదీకరించి చెప్పిన ఫలితము లేదన్నానారు .తెలంగాణ ప్రభుత్వము థర్డ్ పార్టీ విధానము తొలగించి డైరెక్ట్ గా కార్మికులకు వేతనం ఇస్తున్నదని అదే ఏపీ లో అమలుచేయాలన్నారు .అక్కడ లేని ఇబ్బందులు ఇక్కడ ఎందుకు వస్తాయని ప్రశ్నించారు .యువ గళం పాదయాత్ర ఇచ్చిన హామీ ని నారా లోకేష్ నిలబెట్టుకోవాలని విద్యుత్ కార్మికుల న్యాయం చేయాలన్నారు. ఈ సందర్భముగా అయన మాట్లాడుతూ ఈ ఏడాది ఎపి జెన్ కో రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి సాధించిందని , అలాగే ప్రజలకు ఎటువంటి ఆటంకములేకుండా విద్యుత్ సరఫరా సాగడానికి ఉద్యోగులు కార్మికులు రాత్రియంబవళ్ళు కృషి చేస్తున్నారని అన్నారు .ప్రభుత్వము కూడా ఉద్యోగుల కార్మికుల కృషితోనే విద్యుత్ నష్టాలు తగ్గాయని మెరుగైన విద్యుత్ సేవలు ప్రజలకు అందించడంలో సిబ్బంది ని అభినందిస్తూమని అంటూ వారి సమస్యములు పరిస్కహరించపోవడం అన్యాయమన్నారు .అభినందనలు పొగడ్తలతోనే కార్మికుల కష్టాలు తీరవని వారి డిమాండ్స్ పరిస్కహరించినప్పుడే మరింత కష్టపడతారని గ్రహించాలన్నారు. అందులో భాగముగా పై డిమాండ్స్ సాధన కోసం దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు . మొదటి దశలో జూన్, జూలై నెలల్లో ఎపి ట్రాన్స్ కో ఎస్.ఇ, జిల్లా కలెక్టర్ ఆఫీసుల వద్ద ధర్నాలు చేసి వినతిపత్రాలు ఇవ్వాలని ఆగస్టు నెలలో డిస్కోమ్ ప్రధాన కార్యాలయాల వద్ద ఆందోళనలు చేయాలనీ నిర్ణయించినట్లు తెలిపారు . అప్పటికి విద్యుత్ సంస్థల యాజమాన్యాలు స్పందించకపోతే ఆగష్టు లో చలో విజయవాడ కార్యక్రమము చెప్పడమని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె .శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల ఆందోళనకు పూర్తి మద్దతు తెలుపుతున్నది అన్నారు .కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం జోక్యం చేశుకుని కార్మికులకు న్యాయము చేయాలనీ అన్నారు. ఎపి జెన్ కో స్ట్రగుల్ కమిటీ నాయకులూ గంగయ్య మాట్లాడుతూ ఎపి జెన్ కో లో కాంట్రాక్టు కార్మికులకు స్కిల్ల్ హై స్కిల్డ్ గా గ్రేడ్ చేంజ్ చేయాలనీ కోరారు .అలాగే కాంట్రాక్టు కార్మికులకు చెల్లించే వేతనాల్లో ఉన్న వేతన వ్యత్యాసాన్ని సవరించాలని కోరారు. జిల్లా స్ట్రగుల్ కమిటీ నాయకులూ , సురేంద్ర బాబు మాట్లాడుతూ 2019 జె ఎల్ యం లకు ఏ ఎల్ యం గా పదోన్నతి కల్పించాలని అలాగే ఓల్డ్ పెన్షన్ సౌకర్యము కల్పించాలని కోరారు. విద్యుత్ ఉద్యోగులకు నగదు రహిత వైద్య సౌకర్యం కల్పించాలని కోటి రూపాయల భీమా సౌకర్యము కావాలన్నారు. ఈ సమావేశములో నాయకులు నాగ మల్లయ్య, రామ మోహన్, సుధాకర్ రెడ్డి, గంగయ్య లు పాల్గొన్నారు.

# మెలియాపుట్టి మండల కేంద్రంలో గల చింతలగాదిశీ గారి చెరువు ఆయకట్టు కాలువ పనులు ప్రారంభం







**మెలియాపుట్టి (ప్రతినిధి): పి రవికుమార్ రెడ్డి ప్రజా జ్యోతి జూన్ 14 :** శాసనసభ్యులు మామిడి గోవిందరావు ప్రతిపాదనలతో మన రాష్ట్ర ప్రభుత్వం రానున్న ఖరీఫ్ సీజన్ లో రైతులకు వ్యవసాయ పనుల నిమిత్తం పంటలు పండించుకోవడానికి వీలుగా అవసరమైన సాగునీటి కోసం 4 లక్షల రూపాయల నిధులతో మెలియాపుట్టి మండల కేంద్రంలో గల చింతల గాధింగారి చెరువు ఆయకట్టు పరిధిలో గల దేశ బట్టి కాలువలో జంగిల్ క్లియరెన్స్, మరియు మట్టి పనులను నీటి సంఘం అధ్యక్షురాలు అనపాన. రాజరత్నం, ఆధ్వర్యంలో నేడు పనులను ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రీకాకుళం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ (కార్యనిర్వాహణ కార్యదర్శి) అనపాన. రాజశేఖర్ రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు మరియు రైతులు నక్కల సీతయ్య రెడ్డి, దుక్క శంకర్ రెడ్డి, బోనుమన్మధరావు, కాళ్ళ కృష్ణారావు, గాలి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఎటపాకలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన సదస్సులు





**మహిళల హక్కులను గౌరవించి, సమానత్వాన్ని పాటించాలి: పోలవరం జిల్లా మహిళా స్టేషన్ సిఐ ఎం. కన్నపరాజు**

**గంజాయి రహిత సమాజం కోసం యువత సహకరించాలి: ఎటపాక సిఐ వి. కృష్ణ**

**సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు**

**ఎటపాక, జూన్ 14 (ప్రజాజ్యోతి):** సమాజంలో మహిళల రక్షణ, హక్కుల సాధనతో పాటు ప్రస్తుత కాలంలో విపరీతంగా పెరుగుతున్న సైబర్ నేరాలు, వ్యసనాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులు పిలుపునిచ్చారు. ఆదివారం ఎటపాక మండలంలోని శ్రీరామ్ నగర్ కాలనీ, చింతలగూడెం గ్రామాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వేర్వేరుగా అవగాహన సదస్సులు నిర్వహించారు.

**ఆన్‌లైన్ మోసాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి: సిఐ ఎం. కన్నపరాజు**

ఎటపాక మండలం శ్రీరామ్ నగర్ కాలనీలో పోలవరం జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ సిఐ ఎం. కన్నపరాజు తన సిబ్బందితో కలిసి మహిళా భద్రత, సైబర్ క్రైమ్‌లపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ కన్నపరాజు మాట్లాడుతూ... సమాజంలో మహిళల హక్కులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, స్త్రీ–పురుష సమానత్వాన్ని పాటించినప్పుడే సమాజంలో మార్పు వస్తుందని స్పష్టం చేశారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం, పోలీస్ శాఖ అనేక చట్టాలను తీసుకువచ్చిందని గుర్తుచేశారు. సాంకేతికతను ఆసరాగా చేసుకుని మహిళలను వేధించే సైబర్ నేరగాళ్ల పట్ల, ఆన్‌లైన్ మోసాల పట్ల మహిళలు, యువతులు అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న సమస్య వచ్చినా భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని ఆయన భరోసా ఇచ్చారు.

**మత్తు పదార్థాలకు, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలి: సిఐ వి. కృష్ణ**

మండలంలోని చింతలగూడెం గ్రామంలో ఎటపాక సర్కిల్ ఇన్ స్పెక్టర్ వి. కృష్ణ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్, గంజాయి నిర్మూలన, రహదారి భద్రత మరియు మహిళా రక్షణపై అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సదస్సులో సిఐ కృష్ణ మాట్లాడుతూ... యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న గంజాయి వంటి మత్తుపదార్థాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని, గంజాయి విక్రయించినా, సేవించినా చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే రహదారి నిబంధనలు పాటించకపోవడం వల్లే అనేక కుటుంబాల్లో రోడ్డు ప్రమాదాలు విషాదాన్ని నింపుతున్నాయని, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. గుర్తుతెలియని లింకులను క్లిక్ చేసి సైబర్ మోసగాళ్ల ట్రాప్‌లో పడవద్దన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నిర్మూలనకు ప్రజలు పోలీసులకు సహకరించాలని సిఐ కోరారు. ఈ రెండు కార్యక్రమాల్లో పోలీస్ సిబ్బంది, స్థానిక మహిళలు, యువకులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెగిపడిన కరెంట్ తీగ...ప్రజల ప్రాణాలతో నిర్లక్ష్యం వహిస్తున్న విద్యుత్ అధికారులు



**గుంతకల్లు జూన్ 14 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని తిలక్ నగర్ సాయి కృష్ణ హాస్పిటల్ బ్యాక్ సైడ్ లో ఈరోజు ఉదయం 3 గంటలకు కరెంట్ లైన్ మెయిన్ వేర్ తెగిపోవడం జరిగింది. ప్రమాదవశాత్తు అక్కడ ఎవరు లేని సమయం లో జరిగింది. ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఉదయం పది గంటలైనా పట్టించుకునే నాధుడే లేడు ఒకపక్క చార్జెస్ పేరుతో కరెంటు చార్జీలు పెంచుతూ ఉన్నారు కానీ 40 ఏళ్లు కింద వేసిన కరెంట్ వైర్లు మాత్రం మార్చడం లేదు. పేదలు ఒక నెల బిల్లు కట్టకపోయినా ఇంటికి వచ్చి మీటర్ల కటింగ్ చేయడం జరుగుతుంది. మరి ఇంత నిర్లక్ష్యం ఉన్న అధికారు లపై ప్రజలు ఏం చేయాలి. ప్రభుత్వం అధికారుల స్పందిం చి కొత్తవేర్లను వేయించాలి. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి. నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలి సీఐటీయూ సాకే నాగరాజు డిమాండ్ చేశారు. కాలనీవా సులు చిన్న రెడ్డి, సోహెల్, చిరంజీవి ,ఓబులేష్, రామకృష్ణ, శ్రీనాథ్,శివరాం.. తదితరులు పాల్గొన్నారు.

# నేడు 4 కోట్ల రూపాయల విలువ చేసే పరికరాల పంపిని ఎంపీ బైరెడ్డి శబరి



**నంద్యాల:జూన్=14 ప్రజాజ్యోతి** నంద్యాల పట్టణం టెక్కె వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో నేడు 15 వ తేదీ అనగా సోమవారం ఉదయం 11 గంటలకు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి చేతుల మీదుగా సుమారు 4 కోట్ల రూపాయల విలువగల, సుమారు 3 వేల మందికి పైగా దివ్యాంగుల చెవిటి మిషన్లు, మూడు చక్రాల సైకిళ్ళు, వీల్ చైర్లు, బ్యాటరీ సైకిళ్ళు, తదితర వికలాంగుల పరికరాలు, వయో వృద్ధులకు చేతి కర్రలు, ఇతర పరికరాలు పంపిణీ చేయడం జరుగుతుంది. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్, సోసియల్ మీడియా ప్రతినిధులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చేస్తున్న ఈ వికలాంగుల సేవా మహా యజ్ఞంలో పాల్గొని విజయవంతంకు సహకరించగలరని మనవి.

# ప్రపంచ రక్తదాత దినోత్సవం



**కోవెలకుంట్ల:జూన్=14 ప్రజాజ్యోతి** ఈరోజు ప్రపంచ రక్తదాత దినోత్సవాన్ని పురస్కరించుకుని నేను స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది. “రక్తదానం -- మహా దానం” అనే గొప్ప సందేశాన్ని ప్రతి యువత హృదయంలో నింపాలని కోరుకుంటున్నాను. మనం ఇచ్చే ఒక యూనిట్ రక్తం, ప్రమాదంలో ఉన్నవారికి, శస్త్రచికిత్స చేయించుకునే వారికి లేదా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు కొత్త జీవితాన్ని అందించగలదు. యువత ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేసి, సమాజానికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని హృదయపూర్వకంగా పిలుపునిస్తున్నాను. “మన రక్తం ఎవరికో ప్రాణం... మన దానం ఎవరికో ఆశాకిరణం.” రక్తదానం చేయండి -- ప్రాణాలను కాపాడండి. ప్రపంచ రక్తదాత దినోత్సవ శుభాకాంక్షలు. నా ప్రతి అడుగులో ముందుండి నన్ను, ప్రోత్సహించి, నా అభివృద్ధి లో ముందుకు నడుపుతున్న మా శ్రీనయ్య గారికి నా శిరస్సు వచ్చి పాదాభివందనములు చేసుకుంటున్నాను.

# జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు స్కూళ్లలో ఉచిత విద్య అమలుకు ఉత్తర్వులు



**నంద్యాల:జూన్=14 ప్రజాజ్యోతి** ఏపీ యూడబ్ల్యూజే విజ్ఞప్తి మేరకు ఉత ్తర్వు లు జారీ చేసిన కలెక్టర్ ఓ ఆనంద్ అనంత ్పురం: అనంత పురం జిల్లా లో జర్న లిస్టుల పీ లల్లల కు ప్రయివేటు పాఠ శాల లో ఉచిత విద్య అమలయ్యేలా కలెక్టర్ ఓ ఆనంద్ ఉత్త ర్వులు జారీ చేశారు. ఏపీయూడబ్ల్యూజే పోరాటాల ఫలితంగా కొన్నేళ్లుగా జిల్లా లో ఈ విధానం అమల్లో ఉంది. 2026–27 విద్యా సంవత్సరం లోను ఈ విధానాన్ని అమలు చేయాలని ఇటీవలే ఏపీయూ డబ్ల్యూజే జిల్లా నాయకులు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కలెక్టర్ ఆనంద్ కు వినతిపత్రం అందజేశారు. ఏపీయూడబ్ల్యూజే విజ్ఞప్తి ని పరిగణలోకి తీసుకున్న జిల్లా యంత్రాంగం తాజా గా ఈ ఏడాది లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అమలుకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయం పై యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు పయ్యావుల ప్రవీణ్, మహమ్మద్ ఆయుఫ్ సహా యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# మెగా డీఎస్సీ పై. జగన్ చేసిన మెగా మోసం బట్టబయలు..

నంద్యాల:జూన్=14




**ప్రజాజ్యోతి** మెగా డీఎస్సీ పై ఫేక్ ఆరోపణలే కాదు, ఫేక్ ఆధారాలు కూడా చూపిస్తూ సైకో జగన్ రెడ్డి అడ్డంగా దొరికిపోయాడు. సొంత బాబాయిపై గొడ్డలి వేటు వేసి గుండెపోటు అంటూ నమ్మించాలని చూసినట్టే ఉంది గొడ్డలి పార్టీ తెలివితేటలు. డీఎస్సీ ఉద్యోగాలు అమ్ముకున్నారు అంటూ జగన్ రెడ్డి ఒక ఆడియో కాల్ నీ చూపిస్తూ ట్వీట్ చేశాడు. ఆ ఆడియో కాల్ లో జగన్ చూపించిన ఫోన్ నెంబర్ కొడితే తాడేపల్లి ప్యాలెస్ తాబేదారు నందిగం సురేష్ అనుచరుడు బొంత రోశయ్య బయటపడ్డాడు. ఈ ఫేక్ కాల్ కూడా అటు ఇటు గొడ్డలి పార్టీ కార్యకర్తలను పెట్టి ప్యాలెస్ లోనే రికార్డ్ చేశారని స్పష్టం అయిపోయింది. ఫేక్ చేయడం, ఫేక్ చేసిన ప్రతిసారి అడ్డంగా బుక్ అయిపోవడం గొడ్డలి పార్టీకి అలవాటుగా మారింది. ఇలా ఫేక్ చేసి లక్షలాదిమంది యువత జీవితాలతో ఆడుకున్న జగన్ పై ఇప్పుడు సిబిఐ కేసు పెట్టి. ఈ కుట్ర వెనుక జగన్ చేసిన దారుణాలు బయట పెట్టాలి టిడీపీ నాయకులు అంటున్నారు.

# క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లాకు వచ్చిన ఎనిమిది

**మంది అసిస్టెంట్ కలెక్టర్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి గారిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.**



**నంద్యాల:జూన్=14 ప్రజాజ్యోతి** రాష్ట్రంలోని వివిధ ప్రాముఖ్యత కలిగిన ప్రాంతాల క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శుక్రవారం జిల్లాలోని సుప్రసిద్ధ పర్యాటక కేంద్రం గండికోటను, చారిత్రక, పురాతన ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి ఆలయాన్ని అసిస్టెంట్ కలెక్టర్ల బృందం సందర్శించారు. అనంతరం రాష్ట్రానికే స్ఫూర్తిగా జిల్లా కలెక్టర్ గారి వినూత్న ఆవిష్కరణతో అమలులోకి వచ్చిన స్మార్ట్ కిచెన్ వ్యవస్థను ప్రత్యక్షంగా పరిశీలించారు. అందులో భాగంగా ఎర్రగుంట్ల స్మార్ట్ కిచెన్ భవనాన్ని సందర్శించి అక్కడి నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దంపతులు వారితో కలిసి మధ్యాహ్న విందులో పాల్గొని చక్కటి ఆతిథ్యం అందించారు. జిల్లా కలెక్టర్ దంపతులు అందించిన ఆత్మీయ ఆతిథ్యానికి అసిస్టెంట్ కలెక్టర్లు ధన్యవాదాలు తెలిపారు.

# 19 మంది ఆర్ఎస్ఐలు.

**కన్వర్షన్ కింద ఎస్ఐలుగా పదోన్నతి .కర్నూలు రేంజ్ డీఐజీ శ్రీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐలు.**



**నంద్యాల:జూన్=14 ప్రజాజ్యోతి** ఆర్ముడు రిజర్వుడ్ లో ఆర్ఎస్ఐలుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల సివిల్ ఎస్ఐలుగా పదోన్నతి పొందిన 19 మంది శుక్రవారం కర్నూలు డీఐజీ కార్యాలయంలో కర్నూలు రేంజ్ డీఐజీ శ్రీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఐజీ వారికి శుభాకాంక్షలు తెలియజేసి, పదోన్నతి అనంతరం మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించే విధంగా పోలీసులు కృషి చేయాలని తెలిపారు. క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో పనిచేస్తూ శాఖ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలుగా పదోన్నతి (2009, 2012, 2015, 2018 బ్యాచ్ ల) పొందిన 19 మంది అధికారులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం





**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** వాసవి కళ్యాణ మండపం (అమ్మవారి శాల )పామిడి నందు ఈనెల (14-06-2026). 14వ తేదీ ఆదివారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లిబెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి. లి వారు ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు మరియు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రఘువీర్ మరియు లైన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు .బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు కంటి చూపు మందగించిన వారిని పరీక్షించి అవసరమైతే అన్ని రకాల లికంటి ఆపరేషన్లకు లిఉచిత ముగా ఆపరేషన్లు చేస్తారు .శంకర కంటి ఆసుపత్రి వారు ప్రత్యేక బస్సుల్లో బెంగళూ రుకు తీసుకెళ్లి ఆపరేషన్లు అనంతరం తిరిగి గమ్యస్థానాలకు చేరుస్తారని లైన్స్ క్లబ్ సభ్యులు తెలి యజేశారు కంటి వైద్య శిబిరానికి హాజరయ్యే వారు రెండు ఆధార్ కార్డు జిరాక్స్ రెండు పా స్పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావాలని తెలియజేశారు .ఉచిత కంటి మెగా వైద్య శిబిరా న్ని పామిడి మండల ప్రజలు మరియు పామిడి చుట్టూ ప్రక్కల ఉన్నటువంటి మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపత నాయుడు మరియు రఘువీర్ కోరారు.

# 12 ఏళ్ల మోడీ పాలన ప్రజా రంజకపాలన

పాయం వెంకయ్య




**చింతూరు జూన్ 14 ప్రజాజ్యోతి** 12 ఏళ్ల నరేంద్ర మోడీ పాలన ప్రజా రంజక పాలన అయ్యిందని పోలవరం జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు పాయం వెంకయ్య అన్నారు. ఈ 12 ఏళ్లలో అవినీతి రహిత, ఆదర్శ పాలన, అభివృద్ధి దిశలో ప్రపంచంలో ఐదవ స్థానాన్ని భారతదేశం చేరుకొందని పేర్కొన్నారు. దేశ ప్రజల మన్ననలు పొందడం వల్లే ఐదో స్థానానికి చేరుకుందని పేర్కొన్నారు. గత ప్రధానులు నెహ్రూ, ఇందిరాగాంధీ తదితర ప్రధానుల రికార్డులు అధిగమించారని పేర్కొన్నారు. తొలుత కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయ రహదారి 30 సందర్శించారు. 340 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రహదారి పనులు నాసిరకంగా ఉన్నాయని, నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని, నాణ్యత ప్రమాణాలపై జరుగుతున్న నిర్మాణాల పట్ల కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న క్వాలిటీ కంట్రోల్ అధికారులకు, ప్రభుత్వానికి ఫిర్యాదు చేయనున్నట్లు నాయకులు తెలిపారు. అనంతరం బిజెపి నాయకులు జిల్లా కార్యదర్శి బి కామేశ్వరి, చింతూరు మాజీ మండల అధ్యక్షులు డివిఎస్ రమణారెడ్డి (చిట్టిబాబు) విఆర్ పురం మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు ఆదివారం చింతూరులోని లారీ ఓనర్స్ అసోసియేషన్ భవనంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఆదివాసి మహిళ ద్రౌపది ముర్ము ను రాష్ట్రపతిగా నియమించిన ఘనత బిజెపి దే నన్నారు. బిజెపి పార్టీ పోలవరం నిర్వాసితుల కోసం, ఏజెన్సీ అభివృద్ధికి, రోడ్ల, రహదారుల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి పాఠశాలల అభివృద్ధి, ప్రజల ఆరోగ్యాభివృద్ధికి ప్రస్తుతం ఉన్న ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేస్తుందని, జి రాంజీ పథకంతో మారుమూల గ్రామాల ప్రజలు ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే కాలంలో ప్రజలకు చేరువ అవ్వడానికి, ఆదరించడానికి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రతి మారుమూల గ్రామాలకు చేరవేసి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, పథకాలను ప్రజలకు వివరిస్తామని తద్వారా మరింతగా ప్రజలు బిజెపిని ఆదరించడానికి సుగమం అవుతుందని నాయకులు పేర్కొన్నారు.

# ఓటర్ల జాబితాపై వైఎస్సార్‌సీపీ ప్రత్యేక కసరత్తు

**2002-2026 ఓటర్ లిస్టుల తులనాత్మక పరిశీలన**

**వలస వెళ్లిన వారు, వివాహితుల వివరాల సేకరణ**

**ఎటపాక, జూన్ 14 (ప్రజాజ్యోతి):** రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఓటర్ల జాబితా పరిశీలనలో నిమగ్నమయ్యాయి. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని పురుషోత్తపట్నం గ్రామంలో పార్టీ నాయకులు ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామానికి సంబంధించిన 2002 నాటి పాత ఓటర్ జాబితాను, 2026 ప్రస్తుత ఓటర్ జాబితాతో పోల్చి నాయకులు క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామంలో వివాహమై ఇతర ప్రాంతాలకు వెళ్లిన మహిళలు, ఉపాధి, ఉద్యోగ రీత్యా ఇతర రాష్ట్రాలు, విదేశాలకు వలస వెళ్లిన వారి వివరాలను ప్రత్యేకంగా గుర్తించారు. అలాగే ప్రస్తుతం గ్రామ పంచాయతీ పరిధిలో నివసించని వ్యక్తుల సమాచారాన్ని సేకరించి ఓటర్ల జాబితాను క్రమబద్ధీకరించేందుకు చర్యలు చేపట్టారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి ఓటుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో



గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డితో పాటు పురుషోత్తపట్నం గ్రామ కమిటీ అధ్యక్షుడు సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ బుద్దా ఆదినారాయణ, అన్నెం జయచంద్రరెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం







**ఆలూరు, హోళగుంద,జూన్ 14,ప్రజా జ్యోతి న్యూస్ -** ఆలూరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం ఆదివారం నాటి అపురూప కలయికతో పండుగ వాతావరణాన్ని తలపించింది. 1970 - 1995 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం (గెట్ టు గెదర్) ఎంతో ఆనందోత్సాహాల మధ్య, దిగ్విజయంగా జరిగింది. దశాబ్దాల కాలం తర్వాత సహచర విద్యార్థులంతా ఒకే చోట చేరడంతో మైదానంలో పాత జ్ఞాపకాలు పలకరించాయి. ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయడానికి పూర్వ విద్యార్థులం దరూ కలిసికట్టుగా శ్రమించి, ఏర్పాట్లను ముమ్మరంగా పూర్తి చేశారు.

**ముఖ్య అతిథిగా 'చిన్నహ్యాట శేషగిరి'.. ఘన సన్మానం**

ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థి, ప్రముఖ ప్రజా నాయకుడు, తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యదర్శి, ప్రముఖ వ్యాపారవేత్త చిన్నహ్యాట శేషగిరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి మిత్రులందరూ కలిసి ఆయనను మర్యాదపూర్వకంగా శాలువాలు, పూలమాలలతో ముంచెత్తి, జ్ఞాపికను (మెమొంటో) అందజేసి ఘనంగా సన్మానించారు. సన్మానం అనంతరం శేషగిరి మాట్లాడుతూ...ఎన్నో ఏళ్ల తర్వాత మనమంతా ఒకే వేదికపై ఇలా కలవడం మాటల్లో చెప్పలేనంత సంతోషాన్ని ఇస్తోందన్నారు. పాత మిత్రులను చూస్తుంటే మళ్లీ పాఠశాల రోజుల్లోకి వెళ్లినట్లు ఉందనీ,ఈ ఆత్మీయ సమ్మేళనం మన బంధాలను మరింత బలోపేతం చేస్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 1970-1995 బ్యాచ్‌కు చెందిన వందలాది మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# పాతిన విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో ప్రజలకు తప్పిన ప్రమాదం

**డోన్ (ప్రజా జ్యోతి) జూన్ 14** డోన్ పట్టణంలోని తారకరామ నగర్‌లో భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో కాలువలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు శనివారం రాత్రి కురిసిన వర్షాలతో కాలువల్లో నీటి ప్రవాహం పెరగడంతో కాల్వ పక్కనున్న కరెంటు స్తంభాలు కిందికి ఒరిగి పడ్డాయి ప్రధాన రహదారిపై జరిగిన ఈ ఘటన సమయంలో అక్కడ ప్రజలు ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు స్థానికులు చెబుతున్నారు. అంతేకాకుండా శ్రీనివాస్ నగర్ చర్చి సమీపాన జర్నలిస్టు శ్రీనివాసులు వీధి సమీపాన ఉన్న కాలనీలో చెట్లు విపరీతంగా పెరిగి కరెంటు తీగలు దాటిపోవడంతో కాలనీవాసులు వర్షాలు పడినప్పుడు, విపరీతంగా గాలి లేచినప్పుడు పిల్లలు పెద్దలు, భయభ్రాంతులను అవుతున్నారు విద్యుత్తు అధికారులు తక్షణమే చెట్లను కొట్టి సరిచేయాలని ప్రజల కోరుకుంటున్నారు విద్యుత్ స్తంభాల పట్ల ఇంత నిర్లక్ష్యంగా ఉండటం ఏమిటని స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, కాలువల అంచుల్లో సరైన భద్రతా ప్రమాణాలు పాటించకుండా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడమే ఈ పరిస్థితికి కారణమని ఆరోపిస్తున్నారు. కూలిపోయిన స్తంభాలు,కాలువ సరైన నిర్మాణం లేకపోవడం కారణంగా పరిసర ప్రాంతాల్లో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లేలా ఉన్న ఈ సమస్యపై విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి పరిష్కారం చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.





# రాబందుల్లా పీక్కుతింటున్నారు

**సింగరేణిలో మెడికల్‌బోర్డు ఎందుకు పెట్టలే?**
**అనునాయులకు కట్టబెట్టేందుకే సైట్‌విజిట్ సర్టిఫికెట్**
**ఎక్సెస్ టెండర్లపై సీబీఐ విచారణ చేపట్టాలి**
**భట్టి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపాటు**



**మంచిర్యాల :** సింగరేణి సంస్థను కాంగ్రెస్ పెద్దలు రాబందుల్లా పీక్కుతింటున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. మంచిర్యాలలో ఆదివారం మాజీ ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డితో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ ప్రాంతాన్ని సందర్శించిన సమయంలో బీఆర్‌ఎస్ పార్టీ, మాజీ మంత్రి హరీశ్‌రావు, టీబీజీకేఎస్‌పై ఇష్టారీతిన మాట్లాడారని, అవన్నీ అబద్ధాలేనని స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలో ప్రతిపక్షంగా ఉన్న బీఆర్‌ఎస్ పార్టీలు కుమ్మక్కై పనిచేస్తున్నాయని అనడం సిగ్గుచేటన్నారు. వాస్తవానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కుమ్మక్కై సింగరేణిని నాశనం చేస్తున్నాయని విమర్శించారు. గతంలో బొగ్గుబ్లాకులు సింగరేణికే దక్కాలనే ఉద్దేశంతో టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికీ ఎవ్వరినీ పనిచేయనీయబోమని తేల్చిచెప్పిన నాయకుడు కేసీఆర్ అని గుర్తుచేశారు. డిప్యూటీ సీఎం, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెట్టాపట్టాలేసుకొని తిరుగుతూ సింగరేణిలో టెండర్లను పిలిచారని విమర్శించారు. సింగరేణిలో జరుగుతున్న అనేక కుంభకోణాలను కార్మిక క్షేత్రాలకు వచ్చి బయటపెడుతున్నందుకే మాజీ మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు చేస్తున్నారని ఆయన తప్పుబట్టారు. నెలకు రెండుసార్లు మెడికల్ బోర్డును నిర్వహిస్తామని చెప్పి, రెండున్నరేండ్లయినా పెట్టకపోవడమేమిటని ప్రశ్నించారు.

బీఆర్‌ఎస్ కార్మిక క్షేత్రంలోకి వస్తే ఆ భయానికే 335 మందికి నియామకపత్రాలు ఇచ్చారని, రెండేళ్లుగా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఈ పత్రాలు ఇచ్చేందుకు నలుగురైదుగురు మంత్రులు వచ్చారని, ఇదేదో ఘనకార్యమైనట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. బీఆర్‌ఎస్ హయాంలో వేలాదిమందికి ఇచ్చామని, తాము ఏనాడూ ప్రగల్భాలకు పోలేదని గుర్తుచేశారు. మెడికల్ బోర్డు పెట్టకపోగా, గతంలో చేపట్టిన 13వేల పైచిలుకు నియామకాలపై విజిలెన్స్ ఎంక్వైరీ చేస్తామని విక్రమార్క అనడం దారుణమన్నారు. ఇలా మాట్లాడిన ఆయనకు కార్మికుల ఎదుట నిలబడే అర్హత ఉందా అని ప్రశ్నించారు. సైట్‌విజిట్ సర్టిఫికెట్ ఎందుకు పెట్టారో చెప్పాలని, బంధువులకు, అనునాయులకు, తమకు సంబంధించిన వారికి పనులు కట్టబెట్టేందుకే ఆ ఆప్షన్ పెట్టారని విమర్శించారు. సీఎం బావమరిది సృజన్‌రెడ్డికి చెందిన శోధ కన్‌స్ట్రక్షన్ 13 శాతం ఎక్సెస్ టెండర్ వేసిందని, ఆర్జీ ఓసీ-2లో 5 శాతం, ఎస్సార్పీఓసీ-2లో 8 శాతం, మణుగూరు ఓసీలో 10 శాతం, కేడీకే-3లో 8 శాతం ఎక్సెస్ టెండర్లు వేశారని తెలిపారు. బీఆర్‌ఎస్ హయాంలో 2023లో జరిగిన ఓసీ టెండర్లలో 22 శాతం లెస్ టెండర్లు పడ్డాయని గుర్తుచేశారు. రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో 1400 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ప్రపోస్ చేశారని, దానికి డీపీఆర్ గానీ, అక్కడి ప్రభుత్వంతో కొనుగోలు ఒప్పందం గానీ లేదని, పాకిస్తాన్ బార్డర్‌లో పనికిరాని స్థలం ఇస్తే పర్సెంటేజీలు ఇచ్చి కాంట్రాక్టర్లను బతికించేందుకే ఈ పనిచేశారని విమర్శించారు. సింగరేణి లాభాల వాటాను 16 నుంచి 32 శాతం కార్మికులకు పంచిన ఘనత కేసీఆర్‌ది అని గుర్తుచేశారు. కానీ, ఈ ప్రభుత్వం 2023-24లో లాభా ల వాటా రూ.4,710 కోట్లు వస్తే 33 శాతం ప్రకటించి, రూ.2,289 కోట్లు పంచారని, ఇది మోసం కాదా అని ప్రశ్నించారు. 2024-25లో రూ.6,394 కోట్ల లాభాలు వస్తే 34 శాతం వాటా ఇస్తామని ప్రకటించి, కేవలం రూ.2,360 కోట్లు పంచారని ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఇంతకంటే అన్యా యం, అక్రమం ఎక్కడైనా ఉంటుందా అని అన్నారు. మెడికల్ ఇన్‌వ్యాలిడేషన్ అనేది కార్మికుల హక్కు అని భట్టి మాట్లాడటం విడ్డూరంగా ఉందని, మరి రెండున్నరేండ్లుగా ఏం చేశారని ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న మారుపేర్ల విషయంలో కమిటీ వేస్తామని అనడం సిగ్గుచేటన్నారు. మాయమాటలు చెప్పడం కాంగ్రెస్ నాయకులకు అలవాటేనని, కార్మికులకు అన్ని విషయాలూ తెలుసునని, తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

**బకాయి విక్రమార్కగా పిలవాలి..**
**-నడిపెల్లి దివాకర్‌రావు**

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం లేదని, రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విషయాల్లో బకాయిపడ్డదని, ఆర్థిక మంత్రిగా ఉన్న భట్టి విక్రమార్కను ఇకనుంచి బకాయి విక్రమార్కగా పిలవాలని మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు ఎద్దేవా చేశారు. కాంట్రాక్టర్లకు వేలకోట్లు, కాలేజీలకు వందల కోట్లు బకాయిలుపడ్డారని ఆరోపించారు. ఉప ముఖ్యమంత్రి మంచిర్యాలకు వచ్చిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పీఎస్సార్‌ను ఆదర్శంగా తీసుకోవాలనడం విడ్డూరంగా ఉందన్నారు. అనేక అక్రమాలు, అరాచకాలు, బెదిరింపులు, దాడులకు పాల్పడుతున్న ఆయనను ఆదర్శంగా తీసుకోవాలా అని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ హయాంలో మంజూరైన పనులను తామే చేసినట్లు చెప్పకోవడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు.

**బ్యాంకులతో చేసుకున్న ఒప్పందమే..**
**-- మిర్యాల రాజిరెడ్డి**

సింగరేణిలో టీబీజీకేఎస్ గుర్తింపు యూనియన్‌గా ఉన్న సమయంలో ఎస్సార్పీ-3లో జరిగిన ప్రమాదంలో నలుగురు కార్మికులు మృతిచెందారని, వారికి ప్రమాద బీమా అమలు చేసినట్లు అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి తెలిపారు. బ్యాంకులతో చేసుకున్న ఒప్పందంలో భాగంగా వారి కుటుంబాలకు రూ.40 లక్షల బీమా అందిందన్నారు. ఓసీ-2లో జరిగిన ప్రమాదంలో కార్మికుడు మృతి చెందితే రూ.కోటి పరిహారం ఇచ్చినట్లు, వాస్తవానికి ఈ ఒప్పందం బ్యాంకులతో సింగరేణి సంస్థ చేసుకున్నదని, దీనిని కాంగ్రెస్ మంత్రులు తామే ఇప్పించామని చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. కాంట్రాక్టు కార్మికులకు రూ.5వేల బోనస్ కూడా టీబీజీకేఎస్ హయాంలో చేసుకున్నదేనని, అయితే ఇంప్లిమెంట్ మాత్రం ఈ ప్రభుత్వ హయాంలో అవుతుందన్నదన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2016లో కార్మికుల పిల్లలు ఉద్యోగంలో చేరేందుకు 35 నుంచి 40 ఏండ్లకు పరిమితి పెంచారని, ఇవన్నీ మరిచి తామే చేసినట్లు ఆ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ నాయకులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, కొమురయ్య, పెట్టెం లక్ష్మణ్, బీఆర్‌ఎస్ నాయకులు నడిపెల్లి విజిత్‌రావు, గోగుల రవీందర్‌రెడ్డి, గాదె సత్యం పాల్గొన్నారు.

# విప్.. ఒక్క హామైనా నెరవేర్చారా..?

**30 నెలల్లో ఒక్క పనైనా పూర్తి చేశారా..**
**మీ స్వగ్రామంలో దవాఖాననే పూర్తి కాలేదు**
**రాజన్న వైభవాన్ని తగ్గించేలా పనులు నడుస్తున్నయ్**
**ఇంకా కేంద్రాల్లోనే వడ్ల కుప్పలు ఉన్నయ్**
**ఆది శ్రీనివాస్‌పై బీఆర్‌ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ధ్వజం**



**వేములవాడ :** ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ అధికారంలోకి వచ్చేందుకు అడ్డగోలు హామీలు ఇచ్చారని, అందులో ఏ ఒక్కటైనా నెరవేర్చారా..? అని బీఆర్‌ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రశ్నించారు. ఒకో పథకాన్ని పకకు నెట్టుతూ అబద్ధాలతో కాలం వెల్లదీస్తున్నారని ధ్వజమెత్తారు. అభివృద్ధిపై నియోజకవర్గ ప్రజలను మసిపూసి మారేడుకాయ చేస్తున్నారని, కనీసం ఆయన స్వగ్రామం రుద్రంగిలోనే 30 పడకల దవాఖాన నిర్మాణ పనులు ఇంకా పూర్తి చేయలేకపోయారని, రెండు నెలల నుంచి మొత్తానికే ఆగిపోయాయని విమర్శించారు. వేములవాడ పట్టణంలోని తన నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చల్మెడ మాట్లాడారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో శనివారం వేములవాడలో నిర్వహించిన కార్యకర్తల సమ్మేళనం విజయవంతమైందని హర్షం వ్యక్తం చేశారు. దీంతో కాంగ్రెస్ నాయకుల్లో ఆందోళన మొదలైందన్నారు. అభివృద్ధిపై జీవన్‌రెడ్డి వాస్తవాలు మాట్లాడితే ఆది శ్రీనివాస్ జీర్ణించుకోలేకపోయాడని, గంటల వ్యవధిలో ప్రెస్‌మీట్ పెట్టడమే అందుకు నిదర్శనమన్నారు. అసలు ప్రాజెక్టులపై ఆయనక అవగాహన ఉన్నదా..? అని ఎద్దేవా చేశారు. 30 నెలల్లో ఏ ఒక పని కూడా పూర్తి చేసిన దాఖలాలు లేవని విమర్శించారు. వేములవాడ నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుందని ఊకదంపుడు మాటలు మాట్లాడడమే తప్ప చేసిందేమీ లేదన్నారు. యాదాద్రి తరహాలో వేములవాడ రాజన్న ఆలయాన్ని నిర్మిస్తామని మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్, ఒకసారి యాదాద్రి వెళ్లి చూసి వస్తే బాగుంటుందని హితవు పలికారు. ప్రస్తుతం రాజన్న సన్నిధిలో విస్తరణ పనులు వైభవాన్ని తగ్గించేలా నడుస్తున్నాయని విమర్శించారు. రాతి కట్టడాలతో కాకుండా సిమెంట్, కంకర, స్టీల్‌తో నిర్మాణాలు చేపట్టడం భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నదని చెప్పారు. బద్దిపోచమ్మ ఆలయ విస్తరణకు స్థలం సేకరించి నిధులు మంజూరు చేసినా పనులు మాత్రం నత్తనడక సాగుతున్నాయని విమర్శించారు. గత ప్రభుత్వంలో ప్రారంభమై నడిచిన పనులనే 30 నెలలుగా కొనసాగిస్తూ అభివృద్ధి చేస్తున్నామంటున్నారని ఎద్దేవా చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం ఇంకా కొనుగోలు కేంద్రాల్లోనే ఉన్నదని, ఆయన స్వగ్రామంలో ఇప్పటికీ కొనుగోళ్ల కోసం చూస్తున్నారని వాపోయారు. 114 డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి ఎప్పటిలోగా లబ్ధిదారులకు ఇస్తారో తెలుపాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు కూడా స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచిన ఘనత మీది కాదా..? అని ప్రశ్నించారు. కంటెంట్ లేకుండా మేధావిలా మాట్లాడుతున్నానని కవర్ చేస్తున్న ఆయన, మంత్రి పదవి కోసమే ఆరాటం అన్నట్టుగా ఉందని విమర్శించారు. ఆయనకు మంత్రి పదవి వస్తే ఈ ప్రాంత అభివృద్ధి కోసం స్వాగతిస్తామని, కానీ, ఆ పదవి కోసమే ప్రజలను మోసం చేసేలా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, కందుల క్రాంతి కుమార్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, కొండ కనుకయ్య, నీలం శేఖర్, అంజద్ పాషా, మంత సందీప్, సుంకపాక రాజు, వెంకట్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రాంబాబు, పెద్ది రాజు, పోతు అనిల్ కుమార్, సంజీవ్, హనుమంతు, ప్రేమ్ చారి, అసద్, లింగం రాకేశ్, హరీశ్, గోపి, సంతోష్, రావికంటి సాయి, సింగం ప్రసాద్, జీవన్ గౌడ్, నవీన్, శివరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఫోర్జరీ కేసులో నలుగురు అరెస్ట్

**మెట్‌పల్లి :** మెట్‌పల్లి తహసీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి, నకిలీ ముద్రలతో తప్పుడు పత్రాలు సృష్టించిన కేసులో రాజుల దేవీ నర్సయ్య, కలికోట వేణు, లోలపు గణేశ్, పాకాల రాకేశ్‌ను మెట్‌పల్లి పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. పట్టణంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను సీఐ సురేశ్‌కుమార్ వెల్లడించారు. మెట్‌పల్లి పట్టణంలోని ఐదో వార్డు (ఆరపేట) శివారులోని సర్వే నంబర్ 191లోని ఎనిమిది గుంటల భూమికి నకిలీ ఆబాది సర్టిఫికెట్ తయారు చేసి భూమి రిజిస్ట్రేషన్ చేసినట్టు గత నెలలో తహసీల్దార్ నీతా గుర్తించారు. ఆ తర్వాత ఫిర్యాదు చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆరుగురు కలిసి తప్పుడు పత్రాలు సృష్టించినట్టు ధ్రువీకరించారు. నిందితుల వద్ద నుంచి కంప్యూటర్ పరికరాలు, రబ్బరు స్టాంపులను స్వాధీనం చేసుకున్నారు. కాగా, కేసులో నలుగురిని అరెస్టు చేశారు. బెజ్జారపు మధుసూదన్, అంగారి శంకర్ పరారీలో ఉండగా, త్వరలోనే వీరిని పట్టుకుంటామని సీఐ




వెల్లడించారు. సమావేశంలో ఎస్ఐ కిరణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి అభివృద్ధికి కృషిచేద్దాం
## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార



**శ్రీరాంపూర్ :** సింగరేణి సంస్థ సర్వతోముఖాభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార డైరెక్టర్లు, అధికారులకు పిలుపునిచ్చా రు. శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ గనిని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్లు, అధికారులతో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ దండే విఠల్, సింగరేణి సీఎండీ బుద్ధప్రకాశ్ జ్యోతి, కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు, డీసీపీ భాసర్‌తో కలిసి ఆయన హాజరయ్యారు. ఓపెన్ కాస్ట్‌ను సందర్శించి, రక్షణ పద్ధతులు, బొగ్గు నాణ్యత, ఉత్పత్తి ఉత్పాదకత, నిల్వ, రవాణా వంటి అంశాలతోపాటు, గ్రేడ్ 10, 11 బొగ్గు ఉత్పత్తి, నిల్వ ప్రదేశాలు, రికార్డులు పరిశీలించినట్లు వెల్లడించారు. కార్మికుల ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం అధునాతన వైద్య పరికరాలు, నూతన వైద్య విధానాల ద్వారా సేవలు అందించనున్నట్లు తెలిపారు. డైరెక్టర్లు గౌతమ్ పోట్రూ, ఎల్వీ సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, తిరుమల్‌రావు, బీ వెంకన్న, జీఎం శ్రీనివాస్, క్వాలిటీ మేనేజర్ వీరభద్రం, జీఎం సేఫ్టీ రఘుకుమార్, నాయకలు, అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాల భవనంలోకి ఎంపీడీవో కార్యాలయం

**మూడు బిల్డింగుల్లో 2 కార్యాలయానికి,**
**అంగన్‌వాడీకి..**
**మరి పాఠశాల పరిస్థితేంటి..?**



**పెంచికల్‌పేట్ :** పెంచికల్‌పేట్ మండల కేంద్రంలోని ఎలపల్లి ప్ర భుత్వ ప్రాథమిక పాఠశాలకు మూడు భవనాలున్నాయి. రెండు భవనాల్లో పాఠశాల.., మరో భవనంలో అంగన్‌వాడీ కేంద్రం కొనసాగుతున్నది. పాఠశాలలో నుంచి 5వ తరగతి వరకు దాదాపు 45 మంది విద్యార్థులు చదువుకుంటుండగా, ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులు దాదాపు 25 మంది, ఒక టీచర్, ఆయా విధులు నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలకు 40 ఏండ్ల చరిత్ర ఉన్నది. అయితే నాలుగు రో జుల క్రితం హుటాహుటినా ఎంపీడీవో కార్యాలయంగా మార్చారు. రెండు భవనాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఒక భవనంలో పంచాయతీ విభాగం ఎంపీడీవో, మరో భవనంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ విభాగం ఏపీవో కార్యకలాపాలు సాగిస్తున్నారు. రెండు విభాగాలు కలిసి దాదాపు 10 మంది సిబ్బంది తోపాటు, 12 మంది పంచాయతీ కార్యదర్శులు, 12 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు నిత్యం ప్రజా అవసరాలు, సమస్యలతో వచ్చే జనాలతో కార్యాలయం సందడితో నిండిపోతున్నది. ఇలా ఉండే ఈ ఆవరణలో పాఠశాల నిర్వహణ సాధ్యమవుతుందా..? అధికారులు భవన సమస్యలను తీర్చి అకడే సర్దుబాటు చేస్తారా..? లేక సంజీవనగర్ ప్రాథమిక పాఠశాలలోని గదులకు తరలిస్తారా..? అనే సందేహంలో పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానోపాధ్యాయుడికి సమాచారం ఇవ్వకుండానే ఎంఈవో రమేశ్ బాబు పాఠశాలలోని సామగ్రిని పక భవనంలోని అంగన్‌వాడీ కేంద్రానికి తరలించి, మౌఖిక ఆదేశాలతో ఎంపీడీవో కార్యాలయాన్ని పాఠశాలలోకి అనుమతించారని పలువురు అంటున్నారు. ఎలపల్లి ప్రాథమిక పాఠశాలను సంజీవనగర్ పాఠశాలలోకి తరలించే ఏర్పాట్లలో నిమగ్నమైనట్లు సమాచారం. కానీ, తల్లిదండ్రులు మాత్రం పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించకుండా ఇకడే నిర్వహించేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సోంపల్లి ఇసుక ర్యాంపులో అక్రమ ఇసుక రవాణా..
## లారీలను అడ్డుకున్న స్థానికులపై దాడి..?

**బూర్గంపహాడ్ :** బూర్గంపహాడ్ మండలం సోంపల్లి ఇసుక ర్యాంపు వద్ద అక్రమంగా ఇసుక రవాణా జరుగుతుందన్న సమాచారంతో గ్రామానికి చెందిన బీసీ కాలనీవాసులు లారీలను అడ్డుకున్న సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఈ ఇసుక ర్యాంపులో నిబంధనలకు విరుద్ధంగా జీరో వ్యాపారం జరుగుతుందని బీసీ కాలనీకి చెందిన కొందరు యువకులు, గ్రామస్థులు ర్యాంపులో శనివారం రాత్రి ఇసుక లారీలను నిలిపివేసే ప్రయత్నం చేయగా ఆ సమయంలో ర్యాంప్ నిర్వాహకులకు చెందిన కొందరు దాడి చేశారని.. ఈ విషయంపై మాట్లాడేందుకు గ్రామస్థులు ఆదివారం కూడా ర్యాంపు వద్దకు వెళ్లినట్లు తెలిసింది. ర్యాంపు వద్ద స్థానికులపై నిర్వాహకులు దాడిచేసిన విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వగా.. ఆదివారం బ్లూకోట్ కానిస్టేబుల్, హోంగార్డు విచారణకు వచ్చి విచారణ అనంతరం తిరిగి వెళుతుండగా ఇసుకలారీ పోలీసు ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిందని.. ఈ ప్రమాదంలో ఇద్దరు కానిస్టేబుళ్లకు గాయాలుకావడంతో భద్రాచలం ఆసుపత్రికి తరలించినట్లు అక్కడి స్థానికులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఇసుక ర్యాంపుల నిర్వాహకులు చేసేది అక్రమ వ్యాపారమైనా ఇలా ప్రశ్నించిన, అడ్డుకున్న వారిపై దాడులు చేయించడం ఏమిటని ప్రజలు మండిపడుతున్నారు.

**పోలీసులకే రక్షణ కరువైందా...?**

అసాంఘీక శక్తులను అణిచివేసే రక్షకభటులకే రక్షణ కరువైందా అనే అనుమానం తాజాగా బూర్గంపహాడ్ మండలం సోంపల్లి వద్ద జరిగిన సంఘటనతో రుజువైంది. సోంపల్లి ర్యాంపు వద్ద లారీలను స్థానికులు అడ్డుకుంటున్నారన్న సమాచారం రావడంతో బ్లూకోట్ కానిస్టేబుళ్లు అక్కడకు చేరుకుని సమస్యను పరిష్కరించి అక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటన చోటుచేసుకోకుండా సమర్థవంతంగా వ్యవహరించి తిరిగి వస్తుండగా లారీ వెనుక నుంచి పోలీసు వాహనాన్ని ఢీకొట్టడంతో వారు ప్రమాదానికి గురై భద్రాచలం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు స్థానికులు చెప్పడం వెనుక ఇసుక ర్యాంపు నిర్వాహకుల దాడులు ఏవిధంగా ఉన్నాయో తేటతెల్లమవుతోంది. బూర్గంపహాడ్ మండలంలో ఇలాంటి మసలు ఇప్పటికే పలుమార్లు చోటుచేసుకున్నాయని ఇసుక అక్రమార్కులు ఆక్రమ రవాణా అడ్డుకునే, ప్రశ్నించే వారిపై దాడులకు దిగడం కొత్తకాదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**సోంపల్లి ఘటనపై బూర్గంపహాడ్ ఎస్సై క్లారిటీ..**

బూర్గంపహాడ్ మండలం సోంపల్లి ఇసుక ర్యాంపు వద్ద స్థానికులు లారీలను అడ్డుకుం టున్నారని సమాచారం రావడంతో బ్లూకోట్ సిబ్బంది మంగీలాల్, శ్రీనివాసరావులు అక్కడకు వెళ్లి గ్రామస్తులకు సర్ధి చెప్పి పంపించారని ఎస్సై మేడా ప్రసాద్ స్పష్టం చేశారు.

# బిజినెస్

## పేటెంట్లలో టాప్‌కి దూసుకెళ్లిన జియో ప్లాట్‌ఫార్మ్స్




**ముంబై:** భారతీయ టెక్నాలజీ రంగానికి మరో కీలక మైలురాయిగా, రిలయన్స్‌కు చెందిన జియో ప్లాట్‌ఫామ్స్ ప్రపంచ మేధోసంపత్తి సంస్థ పేటెంట్ కోఆపరేషన్ ట్రీటీ 2025 ర్యాంకింగ్స్‌లో ప్రపంచ టాప్–20 ఇన్నోవేటర్ల జాబితాలో చోటు దక్కించుకుంది. గ్లోబల్ టాప్–20లో స్థానం సంపాదించిన ఏకైక భారతీయ టెక్నాలజీ సంస్థగా జియో నిలిచింది. 2025లో జియో ఏకంగా 320 స్థానాలు ఎగబాకి, అత్యంత వేగంగా ఎదుగుతున్న ఇన్నోవేటర్లలో ఒకటిగా గుర్తింపు పొందింది. జియో పేటెంట్ పోర్ట్‌ఫోలియో ప్రధానంగా 5+, 6+, కృత్రిమ మేధస్సు క్లౌడ్–నేటివ్ ప్లాట్‌ఫార్మ్స్, ఎడ్జ్ ఇంటెలిజెన్స్, నెట్‌వర్క్ స్లైసింగ్ వంటి భవిష్యత్ డిజిటల్ సాంకేతికతలపై కేంద్రీకృతమైంది. సంస్థ ఇప్పటివరకు మొత్తం 6,817 పేటెంట్లను దాఖలు చేయగా, ప్రపంచవ్యాప్తంగా 1,009 పేటెంట్లు జియో ప్లాట్‌ఫామ్స్‌కు మంజూరయ్యాయి. మార్చి 31, 2026 నాటికి భారత్‌లో 538, విదేశాల్లో 471 పేటెంట్లు జియోకు లభించాయి. ఈ సందర్భంగా జియో ప్లాట్‌ఫార్మ్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆకాశ్ అంబానీ మాట్లాడుతూ, భారత్‌ను సాంకేతికతను సృష్టించే, ఎగుమతి చేసే దేశంగా తీర్చిదిద్దాలనే లక్ష్యానికి ఈ విజయం నిదర్శనమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ౹ాజు దాఖలాలు 2025లో కేవలం 0.7% మాత్రమే పెరిగినప్పటికీ జియో టాప్–20లోకి ప్రవేశించడం విశేషమని డబ్ల్యూఐపీవో వెల్లడించింది. హువావే, శాంసంగ్, గూగుల్, యాపిల్ వంటి దిగ్గజాల సరసన జియో చేరడం భారత డీప్‌టెక్ సామర్థ్యానికి అంతర్జాతీయ గుర్తింపుగా నిలిచింది.

## సహారా కేసులో సుప్రీం కోర్టుకు సెబీ



**న్యూఢిల్లీ:** సహారా గ్రూప్ సంస్థ రూ.14,106 కోట్ల అక్రమ నిధుల సేకరణ కేసులో 'సెక్యూరిటీస్ అప్పిలేట్ ట్రిబ్యునల్' ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ మార్కెట్ నియంత్రణ సంస్థ 'సెబీ' సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో కంపెనీ అక్రమాలకు డైరెక్టర్లు మాత్రమే బాధ్యులని, అక్కడ పనిచేసే కంపెనీ సెక్రటరీ, నలుగురు మేనేజర్లు కేవలం 'ఉద్యోగులు' మాత్రమేనని పేర్కొంటూ వారికి 'శాట్' మినహాయింపునిచ్చింది. అయితే, సంస్థ అక్రమ పత్రాలపై సంతకాలు చేసినందుకు ఉద్యోగులనూ బాధ్యులను చేయాలని సెబీ వాదిస్తోంది. కార్పొరేట్ రంగంలో ఉద్యోగుల జవాబుదారీతనంపై కీలకమైన ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు జూన్ 18న విచారించనుంది.

# వడ్డీరేట్లను పెంచిన బ్యాంకులు

## ఎంసీఎల్ఆర్‌ని సవరించిన కెనరా, బీవోబీ




**న్యూఢిల్లీ :** పరపతి సమీక్షలో రిజర్వు బ్యాంక్ వడ్డీరేట్లను యథాతథంగా ఉంచినప్పటికీ పలు బ్యాంకులు వడ్డీరేట్లను పెంచుతున్నాయి. ఇప్పటికే మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లు(ఎంసీఎల్ఆర్)ని సవరించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ జాబితాలోకి తాజాగా మరో రెండు బ్యాంక్‌లు చేరాయి. వీటిలో ప్రభుత్వరంగ బ్యాంకులు కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా ఉన్నాయి. ఈ రెండు బ్యాంకులు ఎంసీఎల్ఆర్‌ని 5 బేసిస్ పాయింట్ల వరకు సవరించాయి. పెరిగిన రేట్లు శుక్రవారం నుంచి అమల్లోకి రానున్నట్టు పేర్కొన్నాయి. ఈ రెండు బ్యాంకులు తీసుకున్న తాజా నిర్ణయంతో రుణ గ్రహీతల జేబులకు మరిన్ని చిల్లులు పడనున్నాయి.

**కెనరా బ్యాంక్ వడ్డీరేట్లు..**

స్వల్పకాలిక రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని కెనరా బ్యాంక్ సవరించింది. ఒక్కరోజు రుణాలపై రేటును ఐదు బేసిస్ పాయింట్లు పెంచడంతో రుణ రేటు 7.90 శాతం నుంచి 7.95 శాతానికి చేరుకోగా, నెల కాలపరిమితి రుణాలపై రేటు 7.95 శాతం నుంచి 8 శాతానికి, మూడు నెలల కాలపరిమితి రుణాలపై రేటు 8.20 శాతం నుంచి 8.25 శాతానికి, ఆరు నెలల రుణాలపై రేటును 8.55 శాతం నుంచి 8.60 శాతానికి పెంచింది. మిగతా రుణాలపై వడ్డీరేటును యథాతథంగా ఉంచింది. ఏడాది రుణాలపై రేటు 8.75 శాతంగాను, రెండేండ్ల రుణాలపై వడ్డీరేటు 9 శాతం, మూడేండ్ల కాలపరిమితి రుణాలపై రేటు 9.05 శాతంగా ఉంచింది.

**బ్యాంక్ ఆఫ్ బరోడా వడ్డీరేట్లు..**

పలు స్వల్పకాలిక రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని 5 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది బ్యాంక్ ఆఫ్ బరోడా. దీంతో ఒక్క రోజు రుణాలపై రేటు 7.80 శాతం నుంచి 7.85 శాతానికి సవరించిన బ్యాంక్..నెల రుణాలపై రేటు 7.90 శాతం నుంచి 7.95 శాతానికి, మూడు నెలల రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని 8.15 శాతం నుంచి 8.20 శాతానికి, ఆరు నెలల రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని 8.45 శాతం నుంచి 8.50 శాతానికి పెంచింది. దీంతోపాటు అత్యధిక మంది రిటైల్ రుణాలు తీసుకునే ఏడాది కాలపరిమితి రుణాలపై వడ్డీరేటును కూడా 5 బేసిస్ పాయింట్లు సవరించడంతో రుణ రేటు 8.70 నుంచి 8.75 శాతానికి పెరిగింది.

# మార్కెట్లోకి ఎల్‌జీ 'ఫ్రెంచ్ డోర్ రిఫ్రిజిరేటర్'




**హైదరాబాద్:** గృహోపకరణాల తయారీ సంస్థ 'ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా' మార్కెట్లోకి సరికొత్త ఫ్రెంచ్ డోర్ రిఫ్రిజిరేటర్ల శ్రేణిని ప్రవేశపెట్టింది. భారతీయ కుటుంబాల జీవన విధానం, అవసరాలకు అనుగుణంగా 83.82 సెం.మీ (33 అంగుళాల) వెడల్పు విభాగంలో 'ఆటో ఐస్ మేకర్' సదుపాయంతో వీటిని రూపొందించారు. 574 లీటర్ల నుండి 610 లీటర్ల సామర్థ్యంతో లభించే ఈ రిఫ్రిజిరేటర్లు దేశవ్యాప్తంగా రిటైల్ అవుట్‌లెట్లలో లభిస్తాయి. ప్రారంభ ధర రూ.1.18 లక్షలతో అందుబాటులో ఉన్నాయి. ఈ సరికొత్త ఫోర్--డోర్ నిర్మాణంలో 'రిఫ్రిజిరేటర్' పై భాగంలో, 'ఫ్రీజర్' దిగువ భాగంలో ఉన్నాయి. ఇందులో అమర్చిన ఎల్‌జీ 'ఇన్‌స్టా వ్యూ' ఫీచర్ ద్వారా కేవలం రెండుసార్లు తట్టడంతోనే లోపల ఉన్న వస్తువులను చూడవచ్చు. ఆహార పదార్థాల తాజాదనం కోసం 'ఫ్రెష్ కన్వర్టర్ ప్లస్', నిరంతర ఐస్ ఉత్పత్తి కోసం రీఫిల్ చేయగల వాటర్ ట్యాంక్ సిస్టమ్ గల 'ఆటో ఐస్ మేకర్' ఉన్నాయి. వీటితో పాటు ఇన్‌బిల్ట్ వాటర్ డిస్పెన్సర్, డోర్ కూలింగ్, హైజీన్ ఫ్రెష్ ప్లస్, స్మార్ట్ లెర్నర్ కూలింగ్ టెక్నాలజీ, ఎల్జీ థింక్ వై--ఫై కనెక్టివిటీ వంటి ఫీచర్లు ఉన్నాయి. ఈ సందర్భంగా ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా హోమ్ సొల్యూషన్స్ డైరెక్టర్ యంగ్ మిస్ హ్వాంగ్ మాట్లాడుతూ "భారతీయ వినియోగదారుల రోజువారీ జీవితాన్ని మెరుగుపరిచే ఆవిష్కరణలను తీసుకురావడానికి మేము నిరంతరం కృషి చేస్తాం. మా కొత్త ఫ్రెంచ్ డోర్ రిఫ్రిజిరేటర్ శ్రేణి ప్రీమియం డిజైన్, సౌలభ్యం, స్మార్ట్ టెక్నాలజీ పట్ల మాకున్న నిబద్ధతను ప్రతిబింబిస్తుంది" అన్నారు.

# పాక్‌పై భారత్ ఘన విజయం..

# మహిళల టీ20 ప్రపంచకప్‌లో బోణీ

**సత్తాచాటిన మంధాన, దీప్తి**

**మెరిసిన తెలుగమ్మాయి శ్రీచరణి**

బర్మింగ్‌హామ్ : మహిళల వన్డే వరల్డ్ చాంపియన్ భారత్ టీ20 వరల్డ్ కప్‌ను అద్భుత విజయంతో ఆరంభించింది. బ్యాటింగ్‌లో వైస్ కెప్టెన్ స్మృతి మంధాన (44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 68), బౌలింగ్‌లో దీప్తి శర్మ (5/10), తెలుగమ్మాయి శ్రీచరణి (3/21) విజృంభించడంతో ఆదివారం జరిగిన గ్రూప్–ఏ మ్యాచ్‌లో టీమిండియా 64 రన్స్ తేడాతో పాక్‌పై ఘన విజయం సాధించింది. టాస్ నెగ్గిన భారత్ తొలుతనిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 170 పరుగుల స్కోరు సాధించింది.మంధానతో పాటు హర్మన్‌ప్రీత్ (35 బంతుల్లో 4 ఫోర్లతో 36), రిచా ఘోశ్ (17 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 34 నాటౌట్) సత్తా చాటారు. పాక్ బౌలర్లలో కెప్టెన్ ఫాతిమా సనా (2/33), సాదియా ఇక్బాల్ (2/41) రెండేసి వికెట్లు తీశారు. అనంతరం దీప్తి, చరణి స్పిన్ వలలో చిక్కిన పాక్ 17 ఓవర్లలో 106 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ మునీబా అలీ (41) తప్ప మిగతా బ్యాటర్లు ఫెయిలయ్యారు. దీప్తి శర్మకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. 17న జరిగే తమ తర్వాతి మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో భారత్ తలపడుతుంది.




**ఆదుకున్న మంధాన, హర్మన్**

వైస్ కెప్టెన్ మంధాన, కెప్టెన్ హర్మన్‌కు తోడు చివర్లో రిచా ఘోశ్ మెరుపులతో భారీ మంచి స్కోరు చేసింది. ఆరంభంలో మాత్రం పాక్ బౌలర్లదే పైచేయింది. సాదియా ఇక్బాల్ ఇన్నింగ్స్ తొలి బంతినే సిక్స్‌గా మలిచిన షెఫాలీ (6).. ఐదో బాల్‌కు మునీబాకు క్యాచ్ ఇచ్చింది. నాలుగో ఓవర్లో బౌలింగ్‌కు దిగిన తస్మియా తన రెండో బంతికే జెమీమా(1)ను పెవిలియన్ చేర్చడంతో భారత్ 18/2తో ఇబ్బందుల్లో పడింది. ఈ దశలో మంధాన, హర్మన్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. కెప్టెన్ జాగ్రత్త పడినా.. సైదా ఇక్బాల్, రమీనా ఓవర్లలో రెండేసి ఫోర్లు కొట్టిన మంధాన 38/2తో పవర్‌ప్లేను ముగించింది. ఫీల్డింగ్ మారిన తర్వాత వరుసగా రెండు ఓవర్లలో ఒక్క బౌండరీ కూడా రాలేదు. ఎనిమిదో ఓవర్లో మంధాన ఓ క్యాచ్ ఔట్ నుంచి తప్పించుకుంది. అయితే, నష్రా సంధును టార్గెట్ చేసిన హర్మన్ రెండు ఫోర్లతో టచ్‌లోకి వచ్చింది. మరోవైపు లెఫ్టార్మ్ సీమర్ తస్మియా రుబాబ్ బౌలింగ్‌లో మంధాన కొట్టిన సిక్స్ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. అదే జోరుతో వెంటవెంటనే మరో మూడు ఫోర్లతో ఫిఫ్టీ పూర్తి చేసుకుంది.

పాక్ ఫీల్డింగ్ వైఫల్యం కూడా ఆమెకు కలిసొచ్చింది. సాదియా ఇక్బాల్ వేసిన 13వ ఓవర్‌లో మంధాన ఇచ్చిన మరో క్యాచ్ ఇవ్వగా..లాంగాన్ వద్ద ఫీల్డర్ చేతుల్లోంచి బంతి బౌండరీ అవతల పడింది. మంధాన స్ఫూర్తితో హర్మన్ స్లాగ్ స్వీప్ షాట్లతో బౌండరీల వేగం పెంచడంతో భారత్ భారీ స్కోరు చేసేలా కనిపించింది. కానీ, రమీన్ షమీమ్ బౌలింగ్‌లో మంధాన కొట్టిన షాట్ మిస్‌టైమ్ అయి పాక్ కెప్టెన్ ఫాతిమా సనా చేతిలో పడటంతో మూడో వికెట్‌కు 91 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. తర్వాతి ఓవర్లోనే భారతి ఫుల్మాలి (0) స్టంపౌట్ అవ్వగా.. ఫాతిమా సనా బౌలింగ్‌లో హర్మన్‌ప్రీత్ పెవిలియన్ చేరడంతో పాక్ రేసులోకి వచ్చేలా కనిపించింది. వరుసగా 22 బంతుల్లో ఒక్క ఫోర్ రాకపోవడంతో భారత్ 150 కూడా చేయడం కష్టం నిపించింది. కానీ, చివరి రెండు ఓవర్లలో దీప్తి శర్మ (12 నాటౌట్) తోడుగా రిచా ఘోష్ పాక్ బౌలర్లపై విరుచుకుపడింది. తస్మియా వేసిన 19వ ఓవర్లో దీప్తి ఓ ఫోర్ రాబట్టగా.. రిచా 4,6, 4, 4తో చెలరేగడంతో ఏకంగా 23 పరుగులు వచ్చాయి. ఆఖరి ఓవర్లో తను మరో ఫోర్ కొట్టడంతో భారత్ మంచి స్కోరు చేసింది. కాగా ఈ మ్యాచ్‌లోనూ పాక్ ప్లేయర్లతో భారత క్రికెటర్లు కరచాలనం చేయలేదు.

**9 వికెట్లు స్పిన్నర్లకే..**

ఛేదనలో పాక్ ఓపెనర్ మునీబా అలీ వరుస బౌండరీలతో హడలెత్తించినా.. స్పిన్నర్లు దీప్తి, శ్రీచరణి రంగ ప్రవేశం తర్వాత ఆ జట్టు పూర్తిగా డీలా పడింది. పది వికెట్లలో స్పిన్నర్లే 9 తీశారు. పవర్‌ప్లేలో మాత్రం మునీబా అదరగొట్టింది. ఇన్నింగ్స్ తొలి బంతినే బౌండ్రీకి చేర్చిన ఆమె.. మూడో ఓవర్లో క్రాంతి గౌడ్‌కు మూడు ఫోర్లతో స్వాగతం పలికింది. అయితే, ఐదో ఓవర్లో బంతి అందుకున్న స్పిన్నర్ దీప్తి గుల్ ఫెరోజా (12)ను ఔట్ చేసి పాక్ పతానం ఆరంభించింది. దీప్తి బౌలింగ్‌లోనే ఆయేషా (12) ఔటవగా.. వరల్డ్ కప్ అరంగేట్రం స్పిన్నర్ శ్రీచరణి వేసిన ఎనిమిదో ఓవర్లో హర్మన్ క్యాచ్‌కు సైరా జబీన్ (2) చిక్కింది. ఫీల్డింగ్‌లోనూ మెప్పించిన దీప్తి.. ఫిఫ్టీ దిశగా వెళ్తున్న మునీబాను డైరెక్ట్ హిట్‌తో రనౌట్ చేయగా.. షెఫాలీ బౌలింగ్‌లో కెప్టెన్ ఫాతిమా (0) డకౌట్ అవ్వడంతో 77/5తో పాక్ పూర్తిగా డీలా పడింది. శ్రీచరణి వరుస ఓవర్లలో నటాలియా పర్వేజ్ (7) హర్మన్‌కు క్యాచ్ ఇవ్వగా.. బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో శ్రేయాంక పట్టిన సూపర్ క్యాచ్‌కు రమీమ్ (4) ఏడో వికెట్‌గా ఔటైంది. 17వ ఓవర్లో మళ్లీ బౌలింగ్‌కు వచ్చిన దీప్తి.. మిగిలిన మూడు వికెట్లు కూల్చేసింది.

5/10 టీ20 ప్రపంచకప్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన భారత బౌలర్‌గా దీప్తి శర్మ నిలిచింది.

166 టీ20ల్లో దీప్తి శర్మ తీసిన వికెట్లు. ఈ ఫార్మాట్‌లో టాప్ వికెట్ టేకర్‌గా తను థాయ్‌లాండ్ బౌలర్ తిపచా పుతావాంగ్ (165) రికార్డు బ్రేక్ చేసింది.

సంక్షిప్త స్కోర్లు

భారత్ : 20 ఓవర్లలో 170/6 (స్మృతి మంధాన 68, హర్మన్‌ప్రీత్ 36, రిచా ఘోష్ 34; ఫాతిమా సనా 2/33, సాదియా ఇక్బాల్ 2/41);

పాకిస్థాన్: 17 ఓవర్లలో 106 ఆలౌట్ (మునీబా 41, దీప్తి శర్మ 5/10, శ్రీచరణి 3/21)

# స్పోర్ట్స్

## వినీసియస్ గోల్.. గట్టెక్కిన బ్రెజిల్



**ఈస్ట్ రూథర్‌ఫోర్డ్ (యూఎస్) :** ఫిఫా వరల్డ్ కప్‌లో టైటిల్ ఫేవరెట్ బ్రెజిల్‌కు తొలి మ్యాచ్‌లోనే గట్టి సవాల్ ఎదురైంది. శనివారం అర్ధరాత్రి మొరాకోతో జరిగిన గ్రూప్–సి మ్యాచ్‌లో వినీసియస్ జూనియర్ చేసిన అద్భుతమైన గోల్‌తో సాంబా టీమ్ ఓటమి తప్పించుకుంది. టాప్–10 జట్ల మధ్య ఈ థ్రిల్లింగ్ ఫైట్ 1–1తో డ్రాగా ముగిసింది. 21 నిమిషంలోనే ఇస్మాయిల్ సైబారి కొట్టిన గోల్‌తో మొరాకో 1–0తో ఆధిక్యం అందుకుంది. దాంతో స్టేడియంలోని బ్రెజిల్ అభిమానులు ఒక్కసారిగా నిశ్శబ్దంలో మునిగిపోయారు. అయితే లెఫ్ట్ వింగర్ వినీసియస్ జూనియర్ ప్రత్యర్థి డిఫెన్స్‌లోకి చొచ్చుకెళ్లాడు. 32వ నిమిషంలో మొరాకో గోల్ కీపర్ యాసిన్ బౌనౌను దాటుకుంటూ బంతిని నెట్ లోకి పంపి స్కోరు 1–1తో సమం చేశాడు. ఆ తర్వాత మరో గోల్ రాకపోవడంతో మ్యాచ్ డ్రా అయింది. ఇదే గ్రూప్ లో స్కాట్లాండ్ 1–0 తేడాతో హైతీపై విజయం సాధించగా..గ్రూప్–డిలో ఆస్ట్రేలియా 2–0తో తుర్కియే జట్టును ఓడించింది. మరోవైపు ప్రపంచకప్‌లో ఖతార్ జట్టు సరికొత్త చరిత్ర సృష్టించింది. గ్రూప్–బి లో భాగంగా స్విట్జర్లాండ్‌తో జరిగిన తమ తొలి మ్యాచ్‌లో ఆఖరి నిమిషంలో గోల్ కొట్టి 1–1తో డ్రా చేసుకుంది. తద్వారా ప్రపంచకప్ చరిత్రలో ఖతార్ తొలి పాయింట్ అందుకుంది. ఫస్టాఫ్‌లోనే లభించిన పెనాలీకి స్విస్ ప్లేయర్ బ్రీల్ ఎంబోలో గోల్ కొట్టాడు. నిర్ణీత సమయం ముగిసే వరకూ ఆధిక్యాన్ని కాపాడుకోవడంతో స్విస్ టీమ్ విజయం ఖాయం అనిపించింది. కానీ, ఇంజూరీ టైమ్ 94వ నిమిషంలో హోమామ్ అమిన్ అందించిన క్రాస్‌ను బౌలెం ఖౌఖి హెడర్ ద్వారా గోల్ పోస్ట్‌లోకి పంపి మ్యాచ్‌ను డ్రా చేశాడు.



## అందం అభినయం ఉన్న అవకాశాలు మాత్రం లేవు..

అందం, అభినయం ఉండి అవకాశాల కోసం ఎదురుచూస్తున్న భామల్లో రెజీనా కాసాండ్రా ఒకరు. తమిళ, తెలుగు, కన్నడ భాషల్లో నటించిన ఈ అమ్మడు ఇప్పటికీ సారైనా అవకాశం కోసం ఎదురుచూస్తుంది. తెలుగులో నటించిన శివ మనసులో శృతి సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. అందం, అభినయం ఉండి అవకాశాల కోసం ఎదురుచూస్తున్న భామల్లో రెజీనా కాసాండ్రా ఒకరు. తమిళ, తెలుగు, కన్నడ భాషల్లో నటించిన ఈ అమ్మడు ఇప్పటికీ సారైనా అవకాశం కోసం ఎదురుచూస్తుంది. తెలుగులో నటించిన శివ మనసులో శృతి సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది జీనా కాసాండ్రా. శివ మనసులో శృతి సినిమా తర్వాత రొటీన్ లవ్ స్టోరీ , కొత్త జంట సినిమాల్లో నటించిన పాత్రల ద్వారా గుర్తింపు పొందింది. తెలుగులో చివరిగా ఉత్సవం అనే సినిమాలో నటించింది ఆ తర్వాత పెద్దగా ఎక్కడా కనిపించలేదు. రెజీనా కసాండ్రా.. ఈ అమ్మడి గురించి ప్రత్యేకంగాపరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ అందాల భామ తన గ్లామర్ తో పాటు నటన పరంగానూ మెప్పిస్తుంది. తాజాగా రెజీనా కసాండ్రా ముస్లిం కుటుంబంలో పుట్టి క్రైస్తవ మతాన్ని స్వీకరించడానికి గల కారణాన్ని వెల్లడించింది. నటి రెజీనా కసాండ్రా 1990 డిసెంబర్ 13న చెన్నైలో జన్మించింది. 9 సంవత్సరాల వయస్సులో, ఆమె పిల్లల టీవీ ఛానెల్ లో యాంకర్‌గా తన కెరీర్ ప్రారంభించింది. ఆమె ముద్దుముద్దు మాటలు అభిమానుల దృష్టిని ఆకర్షించాయి. తెలుగుతోపాటు తమిళ్ తోపాటు కన్నడ భాషలోనూ సినిమాలు చేసింది. అలాగే బాలీవుడ్ లోనూ నటించింది ఈ బ్యూటీ. హీరోయిన్ గానే కాదు స్పెషల్ సాంగ్స్ లోనూ మెప్పించింది. మెగాస్టార్ చిరంజీవి నటించిన ఆచార్య సినిమాలో స్పెషల్ సాంగ్ లో కనిపించింది. కాగా రెజీనా సినిమాల్లోకి రాక ముందు చిన్న వయసులోనే ఓ పిల్లల టీవీ ఛానల్ లో యాంకర్ గా చేసింది. 14 సంవత్సరాల వయస్సులో రెజీనా కసాండ్రా ప్రసన్న, లైలా జంటగా నటించిన తమిళ చిత్రం 'కంద నాన్ మూ'లో లైలా చెల్లెలుగా నటించింది. ఆతర్వాత హీరోయిన్ గా మెప్పించింది. ప్రస్తుతం హిందీలో జెట్ అనే సినిమా చేస్తుంది రెజీనా. వరుసగా సినిమాలు చేసినప్పటికీ ఈబ్యూటీకి అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అభిమానులను ఆకట్టుకుంటుంది.




## బలమైన సందేశంతో 'అభయ'.. 4 భాషల్లో రిలీజ్!

యోగిత భోసాలె ప్రధాన పాత్రలో రూపొందుతోన్న మహిళా సాధికారిక చిత్రం 'అభయ'. ఎన్ఎస్ఇ లిస్టింగ్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ గ్రాడియెంటే ఇన్ఫోటైన్‌మెంట్ లిమిటెడ్‌కు చెందిన ప్రముఖ నిర్మాత డా. విమల్ రాజ్ మాథుర్, ఆర్.డి.జి ప్రొడక్షన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన శ్రీ రూపేష్ డి. గోహిల్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు యూసఫ్ ముజామ్మిల్ సుర్తి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా తెలుగు, హిందీ, మరాఠీ, తమిళ భాషల్లో రూపొందుతోంది. ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. పోస్టర్ చూస్తుంటే మహిళా సాధికారితపై రూపొందుతోన్న పవర్‌ఫుల్ ప్రాజెక్ట్ ఇదని అర్థమవుతోంది. ఈ సందర్భంగా గ్రాండియెంటె ఇన్ఫోటైన్‌మెంట్ లిమిటెడ్ అధినేత, నిర్మాత డా.విమల్ రాజ్ మాథుర్ మాట్లాడుతూ "'అభయ' కేవలం సినిమా మాత్రమే కాదు..సమాజానికి బలమైన సందేశం. ఈ మూవీ ద్వారా తరతరాలుగా ఎందరికో ప్రేరణగా నిలుస్తోన్న మహిళల శక్తి, పట్టుదలను సెల్రబేట్ చేసుకోబోతున్నాం. సినిమా నాలుగు భాషల్లో రిలీజ్ కానుంది. ఈ రోజు పోస్టర్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉంది. సినిమాకు సంబంధించిన వివరాలను త్వరలోనే తెలియజేస్తాం" అన్నారు. ప్రొడక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత, నిర్మాత శ్రీ రూపేష్ డి. గోహిల్ మాట్లాడుతూ "'అభయ' టైటిల్ పోస్టర్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉంది. ఈ మూవీ ఒక అర్థవంతమైన సందేశాన్ని అందించడమే కాకుండా, బలమైన కథనం, అద్భుతమైన నటీనటులతో రూపొందింది. ఈ ప్రేరణాత్మక సినిమాటిక్ అనుభవాన్ని త్వరలోనే దేశవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రావటానికి సన్నాహాలు చేస్తున్నాం" అన్నారు. ఈ చిత్రంలో యోగిత భోసాలె ప్రధాన పాత్రలో నటిస్తోన్న ఈ సినిమాలో ఇంకా మోహన్ జోషి, గణేష్ యాదవ్, కమలేష్ సావంత్, అనికేత్ కేల్‌కర్, రోహిత్ కోకటి, ఉమేష్ బోల్కె, డా.సంజీవ్ కుమార్ పాటిల్, హర్ష్ నికమ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## ప్రభాస్‌తో బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ భారీ ప్లాన్ .. ఫ్యాన్స్‌లో అంచనాలు పెంచుతున్న క్రేజీ కాంబో!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత బిజీ హీరోగా కొనసాగుతున్నారు. 'బాహుబలి'తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రెబల్ స్టార్, 'సలార్', 'కల్కి 2898 ఏడీ' వంటి భారీ చిత్రాలతో తన మార్కెట్‌ను మరింత విస్తరించారు. ఇలాంటి సమయంలో ప్రభాస్‌కు సంబంధించిన ఓ కొత్త వార్త ఫిలింనగర్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. బాలీవుడ్‌లో వరుస విజయాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు ఆదిత్య ధర్, ప్రభాస్‌తో ఓ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ తెరకెక్కించేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రాథమిక స్థాయి చర్చలు కూడా జరిగినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అధికారిక ప్రకటన ఇంకా వెలువడకపోయినా, ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. భారీ యాక్షన్, దేశభక్తి నేపథ్య కథలు, ఎమోషనల్ డ్రామాలను అద్భుతంగా తెరకెక్కించడంలో ఆదిత్య ధర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయన దర్శకత్వంలో రూపొందిన చిత్రాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మరోవైపు ప్రభాస్ స్క్రీన్ ప్రెజెన్స్, భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు, పాన్ ఇండియా ఇమేజ్‌కు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తే అది కేవలం ఇండియాలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా భారీ అంచనాలు సృష్టించే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ప్రభాస్‌ను ఒక కొత్త యాక్షన్ అవతార్‌లో ఆదిత్య ధర్ చూపిస్తే బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు నమోదయ్యే అవకాశముందని చర్చ జరుగుతోంది. అయితే ఈ క్రేజీ కాంబో వెంటనే పట్టాలెక్కే అవకాశాలు కనిపించడం లేదు. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో ఇప్పటికే పలు భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న 'ఫౌజీ' చిత్రంలో ప్రభాస్ నటిస్తున్నారు. పీరియాడిక్ యాక్షన్-లవ్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాలో ఇమాన్వి ఇస్మాయిల్ హీరోయిన్‌గా కనిపించనున్నారు. అలాగే దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించనున్న 'స్పిరిట్' కూడా ప్రభాస్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో ఒకటిగా భావిస్తున్నారు. మరోవైపు 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్, 'సలార్ 2' చిత్రాలు కూడా నిర్మాణ దశలో ఉన్నాయి. దీంతో ప్రభాస్ షెడ్యూల్ వచ్చే రెండేళ్ల వరకు పూర్తిగా బిజీగా ఉండే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.

## అవకాశాలు ఫుల్లు హిట్లు మాత్రం నిల్లు.. సాలిడ్ సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న శ్రీలీల

అందాల భామ శ్రీలీల.. తెలుగు సినీప్రియులకు పరిచయం అక్కర్లేనిపేరు. చేసింది తక్కువ సినిమాలే అయిన విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ అందాల భామ. తెలుగులో పెళ్లి సందణ సినిమాతో కథానాయికగా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. తొలి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. అందాల భామ శ్రీలీల.. తెలుగు సినీప్రియులకు పరిచయం అక్కర్లేనిపేరు. చేసింది తక్కువ సినిమాలే అయిన విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ అందాల భామ. తెలుగులో పెళ్లి సందణ సినిమాతో కథానాయికగా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. తొలి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత ధమాకా సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ సినిమాలో తన నటనతో ఆకట్టుకుంది శ్రీలీల.

ఈ మూవీ తర్వాత తెలుగులో శ్రీలీలకు వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. ధమాకా సినిమా తర్వాత అనేక ప్రాజెక్ట్స్ చేసినప్పటికీ ఆ స్థాయిలో హిట్టు మాత్రం రాలేదు. కానీ వరుసగా ఆఫర్స్ మాత్రం అందుకుంటుంది. అందం, అభినయంతోపాటు ఎనర్జిటిక్ డ్యాన్స్ తో ఆకట్టుకుంది. దీంతో తెలుగులో వరుస అవకాశాలు అందిపుచ్చుకుంది. ఓవైపు స్టార్ హీరోలకు జోడిగా నటిస్తూనే.. మరోవైపు కుర్రహీరోలస సరసన నటించింది. అయితే కొన్నాళ్లుగా ఈ బ్యూటీ నటించిన చిత్రాలు తెలుగులో ఫ్లాప్ అవుతున్నాయి. దీంతో ఇప్పుడు ఈ బ్యూటీ సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది. అయితే వరుసగా ఫ్లాపులు వస్తున్నప్పటికీ శ్రీలీల డిమాండ్ మాత్రం తగ్గడం లేదు. ఇటీవలే పరాశక్తి సినిమాతో కోలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. శివకార్తికేయన్ హీరోగా నటించిన ఈ సినిమా కూడా ఫ్లాప్ అయ్యింది. తెలుగులో ఈ అమ్మడు ఇప్పటివరకు పది సినిమాల్లో నటించింది. వాటిలో హిట్ అయినవి రెండే రెండు సినిమాలు అందులో ఒకటి ధమాకా అయితే మరొకటి భగవంత్ కేసరి సినిమా.. అయితే భగవంత్ కేసరి సినిమా బాలయ్య ఖాతాలోకి వెళ్ళిపోయింది. ఇటీవలే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో నటించింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా కూడా ఫ్లాప్ అయ్యింది. దాంతో ఈ అమ్మడికి తెలుగులో ఆఫర్స్ తగ్గాయి. ప్రస్తుతం శ్రీలీల అవకాశాల కోసం ఎదురుచూస్తుంది. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అభిమానులను ఆకట్టుకుంది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది శ్రీలీల. ఈ చిన్నదాని ఫోటోలకు ఫిదా అవుతున్నారు కుర్రకారు.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,